RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in




హైదరాబాద్ | 2 డిసెంబర్ 2025 మంగళవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:153

# వనపర్తి జిల్లాలో అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసిన రేవంత్‌రెడ్డి

***వనపర్తి జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని ఆత్మకూరు(ఎం), అమరచింత మున్సిపాలిటీల పరిధిలో రూ. 151.92 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి***

శంకుస్థాపన వివరాలు:

ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో రూ. 15 కోట్లతో మౌలిక వసతులు, వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన

రూ. 121.92 కోట్లతో ప్రియదర్శి జూరాల ప్రాజెక్టు డ్యాం దిగువన హై లెవెల్ బ్రిడ్జ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

ఆత్మకూరు మున్సిపాలిటీలో 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్మాణానికి శంకుస్థాపన

రూ. 15 కోట్లతో అమరచింత మున్సిపాలిటీ పరిధిలో మౌలిక వసతులు, వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన

***నారాయణపేట్ జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని మక్తల్ మున్సిపాలిటీ పరిధిలో రూ. 118.82 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి***

శంకుస్థాపన వివరాలు:

రూ. 8 కోట్లతో మక్తల్ మున్సిపాలిటీ పరిధిలో మౌలిక వసతులు, వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన

రూ. 25 కోట్లతో మక్తల్ మున్సిపాలిటీలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన

రూ.3.50 కోట్లతో మక్తల్ KGBV లో మౌలిక సదుపాయాల కల్పన, నూతన తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన

రూ. 82.32 కోట్లతో మక్తల్– నారాయణపేట్ రోడ్డు మొదటి దశలో 26 కి.మీ అభివృద్ధికి శంకుస్థాపన





వార్తా 2 లో



## నిర్దేశిత సమయంలో పనులు పూర్తికావాలి..

నాణ్యతా ప్రమాణాలు పాటించండి....

ఆచారసంప్రదాయాలను పాటించాలి..

మేడారం అభివృద్ధి పనులపై సమీక్షలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి



**జూబ్లీహిల్స్ (ప్రజాబలం ప్రతినిధి )**హైదరాబాద్: మేడారం అభివృద్ధి పనుల్లో నాణ్యతాప్రమాణాలు పాటించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అధికారులు, ఇంజినీర్లు క్షేత్ర స్థాయిలో ఉండి పనులను ప్రత్యక్షంగా పర్యవేక్షించాలని.. ఏ మాత్రం పొరపాట్లు దొర్లినా కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం హెచ్చరించారు. మేడారం అభివృద్ధి పనులపై తన నివాసంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సోమవారం సమీక్ష నిర్వహించారు. రాతి పనులతో పాటు రహదారులు, విద్యుత్ స్తంభాల ఏర్పాటు, గద్దెల చుట్టూ భక్తుల రాకపోకలకు సంబంధించిన మార్గాలు, భక్తులు వేచి చూసే ప్రదేశాలు ఇలా ప్రతి ఒక్క అంశంపైనా ముఖ్యమంత్రి అధికారులకు సూచనలు చేశారు. పనులు సాగుతున్న తీరుపై ప్రదర్శించిన పవర్ పాయింట్ ప్రజంటేషన్‌ను పరిశీలించిన ముఖ్యమంత్రి పలు ప్రాంతాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. ఆర్ అండ్ బీ, విద్యుత్ శాఖ, దేవాదాయ శాఖ, అటవీ శాఖ, స్థపతి శివనాగిరెడ్డి సమన్వయంతో సాగాలని సీఎం సూచించారు. అభివృద్ధి పనుల్లో ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలకు పెద్ద పీట వేయాలని సీఎం తెలిపారు. నిర్దేశిత సమయంలోనే అభివృద్ధి పనులు పూర్తి కావాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. సమీక్షలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర షెడ్యూల్ కులాల అభివృద్ధి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ముఖ్య కార్యదర్శి కే.ఎస్.శ్రీనివాసరాజు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్, ఆర్ అండ్ బీ ఈఎన్సీ మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజాబలం

2 డిసెంబర్ 2025 మంగళవారం

# ప్రైవేట్ రంగంలో న్యూక్లియర్ ఎనర్జీ..

న్యూక్లియర్ ఎనర్జీ.. వినియోగించే తీరుపై దీని పవర్ ఆధారపడి ఉంటుంది. విధ్వంసానికి వాడితే ప్రపంచం నాశనం అవుతుంది. సద్వినియోగం చేసుకుంటే అనేక దేశాలు అభివృద్ధి చెందుతాయి. యురేనియంతో ఉత్పత్తి చేసే పవర్‌తో విద్యుత్ ధరలు చాలా వరకు తగ్గుతాయి. ఈ క్రమంలో ప్రధాని మోదీ ఇటీవల ప్రైవేటు సంస్థలుకు న్యూక్లియర్ విద్యుత్ ఉత్పత్తిలో భాగస్వామ్యం అందించే నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం 8?10 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తున్న భారత్ రాబోయే కాలంలో 100 గిగావాట్ల ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఇది విద్యుత్ బిల్లులు 5,000 నుంచి 500 రూపాయల వరకు తగ్గే అవకాశాన్ని కలిగిస్తుంది.ప్రపంచంలో న్యూక్లియర్ విద్యుత్ ఉత్పత్తిలో చైనా మొదటి, అమెరికా రెండో స్థానంలో ఉండగా, భారత్ మూడో స్థానంలో నిలిచింది. యురేనియం సమృద్ధితో, భారత్ ప్రైవేటు సంస్థల భాగస్వామ్యంతో ఈ శక్తిని మరింత విశాలపరిచే అవకాశాలు ఉన్నాయి. అమెరికా, కెనడా వంటి దేశాల సంస్థలు భారత్‌లో పెట్టుబడులు పెడితే స్థాయి మరింత పెరుగుతుందని భావిస్తున్నారు.ప్రైవేటీకరణతో న్యూక్లియర్ ఉత్పత్తి పెరిగితే విద్యుత్ తీవ్రంగా సరఫరా అవ్వడం వల్ల పాకిస్తాన్ కు భయాందోళనలు ఏర్పడతాయని నిపుణులు భావిస్తున్నారు. అణు విద్యుత్తుకు అవసరమైన యురేనియం ను తవ్వడానికి, దిగుమతి చేసుకోవడానికి, ప్రాసెస్ చేయడానికి ప్రైవేట్ సంస్థలను అనుమతించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. 2047 నాటికి అణు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని 12 రెట్లు పెంచాలని యోచిస్తోంది. అలా జరిగితే భారతదేశ మొత్తం విద్యుత్ అవసరాలలో 5% అణు విద్యుత్తు ద్వారా తీరుతుంది. అణు విద్యుత్ ప్లాంట్లకు అవసరమైన నియంత్రణ వ్యవస్థ పరికరాలను సరఫరా చేయడానికి ప్రైవేట్ సంస్థలకు అవకాశం కల్పిస్తారట.ప్రభుత్వ డేటా ప్రకారం.. భారతదేశంలో 76, 000 టన్నుల యురేనియం ఉందని అంచనా. ఇది 30 సంవత్సరాల పాటు 10,000 మెగావాట్ల అణు విద్యుత్తుకు ఇంధనంగా సరిపోతుంది. ఈ నేపథ్యంలో భారతదేశం తన ప్రాసెసింగ్ సామర్థ్యాన్ని పెంచుకోవాల్సి ఉంటుంది. ఇంధన విషయంలో దేశం ఎంతో ప్రగతి సాధించాలి. సోలార్, గ్రీన్ హైడ్రోజన్ వైపు నడవాల్సి ఉంది. అణు ఇంధనంపై కూడా దృష్టి సారించి వేగంగా అడుగులు వేయాలి. అణు విద్యుత్తులో ప్రైవేట్ పెట్టుబడులను ఆహ్వానిస్తాం. పెట్రోల్, డీజిల్ దిగుమతుల కోసం లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాం. కొత్త ఇంధనాల సహాయంతో దిగుమతులను తగ్గించుకోవచ్చు. ఆ దిగుమతులు తగ్గితే స్వయం సమృద్ధి సాధ్యమవుతుంది. నేడు ప్రపంచమంతా ఖనిజాల గురించే ఆలోచిస్తోంది' అని తాజాగా ప్రధాని వ్యాఖ్యానించారు.బడ్జెట్‌లో ఎక్కువ భాగం ఇప్పటికీ పెట్రోల్, డీజిల్, గ్యాస్ దిగుమతి చేసుకోవడానికే పోతున్నాయని ప్రధాని మోదీ అన్నారు. సౌర, హైడ్రోజన్, జల, అణుశక్తిలో ప్రధాన విస్తరణలతో పాటు సముద్ర వనరులను ఉపయోగించుకునేందుకు నేషనల్ డీప్ వాటర్ ఎక్స్‌ప్లోరేషన్ మిషన్‌నూ ప్రారంభించనట్లు ఆయన ప్రకటించారు.భారత్‌లో అణు విద్యుత్, ఇతర న్యూక్లియర్ పరిశోధనలు పూర్తిగా ప్రభుత్వరంగంలోనే కొనసాగుతున్నాయి. 'అటామిక్ ఎనర్జీ యాక్ట్ -1962' ద్వారా ఈ రంగంలో ప్రైవేటు సంస్థల భాగస్వామ్యాన్ని పూర్తిగా నిషేధించారు. ఈ చట్టం స్థానంలో మోదీ సర్కారు కొత్త చట్టం తీసుకొచ్చి ప్రైవేటు రంగానికి అవకాశం కల్పించాలని నిర్ణయించింది. అందుకోసం డిసెంబర్ 1 నుంచి ప్రారంభమయ్యే పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో 'ది అటామిక్ ఎనర్జీ బిల్-2025'ను ప్రవేశపెట్టబోతోంది. అణు విద్యుత్ విభాగంలో ప్రైవేటు రంగానికి అవకాశం కల్పించేలా 2025-26 వార్షిక బడ్జెట్‌లోనే నిర్ణయం తీసుకున్నట్లు గత ఆగస్టులో అణు ఇంధన విభాగం వెల్లడించింది. 'సివిల్ లయబిలిటీ ఫర్ న్యూక్లియర్ డ్యామేజ్ యాక్ట్-2010' (సీఎల్ఎన్‌డీ)కి కూడా సవరణలు చేయనున్నారు. ప్రస్తుతం మనదేశంలో ప్రస్తుతం అణువిద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 8,880 మెగావాట్లు ఉంది. దీనిని 2031-32 నాటికి 22,480 మెగావాట్లకు పెంచాలని నిర్ణయించారు. 2070 నాటికి పూర్తిగా కాలుష్యరహిత మార్గాల ద్వారానే (నెట్ జీరో) విద్యుత్ ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.ఇంతకుముందు న్యూక్లియర్ భూగర్భ సాంకేతికతపై భారత్ పెరిగిన అసలు శక్తిని చూసి చైనా కూడా ఈ వ్యూహంతో ఇబ్బంది పడుతుందని అంచనా. ఈ కొత్త ప్రణాళిక భారత్‌కు భద్రత, ఆర్థిక వృద్ధికి విప్లవాత్మక మార్గదర్శకంగా నిలుస్తుంది.

# వనపర్తి జిల్లాలో అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసిన రేవంత్‌రెడ్డి

మక్తల్ బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

పాలమూరు జిల్లా నుంచి 12 మంది ఎమ్మెల్యేలను అందించి నిండు మనసుతో ఆశీర్వదించారు

మీ ఆశీర్వాదంతో తెలంగాణ రాష్ట్రానికి రెండో ముఖ్యమంత్రిగా ఇవాళ మీ ముందు నిలబడ్డా

పాలమూరు గడ్డ ప్రేమిస్తే ప్రాణమిస్తుంది.. మోసం చేస్తే పాతాళానికి తొక్కుతుంది అని నిరూపించారు

ఆనాడు పాలమూరులో ఊరు లేకపోయినా కెసీఆర్ ను ఈ గడ్డ ఆదరించింది

కానీ పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉండి సంగం బండను పగలగొట్టేందుకు రూ. 12 కోట్లు కూడా ఇవ్వలేదు

పాలమూరు ప్రాజెక్టులను పూర్తి చేయలేదు..

పదేళ్లలో నారాయణపేట్ కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయాలని ఆలోచనచేయలేదు

ప్రజా ప్రభుత్వంలో పాలమూరు ప్రాజెక్టులు పూర్తి చేసుకునేందుకు అడుగులు వేస్తున్నాం

ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే పనులు మొదలు పెట్టాలని ప్రయత్నిస్తే కోర్టులో కేసులు వేసి ఏడాదిన్నర పనులు జరగకుండా ఆపారు.

ఏ రైతుకు నష్టం జరగవద్దని ఎకరానికి రూ. 20 లక్షలు ఇచ్చి 96 శాతం రైతులను ఒప్పించి భూసేకరణ చేశాం

నారాయణపేట కొడంగల్ ప్రాజెక్టు భూసేకరణ పూర్తి చేసి ఇప్పుడు పనులు మొదలు పెట్టుకోబోతున్నాం

మీ పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రిగా ఉన్నాడు..

పాలమూరు ప్రాజెక్టులు పూర్తి చేసి సాగునీరు అందించే బాధ్యత నాది

ప్రతీ పేదవాడికి విద్య అందించాలని విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చాం

ప్రతీ నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నాం

పార్టీల గురించి ఆలోచన చేయలేదు.. జెండాలు ఎజెండాలు చూడలేదు

పాలమూరు అభివృద్ధి లక్ష్యంగా జిల్లాలో 14 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నాం

జిల్లాలో ఐఐటీ ఏర్పాటు చేస్తున్నాం

దేశానికి పాలమూరు జిల్లా ఆదర్శంగా ఉండాలనేదే మా ఆకాంక్ష

మీరు చేతికి ఓటు వేసి గెలిపిస్తే అభయహస్తమై మీ జీవితాల్లో వెలుగులు నింపుతోంది

మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం

200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం

రేషన్ కార్డుల ద్వారా పేదలకు సన్న బియ్యం అందిస్తున్నాం

రైతు రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తులను చేశాం

రెండేళ్లల్లో రైతులకు 1 లక్ష 4 వేల కోట్లు ఖర్చు చేశాం

మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్నాం

కులగణన చేసి బలహీన వర్గాల లెక్క తేల్చాం

ఎస్సీ వర్గీకరణ చేసి చూపించాం

ఒకవైపు కెసీఆర్ చేసిన 8 లక్షల కోట్ల అప్పును చెల్లిస్తూ పాలమూరు అభివృద్ధికి మీ బిడ్డగా కృషి చేస్తున్నా

రాష్ట్రాన్ని గాడిన పెట్టి అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఈ నెల 8,9 న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నాం

తెలంగాణ గొప్పదనాన్ని ప్రపంచానికి చాటుతున్నాం

2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఏకానమీగా తీర్చి దిద్దుతాం

పంచాయతీ ఎన్నికలు వచ్చాయి%ొ% కాళ్లల్లో కట్టెలు పెట్టే వాళ్ళను కాదు.. అభివృద్ధిని కోరుకునేవారిని ఎన్నుకోండి

మంచి వాళ్లను సర్పంచులుగా ఎన్నుకోండి..

మీ గ్రామాలను అభివృద్ధి చేసుకోండి

మీకు నిధులు ఇచ్చే బాధ్యత నాది.. నీళ్లు ఇచ్చే బాధ్యత నాది

పదేళ్లలో పాలమూరును పసిడి పంటల పాలమూరుగా అభివృద్ధి చేసుకుందాం

# తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని అధికారులను ఆదేశించిన సీఎస్



హైదరాబాద్, డిసెంబర్ 1 : ఈనెల 8, 9 తేదీల్లో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్లోబల్ సమ్మిట్ నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు జయేష్ రంజన్, సబ్యసాచి ఘోష్, సంజయ్ కుమార్, సి.ఎం. ఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి తదితర ఉన్నతాధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సి.ఎస్ రామకృష్ణా రావు మాట్లాడుతూ, ఈ సమ్మిట్ లో పాల్గొనే ప్రముఖులకు, దేశ, విదేశీ అతిథులకు ఆహ్వానాలు పంపించడం జరుగుతోందని, ఈ సమ్మిట్ కు హాజరయ్యే వారికి పూర్తి స్థాయిలో ఏర్పాట్లను చేయాలని అన్నారు. ఈ సమ్మిట్ ఏర్పాట్లపై ప్రత్యేకంగా ప్రజా భావన్ లో వార్ రూమ్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని వివరించారు. రాష్ట్రంలో నిర్వహిచే అతిపెద్ద సమ్మిట్ లో రాష్ట్రానికి చెందిన అన్నిశాఖలు తమ పురోగతిని షో కేస్ చేయాలన్నారు. ప్రధానంగా ప్లీనరీ, గౌరవ ముఖ్యమంత్రి చే వన్ టు వన్ సమావేశాలు, వివిధ సంస్థలచే ఎం.ఓ.యూ. లనే ప్రధాన అంశాలుంటాయని తెలిపారు. ఈ తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో పెద్ద ఎత్తున ఒప్పందాలు కుదుర్చుకునే అవకాశం ఉన్నాయని పేర్కొన్నారు. డిసెంబర్ 13 తేదీ వరకు ఈ సమ్మిట్ కొనసాగుతుందని, 13 న ఉప్పల్ స్టేడియంలో ఫుట్ బాల్ మ్యాచ్ తో ముగుస్తుందని వెల్లడించారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వం లో ఇండస్ట్రీ భూముల కన్వర్షన్ పై విచారణ జరుపుతాం

**ప్రభుత్వ నిర్ణయాలను గుడ్డిగా వ్యతిరేకించడమే బీజేపీ పనిగా పెట్టుకుంది**

**నాలుక ఉందని అడ్డగోలుగా మాట్లాడితే ఊరుకోం..**

**దమ్ముంటే ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలకు రుజువు లు చూపించాలి**

**మంత్రి శ్రీధర్ బాబు**



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** డిసెంబర్ 1 ప్రభుత్వ నిర్ణయాలను గుడ్డిగా వ్యతిరేకించడమే బీజేపీ పనిగా పెట్టుకుందని మంత్రి శ్రీధర్ బాబు విమర్శించారు. 2022లో బిఆర్ఎస్ ప్రభుత్వం లీజ్ లాండ్ ను ఫ్రీ హోల్డ్ చేస్తే బీజేపీ ఎందుకు మాట్లాడడం లేదు.బీజేపీ, బిఆర్ఎస్ కలసి ఆడుతున్న నాటకం ఇది.ఢిల్లీ లో కాలుష్యం పెరిగి పాఠశాల లకు సెలవులు ఇస్తున్న పరిస్థితి వచ్చింది.ఢిల్లీ పరిస్థితి హైదరాబాద్ కు రావొద్దనే మా ప్రయత్నం.ఢిల్లీ కాలుష్య పరిస్థితి హైదరాబాద్ లో రావాలని బీజేపీ, బిఆర్ఎస్ కోరుకుంటున్నాయని విమర్శించారు..హిల్ట్ పాలసీ జీవో సొంత భూముల పై కన్వర్వేషన్ ఫీజు విధించాం.ప్రభుత్వ భూములను దారాదత్తం చేసిందే బిఆర్ఎస్..యెదేచ్ఛగా టైటిల్ మార్చారు.నిరూపయోగంగా ఉన్న పరిశ్రమల భూములను ఉపయోగంలోకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నాం..సిరీస్ అనే ఫార్మా కంపెనీ కి సంబంధించిన వంద ఎకరాల ల్యాండ్ ను బిఆర్ఎస్ ప్రభుత్వం కన్వర్వేషన్ చేసింది... అప్పుడు బిఆర్ఎస్ కు నిబంధనలు గుర్తుకురాలేదా.బిఆర్ఎస్ తెచ్చిన గ్రిడ్ పాలసీ లో 30% %ా=ా% పెడితే పరిశ్రమలు ముందుకు రాలేదు.. అందుకే మేము ఒక అడుగు ముందుకు వేసి ప్రయత్నం చేస్తున్నాం.బిఆర్ఎస్ అలసత్వం వల్లే హైదరాబాద్ పరిసరాల్లో కాలుష్యకారక పరిశ్రమలు పెరిగాయి.లీజ్ ల్యాండ్ లను ఫ్రీ హోల్డ్ చేసేందుకు బిఆర్ఎస్ ప్రభుత్వం జీవో తెచ్చింది.ప్రభుత్వ భూముల విషయంలో ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకోలేదు...ఇండస్ట్రీల వద్ద ఉన్న భూముల గురించే పాలసీ రూపొందించామన్నారు..మా ప్రభుత్వం తెచ్చిన పాలసీ పై నాచారం ఇండస్ట్రీయల్ అసోసియేషన్ మద్దతు తెలిపింది.మూసీ ప్రక్షాళన చేస్తామంటే అడ్డుకుంటరు ,కాలుష్యకారక పరిశ్రమ లు తరలిస్తామంటే అడ్డుకుంటరు. పాలసీ అమలుకు ఆపరేషన్ గైడ్ లైన్స్ విడుదల అయ్యాక అభ్యంతరాలు ఉంటె చెప్పండి.పాలసీ విధానం లేకుండా వందల ఎకరాల ఇండస్ట్రీ భూములను బిఆర్ఎస్ ప్రభుత్వం కన్వర్షన్ చేసింది.బిఆర్ఎస్ ప్రభుత్వం లో ఇండస్ట్రీ భూముల కన్వర్షన్ పై విచారణ జరుపుతాం.పాలసీ లేకుండా కన్వర్షన్ చేసారు.. ఇది కొందరికి లాభం జరిగింది.కేటీఆర్ రాహుల్ గాంధీ కే కాదు ఎవరికైనా లేఖ రాయవచ్చు.నాలుక ఉందని అడ్డగోలుగా మాట్లాడితే ఊరుకోం.దమ్ముంటే ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలకు రుజువు లు చూపించాలి.కొన్ని రాష్ట్రాల్లో 99 పైసలకే ఎకరం భూమి ఇండస్ట్రీలకు ప్రభుత్వం ఇస్తుంది.ఎన్నికలు గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్నాయి, పట్టణాల్లో కాదు.ఎన్నికల కోడ్ లేని దగ్గర అభివృద్ధి కార్యక్రమాలు చేస్తే తప్పేంటి.హరీష్ రావు రూల్స్ తెలిసే విమర్శలు చేస్తున్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యం: ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

తిరుపతి జీవకోనలో ఇంచార్జీ మంత్రి అనగాని సత్యప్రసాద్ తో కలిసి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. సామాజిక బాధ్యతతో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పింఛన్లను పేదలకు అందిస్తున్నదని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. 17నెలల్లో పింఛన్ల కోసం 50,763 కోట్లు ఖర్చు చేసిన ఘనత మనకే దక్కిందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో రెండు వేల నుంచి మూడు వేలకు పెంచేందుకు ఐదు ఏళ్లు పడితే ఎన్నికల్లో ఇచిన హామీ మేరకు పెంచిన పింఛను ను బకాయిలతో కలిపి ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనాయకులు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ లకే దక్కిందని ఆయన అన్నారు. రాష్ట్రంపై పది లక్షల కోట్ల అప్పు వైసీపీ ప్రభుత్వం పెట్టిపోయినా ఇచ్చిన మాట ప్రకారం పింఛను ఇస్తున్నామని ఆయన తెలిపారు. తిరుపతిలోని నూట రెండు సచివాలయాల పరిధిలో పద్దెనిమిది వేల ఐదు వందల తొంభై తొమ్మిది మందికి ప్రతి నెలా ఎనిమిది కోట్లా పంతొమ్మిది లక్షల తొంభై వేల రూపాయలు అందిస్తున్నట్లు ఆయన చెప్పారు.

## ప్రతి మండలానికి టీఎస్ లా న్యూస్ లీగల్అడ్వైజర్లు గా న్యాయవాదుల నియామకం- న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్.



**సంగారెడ్డి డిసెంబర్ 1 ప్రజాబలం ప్రతినిధి** సంగారెడ్డి జిల్లా కోర్టు ప్రాంగణంలో న్యాయవాదుల సమక్షంలో అందరి న్యాయవాదులను న్యాయవస్థను దృష్టిలో ఉంచుకొని మాట్లాడుతూ అందరి న్యాయవాదుల పరిజ్ఞానాన్ని సేవలను ప్రజా సమస్యలను పరిష్కరించడం కోసం న్యాయవాదులను ప్రతి మండలానికి లీగల్ అడ్వైజర్లుగా నియమించడం జరుగుతుందని న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ తెలిపారు.టీఎస్ లా న్యూస్ లీగల్ అడ్వైజర్లు, టీఎస్ లా న్యూస్ రిపోర్టర్లకు దిక్సూచిగా ప్రజా సమస్యలను పరిష్కరించడం కోసం బాధ్యతాయుతంగా ప్రణాళిక బద్ధంగా పనిచేస్తారని తెలిపారు..ఈ సమావేశంలో హైకోర్టు అడ్వకేట్ కోమల సంతోష్ కుమార్ , అడ్వకేట్ సయ్యద్ నజీమ్ , సంగారెడ్డి జిల్లా కోర్ట్ అడ్వకేట్ పరంపర రావు , జూనియర్ అడ్వకేట్ శ్రీరాములు, టీఎస్ లా న్యూస్ మెదక్ జిల్లా చీఫ్ అడ్వైజర్ బీఎస్పీ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు నగులూరి స్వామి దాస్ , మెదక్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ కాంటెస్టెడ్ ఎంపీ జీ సాయ గౌడ్ , రిపోర్టర్ సందీప్ గౌడ్ మరియు అడ్వకేట్లు పాల్గొన్నారు.

## చెంగిచెర్ల- బొల్లి గూడెం కాలనీల మున్నూరు కాపుల ఆత్మీయ సమ్మేళనం



**మేడ్చల్ డిసెంబర్ 1(ప్రజాబలం ప్రతినిధి )**మేడ్చల్ జిల్లా బోడుప్పల్ మున్సిపల్ పరిధిలోని చెంగిచెర్ల- బొల్లి గూడెం కాలనీలకు చెందిన మున్నూరు కాపు (పటేల్స్) ల ఆత్మీయ సమ్మేళనం నేడు జరిగింది. ఈ సమావేశానికి చెంగిచెర్ల బొల్లిగూడెం కాలనిలకు చెందినా సుమారు 100 మంది పైగా మున్నూరు కాపులు హాజరైనారు. ఈ సమావేశంలో నూతన సంఘం ఏర్పాటు భవిష్యత్తులో రాజకీయంగా మున్నూరు కాపుల పాత్ర, బవిషత్ ప్రణాళిక పై చర్చించారు త్వరలో మరో సమావేశాన్ని నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవాలని ప్రతినిధులు తెలిపారు.

# విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం వద్దు

### ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వసతిగృహాలలో ఫుడ్ పాయిజనింగ్ ఘటనలపై లోక్‌సభలో ఎంపీ గురుమూర్తి ప్రశ్న

ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లలో తరచూ చోటుచేసుకుంటున్న ఫుడ్ పాయిజనింగ్ ఘటనలపై ఆందోళన వ్యక్తం చేస్తూ తిరుపతి ఎంపీ డా.మద్దిల గురుమూర్తి లోక్‌సభలో కీలక ప్రశ్న వేశారు. గత ఏడాది కాలంలో తిరుపతి పార్లమెంటు పరిదిలోని నాయుడుపేట, సత్యవేడు, శ్రీకాళహస్తి తోపాటుగా రాష్ట్రంలో జరిగిన పలు సంఘటనలు తనను తీవ్రంగా కలచివేశాయని ఎంపీ గురుమూర్తి పేర్కొన్నారు.పరిశుభ్రత లోపం, పాడైన ఆర్‌ఓ ప్లాంట్లు, శుభ్రం చేయని నీటి ట్యాంకులు, వంటగది పరిశుభ్రత లోపం వంటి కారణాల వల్ల విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్న నేపథ్యంలో ఎంపీ ఈ సమస్యపై కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, రాష్ట్ర ప్రభుత్వాలతో సమన్వయం వంటి వివరాలు కోరారు.ఈ ప్రశ్నకు కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి సమాధానం ఇస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందించిన సమాచారం గురించి ప్రస్తావిస్తూ, ఇటీవల కొన్ని పాఠశాలలలో నీరు, ఆహారం కలుషితం కావడం వల్ల విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు మంత్రి స్పష్టం చేశారు. అయితే, వారందరికీ వైద్య చికిత్స అందించి డిశ్చార్జ్ చేసినట్లు తెలిపారు. ఈ ఘటనల అనంతరం రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ హాస్టళ్లలో తనిఖీలు నిర్వహించి, లోపాలు ఉన్న చోట వెంటనే సరిదిద్దినట్లు తెలిపారు.ఈ సమాధానంపై తిరుపతి ఎంపీ గురుమూర్తి స్పందిస్తూ ఇచ్చిన సమాధానానికి భిన్నమైన పరిస్థితులు రాష్ట్రంలో నెలకొని ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు జరగక ముందే చర్యలు తీసుకొంటే సమస్య ఉండేది కాదన్నారు. ఇప్పటికీ చాలా వసతి గృహాలలో కనీస వసతుల కల్పనలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నారు. తప్పులు సరిదిద్దక పోగా ఇలా కేంద్ర ప్రభుత్వాన్ని తప్పుదారి పట్టించేలా నివేదికలు పంపుతున్నారని ఎంపీ ఆగ్రహం వ్యక్తం చేశారు.దేశవ్యాప్తంగా అమలులో ఉన్న ప్రధాన మంత్రి పోషణ శక్తి నిర్మాణ పథకం వివరాల తోపాటుగా పాఠశాలల్లో భోజన నాణ్యత, భద్రత కోసం కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల గురించి మంత్రి వివరిస్తూ, ఈ పథకాన్ని అమలు చేయడం, ప్రతిరోజూ విద్యార్థులకు పోషకాహారంతో కూడిన వేడి భోజనం అందించడం పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత అని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే పాఠశాలలు, వసతిగృహాలలో ఖచ్చితంగా పాటించాల్సిన పలు నియమాలు, సూచనలు జారీ చేసినట్లు మంత్రి తెలిపారు. అగ్‌మార్క్ నాణ్యత గల సరుకులు కొనుగోలు చేయడం, వంట కార్మికులకు శిక్షణ ఇవ్వడం, వండిన ఆహారం పిల్లలకు అందించే ముందు ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులతో రుచి చూసే విధానం, అలాగే ఆహార నమూనాలను గుర్తింపు పొందిన ప్రయోగశాలలలో పరీక్షించడం వంటి చర్యలు అందులో భాగమని వివరించారు. అదే విధంగా, ఎఫ్‌సీఐ మంచి నాణ్యత గల ధాన్యం సరఫరా చేయడం కూడా ఈ మార్గదర్శకాలలో భాగమని పేర్కొన్నారు. అలాగే ఆహార భద్రతపై అవగాహన పెంపుకోసం ఎఫ్ఎస్ఎస్ఏఐ తయారు చేసిన ఫుడ్ సేఫ్టీ గైడ్‌బుక్, ఆహారంలో కల్తీ పరీక్షించే పద్ధతులపై వీడియోలు, అలాగే మొబైల్ ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్‌లు అందుబాటులో ఉంచినట్లు మంత్రి వెల్లడించారు.


## అపోలో స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డీన్ నూతన కార్యాలయం ప్రారంభం



చిత్తూరు, డిసెంబర్ 01: ది అపోలో యూనివర్సిటీలోని డాక్టర్ ప్రతాప్ సి రెడ్డి నాలెజ్‌సెంటర్‌లో ఏర్పాటు చేసిన స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డీన్ నూతన కార్యాలయం సోమవారం ఘనంగా ప్రారంభమైంది. విశ్వవిద్యాలయం అభివృద్ధి ? విద్యా పరిపాలనలో నాణ్యత ? ఆధునిక వసతుల విస్తరణలో భాగంగా నూతన కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. కార్యాలయాన్ని ముఖ్య అతిథిగా విచ్చేసిన వైస్ ఛాన్సలర్ డాక్టర్ హెచ్. వినోద్ భట్ రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ది అపోలో యూనివర్సిటీ ప్రగతిలో ఇది మరో ముఖ్య మైలురాయి. టెక్నాలజీ రంగంలో అత్యుత్తమ విద్య అందించాలనే లక్ష్యంతో స్కూల్ ఆఫ్ టెక్నాలజీ నిరంతరం నవ్యపంథాలో ముందుకు సాగుతోంది అని పేర్కొన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.పోతరాజు, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డీన్ డాక్టర్ జగదీశన్, స్కూల్ ఆఫ్ హెల్త్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ కె. భాస్కర్ రెడ్డి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ సేతురామ సుబ్బయ్య పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.ఫ్యాకల్టీ సభ్యులు, అకడమిక్ కోఆర్డినేటర్లు, పరిపాలనా సిబ్బంది కార్యక్రమానికి హాజరై తమ సంతోషం వ్యక్తం చేశారు. స్కూల్ ఆఫ్ టెక్నాలజీ అభివృద్ధికి, విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి, పరిశోధన-నూతన ఆవిష్కరణలకు ఈ నూతన కార్యాలయం మరింత ప్రోత్సాహం కలిగిస్తుందని వారు తెలిపారు.కార్యక్రమం అనంతరం అతిథులు నూతన కార్యాలయాన్ని పరిశీలించి, ఏర్పాటు చేసిన సదుపాయాలను అభినందించారు.

## జీడిమెట్ల పూర్ణిమ ప్రైమరీ స్కూల్‌లో చిన్నారిపై జరిగిన ఘటనపై కలకలం స్పందించిన బాలల

### చిన్నారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న అధికారులు



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం డిసెంబర్ 1:**జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని పూర్ణిమ ప్రైమరీ స్కూల్‌లో చిన్నారిపై జరిగిన ఘటన స్థానికంగా తీవ్ర ఆందోళనకు కారణమైంది. విషయం తెలిసిన వెంటనే తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు గోగుల సరిత, చందన గారు వెంటనే స్పందించి ప్రాథమిక విచారణ చేపట్టారు.

చిన్నారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న అధికారులు, సంఘటన అనంతరం కమిషన్ సభ్యులు హాస్పిటల్‌కు వెళ్లి చిన్నారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. వైద్యులతో మాట్లాడి చికిత్స వివరాలు సేకరించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి పూర్తిస్థాయి న్యాయం జరుగుతుందంటూ హామీ ఇచ్చారు.

ప్రైమరీ స్కూల్ పరిశీలనలో షాకింగ్ అంశాలు

తరువాత వారు పూర్ణిమ ప్రైమరీ స్కూల్‌ను సందర్శించి పరిస్థితులను సమీక్షించారు. అక్కడ పలు తీవ్రమైన లోపాలు బయటపడ్డాయి:

పాఠశాలలో సీసీ కెమెరాలు లేవు,చిన్ని పిల్లలకు అవసరమైన సురక్షిత వాష్‌రూమ్ సదుపాయాలు దాదాపు లేవు అని,చిన్నారులను సంరక్షించడానికి కావాల్సిన సిబ్బంది సరిపడా లేకపోవడం,ఉన్న ఆయమ్మల పర్యవేక్షణ కూడా సరిగా లేదని తెలిపారు.

ప్రైమరీ స్థాయి పిల్లలకు అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడే ఏ భద్రతా వ్యవస్థలు లేకపోవడం

ఈ పరిస్థితులను గమనించిన సరిత, చందన గారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

SHOతో చర్చ యాజమాన్యం, ఆయమ్మపై కఠిన చర్యలు

తరువాత కమిషన్ సభ్యులు జీడిమెట్ల %హూనూ%తో సమావేశమై ఘటనపై చర్చించారు. ఘటనకు కారణమైన ఆయమ్మపై తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే, పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, చిన్నారులను రక్షించడంలో విఫలమైందని గుర్తించి, వారిపై కూడా కఠిన చర్యలు తప్పదని స్పష్టం చేశారు.

సరిత హెచ్చరిస్తూ"ప్రైవేట్ ప్రైమరీ స్కూల్స్ చిన్న పిల్లల భద్రతపై నిర్లక్ష్యం చూపడం పరిపాటిగా మారింది. కానీ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించదు. పిల్లల భద్రత మా మొదటి ప్రాధాన్యం" అని అన్నారు.

అధికారుల హాజరు సమగ్ర విచారణ మొదలు

ఈ పరిశీలనలో DEO, DCPU, CWC సభ్యులు, MEO, పోలీస్ అధికారులు పాల్గొన్నారు. స్కూల్ నిర్వహణ, సిబ్బంది బాధ్యతలు, భద్రతా ప్రమాణాలు, చిన్నారుల రక్షణ చర్యలపై వివరాలు సేకరించారు.స్థానికులు, తల్లిదండ్రులు కమిషన్ వేగవంతమైన స్పందనను అభినందిస్తూ, ఇలాంటి ఘటనలు తిరగరాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## షాదీ ముబారక్ చెక్కులను అందించిన తలసాని శ్రీనివాస్ యాదవ్



**సనత్ నగర్ (ప్రజాబలం ప్రతినిధి నరేష్) డిసెంబర్ 1** పేదింటి ఆడపడుచు పెండ్లికి ఆర్థిక సహాయం అందించిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ కే దక్కుతుందని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం వెస్ట్ మారేడ్ పల్లి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సనత్ నగర్ డివిజన్ కు చెందిన 11 మంది లబ్ధిదారులకు షాదీముబారక్ 8, కళ్యాణ లక్ష్మీ 3 క్రింద మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపడుచు పెండ్లి చేసేందుకు పేద, మధ్య తరగతి కుటుంబాలు పడుతున్న



ఇబ్బందులు తెలిసిన కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ ల క్రింద ఒక్కో లబ్ధిదారుకు ఒక లక్ష 116 రూపాయల ఆర్థిక సహాయం అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన విషయాన్ని గుర్తు చేశారు. కానీ 2023 ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ లబ్ధిదారులకు ఆర్థిక సహాయానికి అదనంగా తులం బంగారం కూడా ఇస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు అవుతున్నా నేటి వరకు ఒక్కరికి కూడా తులం బంగారం ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం ఓట్ల కోసం అడ్డమైన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ కు దక్కుతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సనత్ నగర్ కార్పొరేటర్ కొలన్ లక్ష్మీ, బాలానగర్ తహసీల్దార్ కార్యాలయం ఆర్ ఐ నాగమణి, సనత్ నగర్ డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, నాయకులు కరుణాకర్ రెడ్డి, జమీర్, సురేందర్, వసీం తదితరులు ఉన్నారు.

## ఈశ్వరీ బాయికి నివాళులర్పించిన ఎమ్మెల్యే శ్రీగణేష్

సికింద్రాబాద్ బాలికల హక్కుల కోసం,100 ఏళ్ళ క్రితమే ఆంక్షలు, లింగ వివక్షను ఎదుర్కొని ఉన్నత విద్యను అభ్యసించడమే కాకుండా రాజకీయాలలోకి వచ్చి ఉన్నత విలువలు నెలకొల్పిన వీర వనిత ఈశ్వరీ బాయి అని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ కొనియాడారు.ఈశ్వరి భాయి 107వ జయంతిని పురస్కరించుకుని ఆమె కూతురు మాజీ మంత్రి గీతా రెడ్డి ఆధ్వర్యంలో వెస్ట్ మారేడ్ పల్లిలోని ఈశ్వరి భాయి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాధికారం తోనే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సాధ్యమని నమ్మి రాజకీయాల లోకి వచ్చి కౌన్సిలర్ గా, ఎమ్మెల్యే గా సేవలందించిన ఈశ్వరీ బాయి నేటి తరానికి కూడా ఆదర్శమని పేర్కొన్నారు. చిన్నతనంలోనే భర్త చనిపోయినా అధైర్య పడకుండా తన కాళ్ళ మీద తాను నిలబడి, తన కూతురు కూడా విదేశాలలో ఉన్నత విద్య అభ్యసించేలా ప్రోత్సహించిన ఘనత ఈశ్వరి బాయికి దక్కిందని అన్నారు. ఆమె ఆమె బాటలోనే వారి కూతురు గీతారెడ్డి కూడా విలువలతో కూడిన రాజకీయాలు చేసారని, గత ప్రభుత్వ హయాంలో ఎన్నో ప్రలోభాలకు గురి చేసిన పార్టీ మారకుండా తాను నమ్మిన సిద్ధాంతాల కోసం పని చేసారని వెల్లడించారు..

# భూసేకరణకు అంతే లేదా...

విజయవాడ, డిసెంబర్ 1, ప్రభుత్వం పారదర్శకంగా ఉండాలి. ప్రజలకు తాము తీసుకుంటున్న నిర్ణయాలను వివరించాలి. గోప్యంగా ఉంచితే అనేక అనుమానాలు బయలుదేరతాయి. రాజధాని అమరావతి విషయంలోనూ ఇదే జరుగుతుంది. గతంలో మొదటిదశలో రైతుల నుంచి సేకరించిన 34 వేల ఎకరాలు, ప్రభుత్వానికి సంబంధించిన భూములు మొత్తం యాభై నాలుగు వేల ఎకరాలున్నాయి. అయితే ఈ యాభై నాలుగు వేల ఎకరాల్లో కేవలం ఏడు వందల ఎకరాలు మాత్రమే మిగిలాయని ప్రభుత్వం చెబుతుంది. మరొకసారి రెండో విడత భూసేకరణకు సిద్ధమయింది. దీంతో అనేక అనుమానాలు ప్రజలు, రైతుల్లో వ్యక్తమవుతున్నాయి. అయితే ప్రధాన మీడియాల్లోనూ, సోషల్ మీడియాల్లోనూ అనేక రకాలుగా ప్రచారం జరుగుతుంది. కప్పి ఉంచడం వల్ల రెండో విడత సమీకరణపై పడే అవకాశముంది.రాజధాని పేరుతో సేకరించిన తొలివిడత 54 వేల ఎకరాల్లో రాజధాని ఎక్కడ అన్నది చెప్పాలన్నది ప్రజల నుంచి వినిపిస్తున్న ప్రశ్న. ముంబయి ఛత్రపతి విమానాశ్రయం 1850 ఎకరాల్లో ఉంటే అమరావతికి ఐదు వేల ఎకరాలు ఎందుకన్న ప్రశ్న తలెత్తుంది. పైసా తీసుకోకుండా రాజధాని కోసం రైతులు భూములు ఇస్తే పప్పు బెల్లాలుగా ఇష్టమొచ్చినట్లు పంపిణీ చేయడం ఏంటన్న ప్రశ్న తలెత్తుంది. ఇంజినీరింగ్ కళాశాలలకు ఎకరం యాభై లక్షలకు కేటాయించినా కనీసం రాజధాని రైతుల పిల్లలకు ఆ కళాశాలల్లో రాయితీ కూడా ఇవ్వడం లేదు. తామిచ్చిన భూముల్లోనే తమపై పెత్తనం ఎందుకని కొందరు రైతులు ప్రశ్నిస్తున్నారు. మొదటి దశలో 25 గ్రామాల నుంచి 34 వేల ఎకరాలు తీసుకున్నారు. 29 వేల మంది రైతులు భూములు ఇచ్చారు. వారికి ఇచ్చిన ప్లాట్లకు మౌలిక సదుపాయాలు కల్పించకుండా రెండో విడత భూసమీకరణకు ప్రభుత్వం ఎందుకు సిద్ధమవ్వాలని వారు ప్రశ్నిస్తున్నారు.ఒకవైపు తమ సమస్యలు పదకొండేళ్ల నుంచి అలాగే ఉన్నా, మరికొందరిని బలి చేయడానికి ఎందుకు నిర్ణయాలు తీసుకుంటారని రాజధాని రైతులు ప్రశ్నిస్తున్నారు. మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు కూడా ఇదే ప్రశ్నను లేవనెత్తారు. రాజధానికి రెండో విడత భూసమీకరణకు భూములిచ్చి తొలి విడత ఇచ్చిన రైతులకు అన్యాయం చేయవద్దని ఆయన కోరుతున్నారు. అసలు యాభై నాలుగు వేల ఎకరాలకు ఎవరెవరికి ఇచ్చారని శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఏదైనా ఒకటి అభివృద్ధి జరిగిన తర్వాత మరొక దానిని అభివృద్ధి చేయడం కోసం సేకరించాల్సి ఉన్నప్పటికీ ప్రభుత్వం ఆ పనిచేయకుండా రాజధాని నిర్మాణానికి ఎన్ని వేల ఎకరాలు కావాలో చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు.మొదటి దశలో ఇచ్చిన భూముల్లో డిజైన్లు వేసి రాజధాని నిర్మాణానికి ఓకే అని చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు తాజాగా మలి విడత భూసమీకరణకు తాము ఎందుకు సహకరించాలన్న ప్రశ్న రైతుల నుంచి సూటిగా వినిపిస్తుంది. ఇప్పటికైనా ప్రభుత్వం పారదర్శకంగా రాజధాని భూముల విషయంలో వ్యవహరించాలని కోరుతున్నారు. అలాగని ముందుకు వెళితే తాము న్యాయస్థానాలను ఆశ్రయించక తప్పదని వడ్డే శోభనాద్రీశ్వరరావు లాంటి రైతు సంఘాల నేతలు హెచ్చరిస్తున్నారు. ఏ రాష్ట్రంలోనైనా విమానాశ్రయం ముప్పయి నుంచి నలభై కిలోమీటర్ల దూరంలో ఉంటుందని, కానీ రాజధాని నడిబొడ్డులో విమానశ్రయం నిర్మాణం అవసరమా? ఇక గన్నవరం విమానాశ్రయాన్ని ఏం చేయనున్నారో చెప్పాలంటూ నిలదీస్తున్నారు. మొత్తం మీద రెండో విడత భూసమీకరణ మాత్రం ప్రభుత్వానికి అంత తేలికగా కనిపించడం లేదు.

తప్పు పడుతున్న వైసీపీ, కాంగ్రెస్

అమరావతి రెండో విడత ల్యాండ్ పూలింగ్ వద్దని కాంగ్రెస్ పార్టీ ఏపీ చీఫ్ షర్మిల స్పష్టం చేసారు. రాజధాని పేరుతో రియల్ ఎస్టేట్ మాఫియా జరుగుతోందన్నారు. విజయవాడలో మీడియాతో మాట్లాడిన ఆమె మొదటి దశలో 25 గ్రామాల నుంచి 34 వేల ఎకరాలు తీసుకున్నారు.. 29 వేల మంది రైతులు భూములు ఇచ్చారు. ఇది కాకుండా ప్రభుత్వ భూములు కలుపుకునే 54 వేల ఎకరాలు ఉందన్నారు. 11 ఏళ్లుగా అమరావతికి రూపు లేదు. ఒక్క కిలోమీటర్ అభివృద్ధి కూడా జరగలేదు. 54 వేల ఎకరాల్లో అమరావతి నిర్మాణం జరిగినట్లు బిల్డప్ ఇస్తున్నారని ఆరోపించారు. తీసుకున్న 54 వేల ఎకరాల సంగతి ఏంటి ? మీరు చెప్పిన అభివృద్ధి ఎక్కడ ? రెండో విడత భూములు 16 వేల ఎకరాలు ఇప్పుడు ఎందుకో చెప్పాలని డిమాండ్ చేసారు. అమరావతి రైతులను చంద్రబాబు బెదిరిస్తున్నారని.. అమరావతి అంతర్జాతీయ నగరం కావాలంటే రెండో విడత కావాలని బ్లాక్ మెయిల్ చేస్తున్నరని మండిపడ్డారు. అమరావతి మున్సిపల్ సిటీగా కావాలా...గ్లోబల్ సిటీగా కావాలని అడగడం విడూరం ప్రపంచంలోనే గ్లోబల్ సిటీ అన్నప్పుడు మున్సిపాలిటీ అని అర్థం కాలేదా అని ప్రశ్నించారు. 29 వేల మంది రైతులను మీరు వెన్నుపోటు పొడుస్తున్నారు.. 34 వేల ఎకరాలు ఇచ్చిన రైతుల భూములకు విలువ లేనట్లు మాట్లాడుతున్నారు. రెండో విడత భూములు ఇవ్వక పోతే.. అమరావతి రాజధాని కాదు అని బ్లాక్ మెయిల్ చేస్తున్నారు. మొదటి దశ భూములకు విలువ ఉండాలి అంటే రెండో విడత ఇవ్వాలి అనడం దుర్మార్గమన్నారు. రెండో విడత భూములు ఇవ్వకపోతే రాజధాని నిర్మాణం జరగదా ? 29 వేల మంది రైతులు మిమ్మల్ని ఏమనుకోవాలి ? మంత్రి నారాయణ కేవలం 700 వందల ఎకరాలు మాత్రమే మిగిలింది అని చెప్పారట .. 54 వేల ఎకరాల్లో 700 ఎకరాలు మిగలడం ఏంటని ప్రశ్నించారు. చేసిన భూ కేటాయింపులకు ఎంత ఆదాయం...ఎన్ని ఉద్యోగాలు వస్తాయి ? ఈ వివరాలు అన్ని ఎందుకు దాచి పెడుతున్నారో చెప్పాలన్నారు. ప్రపంచ దేశాల్లో ఒలంపిక్స్ నిర్వహించిన బీజింగ్,లండన్ దేశాల్లో చూస్తే 150 ఎకరాల్లో దాటలేదు. ఇక్కడ స్పోర్ట్ సిటీకి 2500 ఎకరాలు ఎందుకో చెప్పాలన్నారు. విశాఖ అఎఎ సమ్మిట్ లో వచ్చిన పెట్టుబడులు 13 లక్షల కోట్లు ఇందులో 90 శాతం విశాఖలోనేనని గుర్తు చేశారు. మొదటి విడత రైతులకు న్యాయం చేయని వాళ్ళు..రెండో విడత రైతులకు ఎలా చేస్తారో చెప్పాలన్నారు. రాజధాని నిర్మాణం కేంద్రం బాధ్యత అయినప్పుడు ఇన్ని లక్షల కోట్లు ఎందుకు అప్పు చేస్తున్నారు ? . సెల్ఫ్ ఫైనాన్స్ సిటీ అని చెప్పి భూములు ఎందుకు అమ్మాలని చూస్తున్నారు వెంటనే శ్వేత పత్రం ప్రకటించాలని డిమాండ్ చేశారు. వైసీపీ అధికార ప్రతినిధి అంబటి రాంబాబు కూడా ల్యాండ్ పూలింగ్ ను వ్యతిరేకించారు. అమరావతి రాజధాని అభివృద్ధిని 'మెగా సీరియల్'లా నడుపుతూ రైతుల భూములపై దోపిడీ చేస్తున్నారని ఆరోపణలు చేశారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో శనివారం మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన, అమరావతికి అసలైన 'విలన్' చంద్రబాబు నాయుడేనన్నారు. పదేళ్ల క్రితం చంద్రబాబు 'ప్రపంచస్థాయి రాజధాని' నిర్మిస్తామని ప్రగల్భాలు పలికి, రైతులను మోసం చేశారు. ఏపీకి ప్రపంచ స్థాయి రాజధాని అవసరం లేదన్నారు. ఇప్పటికీ తొలి విడత భూములకు పూర్తిగా రిటర్నబుల్ ప్లాట్లు ఇవ్వలేదన్నారు. రైతులు అడిగితే అధికారులు అవమానపరుస్తున్నారు. 18 నెలల్లో రాజధాని ప్రాంతంలో తట్టెడు మట్టి ఎత్తలేదని అంబటి ఆరోపించారు. అమరావతిలో ఒక్క శాశ్వత భవనం కూడా లేదని, చంద్రబాబు నిర్మించినవన్నీ తాత్కాలికమేనని అంబటి రాంబాబు చెప్పారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే భూముల ధరలు పెరుగుతాయని ప్రచారం చేశారని, కానీ ఇప్పుడు రియల్ ఎస్టేట్ పడిపోయిందన్నారు

# ప్రతిపక్ష పార్టీపై ప్రశ్నలా...

## నారాయణ... నారాయణ

విజయవాడ, డిసెంబర్ 1, సీపీఐ జాతీయ నేత నారాయణ చేస్తున్న వ్యాఖ్యలు ఆ పార్టీని మరింత కిందకు చేరేలా చేస్తున్నాయి. అసలే దేశంలోనే కాదు.. అన్ని రాష్ట్రాల్లో సీపీఐ అనేది ఎక్కడా కనిపించడం లేదు. ఇప్పుడు ఏపీలోనూ నారాయణ పూర్తిగా పార్టీని తుడిచిపెట్టడానికి కంకణం కట్టుకున్నట్లు కనిపిస్తుంది. నారాయణ చచ్చిపోయిన పామును చంపుతూనే ఉండటం ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. వైసీపీ పై ఇప్పుడు ఎన్ని విమర్శలు చేసినా ఫలితం లేదు. సీపీఐ ఒక్క అడుగు కూడా పైకి లేవదు. పరకామణి కేసులో వెంటనే స్పందించిన సీపీఐ నారాయణ రాజధాని అమరావతి రెండో దశ భూసమీకరణ విషయంలో అసలు మాట్లాడకపోవడం కూడా చర్చనీయాంశమైంది. విశాఖ స్టీల్ ప్లాంట్ పై కూడా పెదవి విప్పడం లేదుప్రజలకు పనికి రాని వాటిన్నంటినీ నారాయణ పట్టుకుని వేలాడుతున్నట్లే కనపడుతుంది. బిగ్ బాస్ పై పెద్ద పోరాటమే చేస్తున్నాడు. అది అవసరమా? చూసేవారు చూస్తారు. లేకుంటే లేదు. వైసీపీ ఇప్పుడు అధికారంలో లేదు. దానిని ప్రశ్నించి నిలదీసినా ఏ మాత్రం ప్రయోజనం లేదు. అసలు విషయాలను పక్కన పెట్టి రాజధాని అమరావతి కోసం పదకొండేళ్ల క్రితం భూములిచ్చిన రైతులకు అండగా నిలబడాల్సిన నారాయణ అది పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. పరకామణి కేసులో సీఐడీ చర్యలు తీసుకుంటుంది. అందులో తప్పు జరిగిందని భావిస్తే ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. కానీ రాజధాని రైతులకు అండగా నిలిచేదెవరు? ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన నారాయణ ప్రతిపక్షాన్ని నిలదీయడంలో అర్థం లేనిదన్న కామెంట్స్ సోషల్ మీడియాలో ఎక్కువగా వినిపిస్తున్నాయి.అసలు నారాయణ తన పార్టీ నిర్ణయాన్ని స్పష్టంగా చెబితే బాగుంటుంది. నాడు రాజధాని అమరావతిలోనే ఉండాలని సీపీఐ ఆధ్వర్యంలో పెద్దయెత్తున ఉద్యమం చేశారు. అది వైసీపీ ప్రభుత్వ హయాంలో. కానీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని డిమాండ్ చేయడంలోనూ, రాజధాని అమరావతి విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న నిర్నయాలను ప్రశ్నించడంలోనూ నారాయణ ఎందుకో వెనకబడినట్లే కనిపిస్తుంది. బీజేపీతో చేతులు కలిపిన టీడీపీని పరోక్షంగా నారాయణ సమర్ధిస్తున్నారన్న ప్రచారం మాత్రం సోషల్ మీడియా వేదికగా ఎక్కువగా జరుగుతుంది. పరకామణి సంగతి పక్కన పెట్టి నారాయణా.. ఇకనైనా రైతుల పక్షాన నిలిస్తే బాగుంటుందన్న సూచనలు సొంత పార్టీ నేతల నుంచే వినిపిస్తున్నాయి. మరి నారాయణ మారతారా? లేదా?

# స్థానిక ఎన్నికలకు దూరమేనా

విజయవాడ, డిసెంబర్ 1, వైసీపీ అధినేత వైఎస్ జగన్ స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతున్నట్లు కనిపించడం లేదు. మరో రెండు నెలలు మాత్రమే ఎన్నికలకు సమయం ఉంది. జవరి లో ఆంధ్రప్రదేశ్ లో స్థానిక సంస్థల ఎన్నికలు ఉంటాయి. అయితే స్థానిక సంస్థల ఎన్నిలకు పార్టీ శ్రేణులను సమాయత్తం చేసే దిశగా మాత్రం జగన్ ఏ మాత్రం ఫోకస్ పెట్టలేదు. స్థానికసంస్థల ఎన్నికల్లో ఎటూ అధికార పార్టీకి అనుకూలంగా ఫలితాలు ఉంటాయని భావించి వాటిని వదిలేశారా? అన్న అనుమానం వ్యక్తమవుతుంది. నిజానికి స్థానికసంస్థల ఎన్నిలకు ముందస్తు ప్రిపరేషన్ చేసుకోవాలంటే తొలుత నియోజవర్గాల వారీగా సమీక్షలు నిర్వహించాలి. అనేక నియోజకవర్గాల్లో ఇప్పటికీ పార్టీకి ఇన్ ఛార్జులు లేరు.అంటే జగన్ స్థానిక సంస్థల ఎన్నికలపై సీరియస్ గా లేనట్లే కనిపిస్తుంది. అయితే స్థానిక సంస్థల ఎన్నికలు జరిగిన తర్వాత మాత్రమే తమ ఓటు బ్యాంకు, పార్టీ క్యాడర్ గ్రామ, మండల, మున్సిపాలిటీ, కార్పొరేషన్ స్థాయిలో స్థిరపడుతుందని జగన్ భావిస్తున్నప్పటికీ ఇప్పటి నుంచే ఎందుకన్న ధోరణిలో జగన్ ఉన్నట్లు కనిపిస్తుంది. జగన్ స్థానిక సంస్థల ఎన్నికల కోసం జిల్లాల పర్యటనలు చేయాల్సిన అవసరం లేదు. అలాగని ఊరికే కూర్చోకూడదు. ముందుగా నియోజకవర్గాల్లో ఇన్ ఛార్జులను నియమించడంతో పాటు లోకల్ ఎన్నికలకు సంబంధించి తన మనసులో ఉన్న మాటలను నియోజకవర్గాల ఇన్ ఛార్జులకు చెప్పాలి. అప్పుడే అభ్యర్థుల ఎంపికలో ఒక స్పష్టత ఉంటుంది.అభ్యర్థుల ఎంపిక స్థానిక సంస్థల ఎన్నికల్లో కీలకం. తాడేపల్లి కేంద్ర పార్టీ కార్యాలయంలో కూర్చుని అభ్యర్థులను నిర్ణయించలేరు. అలాగని ఎన్నికలు జరిగే సమయంలో పోలింగ్ కేంద్రాల వద్ద క్యాడర్ బలంగా నిలబడాలంటే జగన్ స్వయంగా రంగంలోకి దిగి ముఖ్యమైన కార్యకర్తలతో సమావేశం కావాల్సి ఉంటుంది. కానీ వైసీపీ ఓటమి పాలయి రెండేళ్లవుతున్నా ఇప్పటి వరకూ అలాంటి చర్యలు తీసుకోలేదు. కొన్ని పర్యటనలకు వెళు తున్నా.. జనం, క్యాడర్ భారీగానే వస్తున్నప్పటికీ వారు ఎన్నికల సమయం ఉండేవరకూ జగన్ వారితో ముఖాముఖి మాట్లాడుకోవాల్సి ఉంటుంది. ఇలాంటి పనులను కూడా చేపట్టకపోతే కార్యకర్తలు పోలింగ్ కేంద్రాల వద్ద నిలబడటానికి కూడా రారు. జగన్ ఇప్పటికైనా మేలుకుంటే మంచిదన్న సూచనలు సీనియర్ నేతల నుంచి వినిపిస్తున్నాయి.

## ఇక పెరిగేది ఎప్పుడూ...

విశాఖపట్టణం, డిసెంబర్ 1, దేశంలో బీజేపీకి బలమైన నాయకత్వం ఉంది. మోదీ, అమిత్ షా వంటి వారు ఎప్పటికప్పుడు రాజకీయ వ్యూహాలను రచించుకుంటూ పార్టీని అన్ని రాష్ట్రాల్లో గెలుపు దిశగా తీసుకెళుతున్నారు. కానీ ఆంధ్రప్రదేశ్ మాత్రం మోదీ, అమిత్ షా చేతుల్లో లేదని వారికీ అర్థమయింది. ఇక్కడ రాష్ట్ర స్థాయి నేతలు ఎవరూ పెద్దగా పార్టీని బలోపేతం చేసే ప్రయత్నం చేసేందుకు ప్రయత్నించరు. గత కొన్ని దశాబ్దాల నుంచి బీజేపీకి ఏపీలో పట్టు లేదు. ఒంటరిగా పోటీ చేస్తే సింగిల్ డిజిట్ ఓటింగ్ శాతానికి మాత్రమే పరిమితమవుతుంది. అందుకే టీడీపీ, జనసేన అండతోనే పార్లమెంటు స్థానాలయినా, అసెంబ్లీ సీట్లయినా గెలిచింది. బీజేపీ నేతలు తమ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విఫలమవుతున్నారన్న విమర్శలు ఇప్పటి నుంచి కాదు ఎప్పటి నుంచో వినిపిస్తున్నాయి.ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు కానీ, విభజన తర్వాత కానీ బీజేపీ ఏపీలో ఏదైనా బలపడిందా? అంటే లేదనే సమాధానమే వస్తుంది. పోనీ నాయకత్వం సరైనది లేదా? అంటే ఎందుకు లేరు.. ముప్పవరపు వెంకయ్య నాయుడు నుంచి కంభపాటి హరిబాబు, సోము వీర్రాజు, పురంద్రీశ్వరి.. నేడు మాధవ్ ఇలా రాజకీయాల్లో పట్టున్న వారే. కొంత జనాకర్షణ కలిగిన నేతలే. సామాజికవర్గం అండగా ఉన్న లీడర్లే. కానీ ఏ నియోజకవర్గంలోనూ ఒంటరిగా గెలిచేటంతగా పార్టీని తీసుకెళ్లలేకపోవడానికి కారణాలపై ఇంత వరకూ కమలం పార్టీలో అంతర్మధనం జరగలేదు. పొరుగున ఉన్న తెలంగాణలో ఒంటరిగా బీజేపీ బలపడుతున్నప్పటికీ ఆంధ్రప్రదేశ్ లో మాత్రం ఇంత వరకూ ఒక్క పర్సెంట్ కూడా ఎదగలేదన్నది యదార్థం.దీనిపై కేంద్ర నాయకత్వం కూడా ఒకింత సీరియస్ గానే ఉందని తెలిసింది. కేంద్ర మంత్రి పదవులు, రాష్ట్రంలో మంత్రి పదవులు, గవర్నర్ గిరీ కట్టపెట్టినా ఏ మాత్రం ఫలితం ఎందుకు ఉండలేదని జాతీయ స్థాయి నాయకత్వంలో చర్చ ప్రారంభమయినట్లు తెలిసింది. ఎప్పటికీ ఇతరులపై ఆధారపడి ఎన్నేళ్లు రాజకీయాలు చేయాలన్న అసహనం కూడా అగ్రనాయకత్వం వ్యక్తం చేస్తున్నట్లు కనపడుతుంది. అందుకే బీజేపీ కేంద్ర నాయకత్వం ఏపీని తమ జాబితా నుంచి తొలగించినట్లేనని భావిస్తుంది. అలాగని పార్టీని పూర్తిగా వదిలేయడం మంచిది కాదని, త్వరలోనే కేంద్ర నాయకత్వం రాష్ట్ర నాయకులను పిలిచి క్లాస్ పీకే అవకాశాలు కూడా లేకపోలేదన్నది హస్తిన వర్గాల ద్వారా అందుతున్న సమాచారం. మరి ఇప్పటికైనా బీజేపీ రాష్ట్ర నాయకత్వంలో కదలిక వస్తుందా? లేదా? అన్నది చూడాలి.

# పిఠాపురంలో నిండా మునిగిన అధికారులు

కాకినాడ, డిసెంబర్ 1, పిఠాపురం మున్సిపాల్టీలో ఇంజనీరింగ్ అధికారులపై చర్యలకు ప్రభుత్వం ఆదేశం.. వైసీపీ నేతల మాటలు విని నిండా మునిగారా..?ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తోన్న పిఠాపురం నియోజకవర్గంలో పిఠాపురం మున్సిపాలిటీలో అవినీతి అధికారులపై చర్యలకు ఆదేశించింది ప్రభుత్వం.. గత వైసీపీ పాలనలో జరిగిన అవినీతిపై విచారణ చేసిన అధికారులకు అక్రమాల దోపిడీ బట్టబయలయ్యింది.. దీంట్లో భాగంగా కొందరు అధికారులపై చర్యలకు ఉపక్రమించారు ఉన్నతాధికారులు.. పిఠాపురం మున్సిపాలిటీలో గత పాలకులను నమ్మి పనిచేసిన పాపానికి కొంత మంది అధికారులు నిండా మునిగిపోయిన పరిస్తితి కనిపిస్తోంది.. పిఠాపురం మున్సిపాల్టీలో గతంలో ఇక్కడ పనిచే సిన ఇద్దరు డీఈలతోపాటు, ముగ్గురు ఏఈలపై ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది.

విజిలెన్స్ అధి కారులు ఇచ్చిన నివేదికపై అక్రమాలకు పాల్పడ్డ అధికారులపై ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. వైసీపీ హయాంలో జరిగిన పాపాలకు ఇప్పుడు అధికారులు బలవ్వడం స్థానికంగా సంచలనంగా మారింది

.పిఠాపురం మున్సిపాలిటీలో అవినీతికి అంతే లేదని ఆరోపణలు వెల్లువెత్తాయి.. చేయని పనులకు బిల్లులు పెట్టుకుని దోపిడీ పర్వానికి పాల్పడ్డారని ప్రజలు ఫిర్యాదులు చేసినా పట్టించుకున్న నాధులు లేని పరిస్థితి కనిపించింది.. వేయని తాగునీటి పైపులైను వేసినట్లుగా చూపించి బిల్లులు డ్రా చేయడం, వేయని రోడ్లు వేశామని బిల్లులు సృష్టించి కాజేయడం వంటి ఆరోపణలు ఇక్కడ పనిచేసిన అధికారులపై తీవ్రంగా ఉంది.. వైసీపీ పాలనలో పిఠాపురం మున్సిపాల్టీలో 14వ ఆర్థిక సంఘం నిధులకు సంబందించి జరిగిన అభివృద్ధి పనుల్లో సుమారు రూ.7 కోట్ల నిధులు గోల్‌మాల్ చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తగా ఆ ఆరోపణలు, ఫిర్యాదులు అన్నీ బుట్టదాఖలు అయ్యాయి. అయితే కూటమి ప్రభుత్వం వచ్చాక, పైగా పిఠాపురం ఎమ్మెల్యేగా పవన్ కళ్యాణ్ గెలిచాక అందరిలోనూ భయం మొదలయ్యింది.. పిఠాపురం పురపాలక సంఘ పరిధిలో అభివృద్ధి పేరిట అనేక అవకతవకలు జరిగినట్లు విజిలెన్స్ అధికారులు నిర్ధారించారు. వీటిలో ముఖ్యంగా జగ్గయ్యచెరువు కాలనీ, డ్రైవర్స్ కాలనీతోపాటు, మాధవపురం రోడ్డులోని మున్సిపాల్టీకి చెందిన ప్రాంతంలో జరిగిన పనుల్లో లోని భారీ అవకతవకలను విజిలెన్స్ అధికారుల కమిటీ గుర్తించింది. గుడ్డిగా పనులు చేసి, బిల్లులు మంజూరు చేసారని. అన్ని తెలిసి అధికారులు వ్యవహరించారని నిర్ధారించింది. ఏకంగా రూ.30 లక్షల నిధులకు అసలు పనులు జరగలేదని, అయినప్పటికీ ఆ నిధులను డ్రా చేసినట్లు తేల్చింది. వీటితోపాటు పనులు నాసిరకం, ఇష్టానుసారంగా నిధుల దుర్వినియోగం జరిగాయని విజిలెన్స్ లో స్పష్టం చేసింది. ఈ అధికారులపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం.1339 ని విడుదల చేసింది. నివేదిక ఆధారంగా ప్రభుత్వం ఇంజనీరింగ్ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. పిఠాపురం మున్సిపాల్టీలో డీఈలుగా పనిచేసిన భవానీ శంకర్, ఎమ్.టి.హుస్సేన్ పాటు, ఏఈలుగా పనిచేసిన వంశీ అభిషేక్, నరసింహ రావు, రత్నవల్లిలపై ప్రభుత్వం చర్యలకు ఆదేశించింది. వీరు పనిచేసిన కాలంలో జరిగిన పనుల్లో భారీ అవకతలను విజిలెన్స్ ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికలో స్పష్టంగా పేర్కొంది. 184 పేజీలతో కూడిన ఆ నివేదికతో కలిపి ప్రభుత్వం అధికారులపై చర్యలు తీసుకోవాలని తాజాగా జీవో జారీ చేసింది.

ఆరోపణలను ఎదుర్కొంటున్న ఈ అధికారులంతా ప్రస్తుతం వేరే చోట్ల పనిచేస్తున్నారు.అప్పట్లో పిఠాపురంలో ఉన్న వైసీపీ నేతల అండతో వీరంతా ఇష్టా నుసారంగా అవకతవకలకు ఆజ్యం పోశారు. ముఖ్యంగా వైసీపీ అనుకూల కాంట్రాక్టర్లకు మేలు చేసేందుకు గు గుడ్డిగా ఎమ్ బుక్ లను చేయడం.

బిల్లులు డ్రా చేసేందుకు అనుకూలంగా సంతకాలు చేశారు. జరగని పనులకు కూడా జరిగినట్లుగా చూపించి నిధులు డ్రా చేసి అడ్డంగా బుక్కయ్యారు. గతంలో దీనిపై పిఠాపురం టీడీపీ కౌన్సిలర్లు పలుమార్లు కౌన్సిల్ సమావేశాల్లో చర్చించడం, అధికారుల దృష్టికి తీసుకెళ్లడం చేసినప్పటికీ, అప్పట్లో వైసీపీ అండతో వీరంతా లెక్క చేయకుండా పని చేశారు. ప్రస్తుతం ఆ పర్యవసనాలను ఎదుర్కొంటున్నారం టున్నారు.

# కృష్ణా జిల్లాలో స్క్రబ్ టైఫస్"

విజయవాడ, డిసెంబర్ 1, మూడేళ్ల క్రితం ఢిల్లీ, తమిళనాడులో కనిపించిన 'స్క్రబ్ టైఫస్ " అనే జ్వరాలు ఇప్పుడు కృష్ణా జిల్లాలో ముఖ్యంగా మచిలీపట్నం నుంచి వచ్చే రోగుల్లో నమోదు అవుతున్నాయని అంటున్నారు కొందరు డాక్టర్లు. చాలా కాలం హై ఫీవర్, ప్లేట్ లెట్స్ పడిపోవడం వంటివి దీని లక్షణాలుగా వారు చెబుతున్నారు. ఈ వ్యాధి వచ్చిన వాళ్ళు వెంటనే సరైన వైద్యం తీసుకోకుంటే కొన్నిసార్లు ప్రాణాంతకమయ్యే ప్రమాదం ఉందని కృష్ణా జిల్లా నుంచి వస్తున్న కేసుల్లో ఇలాంటి లక్షణాలు కనిపిస్తున్నాయని విజయవాడకు చెందిన ఊపిరి హాస్పిటల్స్‌లో ఎండీగా పని చేస్తున్న ఆతీ. రఘు రామ్ ఒక వీడియోలో తెలిపారు. అయితే విజయవాడ నుంచి జ్వరంతో వచ్చిన వాళ్లలో ఈ వ్యాధి ఇంతవరకూ కనిపించలేదని ఆయన అన్నారు మట్టిలో ఉండే చిన్న నల్లిలాంటి క్రిమి కాటుతో ఈ వ్యాధి వస్తుంది. చాలా కాలం జ్వరం ఉండడం ప్లేట్లు లెట్స్ పడిపోవడంతో ఇది "డెంగీ " అని భ్రమ పడతారు. కానీ నిర్ణీత పరీక్షలతో ఈ వ్యాధి ని నిర్ధారించవచ్చని డాక్టర్స్ చెబుతున్నారు. అందుకే సాధారణ జ్వరం అని ఆలస్యం చేయకుండా లక్షణాలు కనిపించగానే డాక్టర్ వద్దకు వెళ్లాల్సిందిగా వారు ప్రజలకు సూచిస్తున్నారు. సాధారణంగా శీతాకాలంలో అక్కడక్కడా ఈ వ్యాధి కనిపిస్తుందని ఎక్కువగా కొండ ప్రాంతాల్లో కనిపించే ఈ పురుగు ఇప్పుడు సిటీల్లో సైతం కనిపించడం ఆందోళన కలిగిస్తుందని వైద్యులు అంటున్నారు. మట్టిలో కలిసిపోయే ఈ పురుగు కాటు వల్ల ప్లేట్ లెట్స్ పడిపోతాయని నిర్లక్ష్యం చేస్తే బాడీలో మల్టీపుల్ ఆర్గాన్స్ దెబ్బ తినే ప్రమాదం ఉందని డాక్టర్స్ అభిప్రాయ పడుతున్నారు. ముఖ్యంగా ఊపిరితిత్తులకు ఈ వ్యాధి సోకితే అలాంటివారు రికవర్ కావడం కాస్త కష్టం అని డాక్టర్ రఘురామ్ అభిప్రాయపడ్డారు. ఇది అంతా ప్రజల్లో అవగాహన పెంచడం కోసమేననీ అయన అన్నారు.

వ్యాధి ప్రధాన లక్షణాలు

1) ఎక్కువ కాలం జ్వరం
2) విపరీతమైన ఒంటి నొప్పులు
3) తలనొప్పి
4) కొన్ని సార్లు తలనొప్పి
5) ప్లేట్ లెట్స్ పడిపోవడం
6)క్రియాటిన్ పెరగడం

ప్రస్తుతం శీతకాలం సీజన్ నడుస్తున్న నేపథ్యంలో ఒకటికి రెండు రోజులు జ్వరం గనక ఎక్కువగా ఉంటే ఏమాత్రం ఆలస్యం చేయకుండా డాక్టర్ వద్దకు వెళ్లాలని లోకల్ ఆర్ఎంపీ డాక్టర్లు లేదా సొంత వైద్యంపై ఎక్కువగా ఆధారపడద్దని ఎక్స్పర్టు చెబుతున్నారు. దీనిపై ప్రజల్లో అవగాహన పెంచడం కోసం ప్రభుత్వం కూడా కృషి చేయాలి అనేది వారి సూచన.

# శ్రీలంకలో దిత్వా తుఫాన్ బీభత్సం

కొలంబో దిత్వా తుఫాన్ బీభత్సం శ్రీలంకలో బీభత్సం సృష్టించింది. కొండచరియలు విరిగిపడడంతో 334 మంది మృతి చెందారు. మరో 370 మంది ఆచూకీ గల్లంతు అయింది. భారత్ ఆపరేషన్ సాగర్ బంధు చేపట్టింది. కొలంబో నుంచి 323 మంది భారతీయులు స్వదేశానికి వచ్చారు. వరద ప్రాంతాల్లో చిక్కుకున్న భారతీయుల్లో 45 మందిని కొలంబో భారత వాయుసేన చేర్చింది.

# విశాఖలో మల్టీ లెవల్ పార్కింగ్..

విశాఖపట్టణం, డిసెంబర్ 1, ఆసియా ఖండంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో విశాఖ ఒకటి. అటు అనకాపల్లి నుంచి ఇటు భోగాపురం వరకూ అన్ని ప్రాంతాలు అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నాయి. అయితే విశాఖను మాత్రం ట్రాఫిక్ కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయి. విశాఖలో పెరుగుతున్న జనాభాకు తోడుగా వాహనాల సంఖ్య పెరగటం , మౌలిక సదుపాయాలు కొరత దీనికి ప్రధాన కారణంగా భావిస్తున్నారు. అలాగే విశాఖ పోర్టు ప్రాంతం కావటంతో.. పోర్టు, పారిశ్రామిక ప్రాంతాల వద్ద క్రేన్లు, భారీ ట్రక్కులు తిరుగుతూ ఉంటాయి. దీంతోనూ వాహనాల రాకపోకలకు ఆటంకం కలుగుతూ ఉంటుంది. ఇరుకైన రహదారులు, జంక్షన్లు కూడా విశాఖలో ట్రాఫిక్ సమస్యకు కారణమనే వాదన ఉంది. సిగ్నల్ సమన్వయం లేకపోవటంతో పాటుగా రింగ్ రోడ్లు, ఫ్లైఓవర్ల నిర్మాణంలో జాప్యం కూడా కారణమేనన్న విమర్శలు ఉన్నాయి. ఇక విశాఖలో ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టేందుకు పోలీసులు అస్త్రం యాప్ వంటి టెక్నాలజీని కూడా ఉపయోగిస్తున్నారు. కొత్త ఫ్లైఓవర్ల నిర్మాణంపై అధికారులు ఫోకస్ పెట్టారు.అయితే విశాఖవాసులను ట్రాఫిక్ సమస్యలతో పాటు మరో సమస్య కూడా వేధిస్తోంది. అదే పార్కింగ్ సమస్య. సరైన పార్కింగ్ సదుపాయాలు లేక చాలాచోట్ల వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా జగదాంబ జంక్షన్, విశాఖ కేజీహెచ్, విశాఖ కలెక్టరేట్లతో పాటుగా ఇతర గవర్నమెంట్ ఆఫీసుల వద్ద కూడా పార్కింగ్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి. అయితే ఈ సమస్యకు ప్రస్తుతం కాస్త ఉపశమనం కలిగిందనే చెప్పొచ్చు. పార్కింగ్ సమస్యకు చెక్ పెట్టేందుకు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ రూ.11 కోట్లతో జగదాంబ జంక్షన్ వద్ద మల్టీలెవల్ కారు పార్కింగ్ ఏర్పాటు చేసింది. ప్రస్తుతం ఇది అందుబాటులోకి వచ్చింది.ఈ మల్టీ లెవల్ కార్ పార్కింగ్‌ను ఐదు అంతస్తులతో ఏర్పాటు చేశారు. ఇనుప గ్రిల్స్‌తో తయారు చేసి, వాహనాల పార్కింగ్ కోసం హైడ్రాలిక్ సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తున్నారు. వీఎంఆర్‌డీఏ కార్యాలయం వద్ద కూడా ఇదే తరహాలో మల్టీ లెవల్ కారు పార్కింగ్ నిర్మాణం చేపడుతున్నారు. ఈ మల్టీ లెవెల్ కార్ పార్కింగ్‌లో వాహనానికి గంటకు 40 రూపాయలు వసూలు చేస్తున్నారు. మొదటి గంటను 40 రూపాయలు.. ఆ తర్వాతి నుంచి ప్రతి గంటకూ 20 రూపాయలు చొప్పున అద్దె నిర్ణయించారు. వాహనదారుల సౌలభ్యం కోసం 3 వేల 500 రూపాయలతో నెలవారీ పార్కింగ్ పాస్ కూడా అందుబాటులోకి

# నేడు ప్రపంచ కంప్యూటర్ అక్షరాస్యత దినోత్సవం

కంప్యూటర్ మరియు ఎలక్ట్రానిక్ పరికరాల గురించి అవగాహన పెంచడం ప్రపంచ కంప్యూటర్ అక్షరాస్యత దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. దిల్లీకి చెందిన రాజేంద్ర ఎస్.పవార్, విజయ్ కె.తడని లు ఐఐటి ఢిల్లీ లో ఇంజినీరింగ్ పూర్తి చేశారు. 1981 లోనే రానున్న కాలంలో కంప్యూటర్లే ప్రపంచాన్ని శాసిస్తాయనే విషయాన్ని గుర్తించి...కంప్యూటర్ వినియోగం నేర్పించేందుకు ఎన్ఐఐటి (నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ) అనే సంస్థను నెలకొల్పారు. 1981 డిసెంబర్ 2న డిల్లీలోనే మొదటి శాఖను ప్రారంభించారు.దీని ద్వారా విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ నివ్వటం ప్రారంభించారు. 2000 నాటికి ప్రపంచంలోని 40 దేశాల్లో రెండు వేల శాఖలు విస్తరించారు. 2001లో ఎన్ఐఐటి తన 20వ వార్షికోత్సవం సందర్భంగా ప్రపంచ కంప్యూటర్ అక్షరాస్యత దినోత్సవాన్ని ప్రారంభించింది.ఈ క్రమంలో 2001 డిసెంబరు 2న ఒకే రోజు ప్రపంచ వ్యాప్తంగా లక్ష మందికి కంప్యూటర్ శిక్షణనిచ్చారు. అదే రోజును ప్రపంచ కంప్యూటర్ అక్షరాస్యత దినోత్సవంగా ప్రపంచం గుర్తించింది. ఇతర అంశాలు: దేశంలో 100 శాతం కంప్యూటర్ అక్షరాస్యత సాదించిన తొలి గ్రామం - చామ్రవట్టం (కేరళ). భారత దేశంలో కంప్యూటర్ అక్షరాస్యత కేవలం 6.5%. అందరికి కంప్యూటర్ విద్య అందించాలనే లక్ష్యంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 2002లో ప్రభుత్వ బడుల్లో కంప్యూటర్ శిక్షణను ప్రవేశ పెట్టింది. 2008 నుంచి కంప్యూటర్ విద్యను ఎన్ఐఐటి ద్వారా పూర్తిగా ఆధునీకరించింది.

# నేడు జాతీయ కాలుష్య నివారణ దినోత్సవం

నేషనల్ పొల్యూషన్ కంట్రోల్ డే అంటే జాతీయ కాలుష్య నివారణ దినోత్సవం అన్నమాట. ప్రతీ ఏడాది డిసెంబర్ 2 వ తేదీన ఈ నేషనల్ పొల్యూషన్ కంట్రోల్ డే జరుపుకుంటారు. ఈ ఏడాది జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవానికి ఉన్న ప్రత్యేకత, ప్రాధాన్యత, చరిత్ర నేపథ్యం ఏంటో ఒకసారి తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. భోపాల్ గ్యాస్ దుర్ఘటన గురించి అందరికీ తెలిసిందే. 1984లో డిసెంబర్ 2, 3 తేదీల్లో రాత్రి జరిగిన ఈ ఘోర దుర్ఘటనలో చనిపోయిన వారిని స్మరించుకుంటూ ప్రతీ ఏడాది అదే తేదీ అయిన డిసెంబర్ 2 న జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. భోపాల్‌లోని యూనియన్ కార్బైడ్ కెమికల్ ఫ్యాక్టరీ నుంచి మిథైల్ ఐసోసైనేట్ అనే విష రసాయనాలు లీకైన కారణంగా ఈ ఘటన చోటుచేసుకుంది.

జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం లక్ష్యం:ప్రతీ ఏడాది కాలుష్యంతో ప్రపంచ మానవాళికి జరిగే నష్టాన్ని తెలియజెప్పేందుకే నేషనల్ పొల్యూషన్ కంట్రోల్ డేను నిర్వహిస్తున్నారు. జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవాన్ని నిర్వహించడం వెనుకున్న మరో లక్ష్యం ఏంటంటే.. పౌరులు కాలుష్యానికి వ్యతిరేకంగా పోరాడేలా వారికి అవగాహన కల్పించడమే. జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవానికి ముందుగా సెంట్రల్ పొల్యుషన్ కంట్రోల్ బోర్డు కాలుష్యంపై పలు గణాంకాలు విడుదల చేసింది. ఈ ఏడాది నవంబర్‌లో ఢిల్లీలో జరిగినంత గాలి కలుషితం గత ఏడు సంవత్సరాల్లో ఎన్నడూ జరగలేదని జాతీయ కాలుష్య నివారణ మండలి పేర్కొంది.

# తెలంగాణలో మరో కొత్త రైల్వే స్టేషన్

హైదరాబాద్, డిసెంబర్ 1 మల్కాజ్‌గిరి పరిధిలోని రాధాకృష్ణ నగర్ (ఆర్కే నగర్) కాలనీ పేరును నూతన రైల్వే స్టేషన్‌కు పెట్టడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కృషి ఫలితంగా ఇది సాధ్యమైంది. ఈ స్టేషన్‌ను చర్లపల్లి-బొల్లారం మార్గంలో దయానంద్‌నగర్ స్టేషన్‌తో పాటు అమృత్ భారత్ పథకం కింద నిర్మిస్తున్నారు. ఈ స్టేషన్ అందుబాటులోకి వచ్చాక.. ఇక్కడ కృష్ణా ఎక్స్‌ప్రెస్‌ను ఆపడానికి ప్లాట్‌ఫామ్‌ను విస్తరిస్తున్నారు. ప్రయాణికులు అదనంగా ఓటూ రైళ్లు, ఇతర ఎక్స్‌ప్రెస్‌లు, అలాగే ఆర్టీసీ బస్సు సర్వీసుల కోసం విజ్ఞప్తి చేస్తున్నారు.మల్కాజ్‌గిరి సర్కిల్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన రైల్వే స్టేషన్‌కు తమ కాలనీ పేరును పెట్టడంపై రాధాకృష్ణ నగర్ (ఆర్కే నగర్) కాలనీ ప్రజలు తీవ్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక కాలనీ పేరునే రైల్వే స్టేషన్‌కు ఖరారు చేయడం తమకు గర్వకారణమని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం కాలనీ సంక్షేమ సంఘం భవనంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. రైల్వే మరియు రాష్ట్ర ప్రభుత్వ అధికారులను సమన్వయం చేసుకొని ముందుకు సాగడం.. అలాగే కాలనీ సభ్యుల సహకారంతోనే ఆర్కే నగర్ పేరు పెట్టడం సాధ్యమైందని వివరించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ పాల్గొన్నారు.హైదరాబాద్ నగరంలో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందించడానికి, ఇతర ప్రాంతాలకు రైలు కనెక్టివిటీని పెంచడానికి అనేక రైల్వే స్టేషన్లు కృషి చేస్తున్నాయి. సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ వంటి రద్దీ స్టేషన్లతో పాటు.. ఇటీవల రూ. 450 కోట్లకు పైగా వ్యయంతో నిర్మించిన చర్లపల్లి రైల్వే టెర్మినల్ కూడా అందుబాటులోకి వచ్చింది. వీటితో పాటు లింగంపల్లి, బేగంపేట, మల్కాజిగిరి స్టేషన్ల నుంచి కూడా రైళ్లు రాకపోకలు సాగిస్తున్నాయి.తాజాగా.. నగరంలో రెండు కొత్త రైల్వే స్టేషన్లు అందుబాటులోకి రానున్నాయి. ఈ స్టేషన్లు చర్లపల్లి - మౌలాలి - బొల్లారం మార్గంలో ఆర్కేనగర్ మరియు దయానంద్‌నగర్ వద్ద నిర్మిస్తున్నారు. ఈ రెండు స్టేషన్లలో అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద అత్యాధునిక సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ నిర్మాణ పనులను ఇటీవల దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ అధికారులతో కలిసి పరిశీలించారు.ఆర్కేనగర్ స్టేషన్ అందుబాటులోకి వచ్చిన తర్వాత.. ఇక్కడ కృష్ణా ఎక్స్‌ప్రెస్‌ను ఆపేందుకు చర్యలు తీసుకుంటున్నారు. దీని కోసం 21 కోచ్‌లకు సరిపడా ప్లాట్‌ఫామ్‌ను విస్తరిస్తున్నారు. ఆర్కేనగర్ స్టేషన్‌లో అదనంగా ఆదిలాబాద్-తిరుపతి, విశాఖపట్నం-నాందేడ్, నర్సాపూర్-నాగర్‌సోల్, విశాఖపట్నం-షిర్డీ సాయినగర్, నాగావళి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ వంటి రైళ్లను కూడా ఆపాలని ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కొత్త రైల్వే స్టేషన్ల ప్రారంభం.. అదనపు రైళ్ల సౌకర్యాలు స్థానిక ప్రాంతాల ప్రయాణికులకు రవాణా సౌకర్యాన్ని, కనెక్టివిటీని గణనీయంగా పెంచే అవకాశం ఉంది.

హుస్నాబాద్ అభివృద్ధికి ముఖ్యమంత్రికి విజ్ఞప్తి..

హుస్నాబాద్ నియోజకవర్గాన్ని 'ఉత్తర తెలంగాణ కోనసీమ'గా తీర్చిదిద్దుతామని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. డిసెంబర్ 3న సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యే బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించిన ఆయన.. ఈ సందర్భంగా పలు కీలక ప్రతిపాదనలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. వీటిలో రింగురోడ్డు నిర్మాణం, స్టేడియం అభివృద్ధి, కబడ్డీ అకాడమీ ఏర్పాటు ప్రధానమైనవి. అలాగే ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళా సంఘాలకు బస్సులు, విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేయనున్నట్లు మంత్రి పేర్కొన్నారు.కరీంనగర్ జిల్లాలోని హుస్నాబాద్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన ప్రాంతంగా.. ఉత్తర తెలంగాణ కోనసీమగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. డిసెంబర్ 3వ తేదీన హుస్నాబాద్‌లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరుకానున్న నేపథ్యంలో.. మంత్రి పొన్నం ప్రభాకర్ సభా స్థలిని పరిశీలించి.. అధికారులకు ఏర్పాట్లపై పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఆయన.. నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి పలు కీలక అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారుసీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అంతేకాకుండా.. హుస్నాబాద్ సర్వతోముఖాభివృద్ధికి అవసరమైన పలు ముఖ్యమైన ప్రాజెక్టులను సీఎం ముందు ఉంచనున్నట్లు పేర్కొన్నారు. దీనిలో ముఖ్యంగా.. హుస్నాబాద్‌లో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు రింగురోడ్డు నిర్మాణం, పట్టణ ప్రజలకు ఉపశమనం కలిగించే విధంగా తాగునీటి సౌకర్యం మెరుగుదలపై సీఎం రేవంత్ రెడ్డితో చర్చిస్తామని మంత్రి తెలిపారు. నియోజకవర్గ యువతను ప్రోత్సహించేందుకు స్టేడియం అభివృద్ధి , కబడ్డీ అకాడమీ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేయనున్నారు.పట్టణంలో ఆహ్లాదకర వాతావరణం కోసం డిగ్రీ కాలేజీ సమీపంలోని స్థలంలో పార్క్‌ను, అలాగే మార్కెట్ యార్డ్, కాటన్ మార్కెట్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రిని కోరనున్నారు. సీఎం పర్యటన సందర్భంగా కొన్ని సంక్షేమ పథకాల అమలును కూడా మంత్రి వెల్లడించారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళా సంఘాలకు ప్రత్యేకంగా బస్సులను పంపిణీ చేయనున్నారు.ఇది మహిళల ఆర్థిక సాధికారతకు దోహదపడుతుంది. పాఠశాల విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో వారికి సైకిళ్లను పంపిణీ చేస్తామన్నారు. హైదరాబాద్ నుంచి హుస్నాబాద్‌కు మెరుగైన ప్రయాణ సౌకర్యం కల్పించేందుకు ఎక్స్‌ప్రెస్ బస్సుల సేవలను త్వరలో ప్రారంభిస్తామని మంత్రి ప్రకటించారు. హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ బహిరంగ సభను విజయవంతం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.

# అంతుపట్టని వ్యూహం

కాకినాడ, డిసెంబర్ 1, పవన్ కళ్యాణ్ ఒక వ్యూహం ప్రకారం అడుగులు వేస్తున్నారు. అది స్పష్టంగా తెలుస్తుంది కూడా. ఒకవైపు తన శాఖల ద్వారా గ్రామీణ, గిరిజన ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నారు. అదే సమయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతల విధ్వంసాలను బయటకు తెస్తున్నారు. ఏకకాలంలో అభివృద్ధి, వైసిపి వైఫల్యాలు ప్రజలకు అర్థమయ్యేలా చేస్తున్నారు. మొన్న మధ్యన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అటవీ భూముల ఆక్రమణ వ్యవహారం పవన్ బయట పెట్టిన తర్వాత ప్రజల్లోకి బలంగా వెళ్ళింది. తాజాగా పల్లె పండుగ 2.0 ప్రారంభం కావడంతో పల్లెల్లో సందడి నెలకొంది. ఏకకాలంలో పవన్ వ్యూహం తెలియక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సతమతం అవుతోంది. పవన్ విషయంలో ఎలా ముందుకెళ్లాలో తెలియక మల్లగుల్లాలు పడుతోంది. పవన్ వ్యూహాత్మక శైలి విశ్లేషకులను సైతం ఆశ్చర్యపరుస్తుంది.కూటమి సమన్వయంతో ముందుకు సాగుతోంది. సీఎం చంద్రబాబు పాలనపై పూర్తిగా దృష్టిపెట్టారు. లోకేష్ విదేశీ పెట్టుబడులపై ఫోకస్ చేశారు. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు తెస్తున్నారు. వాటి జోలికి పవన్ కళ్యాణ్ పోవడం లేదు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధికి సంబంధించి పవన్ కళ్యాణ్ పూర్తి స్వేచ్ఛ తో పనిచేస్తున్నారు. అటవీ శాఖతో పాటు గిరిజన ప్రాంతాల అభివృద్ధిపై పవన్ తనదైన శైలిలో ముందుకు వెళుతున్నారు. అంటే కచ్చితంగా దీని వెనుక వ్యూహం ఉంటుంది. వ్యూహం ప్రకారమే ఆ ముగ్గురు నేతలు ముందుకెళ్తున్నారు. రాజకీయంగా అవసరమైన ప్రతిసారి పవన్ వచ్చి బయట మాట్లాడుతున్నారు. అందులో భాగంగా పెద్దిరెడ్డి లాంటి పెద్ద నేత విషయంలో పవన్ చెప్పేసరికి ప్రజల్లోకి వెళ్ళింది. అదే చంద్రబాబు చెబితే దశాబ్దాల వైరం వారి మధ్య ఉండడంతో కావాలనే చెప్పారని ప్రత్యర్థులు ఆరోపించేవారు.మరో 15 ఏళ్ల పాటు ఏపీలో కూటమి ప్రభుత్వం ఉంటుందని పవన్ కళ్యాణ్ పదేపదే చెబుతున్నారు. ఆ మాట వెనుక ఉన్న మర్మం ఏమిటో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి తెలియడం లేదు. 15 ఏళ్ల పాటు చంద్రబాబు సీఎం గా కొనసాగుతారా? లేకుంటే పవన్ పదవి చేపడతారా? అనేది తెలియక్క వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్ఫ్యూజన్లో ఉంది. మరో విడత చంద్రబాబు పదవి చేపట్టేందుకు డోకా లేదు. ఆ తరువాత ఆయన ఆరోగ్యంతో పాటు వయసు సహకరిస్తుందా లేదా అన్నది ఒక అనుమానం. మరోవైపు పవన్ విషయంలో టిడిపి అనుకూల మీడియా వైఖరి సైతం మారడం లేదు. అలాగని పతాక స్థాయిలో ప్రచారం కల్పించడం లేదు.

అసలు కూటమిలో ఏం జరుగుతుందని అనుమానం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి వెంటాడుతూనే ఉంది. ఆపై గుట్టు ఆ ముగ్గురు నేతల మధ్య ఉంది. అస్మదీయులకు ప్రయోగిస్తామంటే కుదరని పని కూడా. కూటమి వ్యూహం తెలియక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పడుతున్న బాధ అంతా ఇంతా కాదు కూడా. అయితే ప్రధానంగా డిప్యూటీ సీఎం పవన్ వ్యూహం తెలియక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలకు నిద్ర కూడా

# ర్యాపిడో డ్రైవర్ అకౌంట్లో 331 కోట్లు

రాంచీ, డిసెంబర్ 1, (న్యూస్ పల్స్) ర్యాపిడో బైక్ రైడర్ ఖాతాలో రూ.331 కోట్ల డిపాజిట్లను కేంద్ర దర్యాప్తు సంస్థఈడీకనుగొంది. యాప్ ఆధారిత అగ్రిగేటర్ రాపిడోలోని బైక్-టాక్సీ డ్రైవర్ ఖాతాలో కోట్ల విలువైన మనీలాండరింగ్ కేసు దర్యాప్తు సందర్భంగా ఈ డబ్బును ఈడీ కనుగొంది. వార్తా సంస్థ కేవలం ఎనిమిది నెలల్లోనే డ్రైవర్ బ్యాంకు ఖాతాలో రూ.331 కోట్లకు పైగా జమ అయినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ గుర్తించింది. ఈ డబ్బు అక్రమ బెట్టింగ్ నెట్‌వర్క్‌తో ముడిపడి ఉందని భావిస్తున్నారు. 1లీఃవబి ఆన్‌లైన్ బెట్టింగ్ కేసులో డబ్బు జాడను ట్రాక్ చేస్తున్నప్పుడు రాపిడో డ్రైవర్ ఖాతా కనుగొన్నట్లు అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం ఈ విషయానికి సంబంధించి రాపిడో నుండి ఎటువంటి స్పందన లేదు.ఆగస్టు 19, 2024- ఏప్రిల్ 16, 2025 మధ్య రాపిడో బైక్ టాక్సీ డ్రైవర్ బ్యాంకు ఖాతాలో రూ.331.36 కోట్లు జమ అయినట్లు ఈడీ చెబుతోంది. ఈ గణనీయమైన మొత్తాన్ని చూసిన ఈడీ బ్యాంకు రికార్డులలో చూపిన చిరునామాపై దాడి చేసింది. అక్కడ ఖాతా ఉన్న వ్యక్తి ఢిల్లీలోని ఒక చిన్న కాలనీలోని రెండు గదుల ఇంట్లో నివసిస్తున్నాడని, తన రోజువారీ అవసరాలను తీర్చుకోవడానికి రోజంతా బైక్ టాక్సీ నడుపుతున్నాడని ఈడీ కనుగొంది.


# బంగారం నిల్వల్లో భారత్ 8వ స్థానం



ముంబై, డిసెంబర్ 1, పంచవ్యాప్తంగా బంగారం రేట్లు అంతకంతకూ పెరిగిపోతున్నాయి. ఎవరూ ఊహించని విధంగా ఆకాన్నంటుతున్నాయి. అంతర్జాతీయంగా నెలకొన్న ఆర్థిక పరిణామాలు, ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలతో గోల్డ్ రేటుకు బ్రేకులు పడటం లేదు. దాదాపు తులం బంగారం లక్షన్నరకు చేరుకోగా.. రానున్న కొద్ది నెలల్లో రూ.2 లక్షలకు కూడా ఎగబాకే అవకాశముందని బిజినెస్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితుల వల్ల గోల్డ్‌పై పెట్టుబడి పెట్టేందుకు పెట్టుబడిదారులు ఆసక్తి చూపిస్తున్నారు. గోల్డ్ రేట్ భారీగా పెరగడానికి ఇదొక కారణంగా తెలుస్తోంది. అన్ని దేశాలు కూడా ద్రవ్యోల్బణం, కరెన్సీని రక్షించుకోవడానికి తమ వద్ద గోల్డ్ నిల్వలను పెంచుకుంటున్నాయి. ప్రపంచ గోల్డ్ కౌన్సిల్ తాజాగా విడుదల చేసిన నివేదిక దీనిక బలం చేకూర్చుతోంది. ప్రపంచవ్యాప్తంగా గోల్డ్ నిల్వల్లో అమెరికా తొలి స్థానంలో ఉంది. 2000వ సంవత్సరం నుంచి ఆ దేశంలో గోల్డ్ నిల్వలు స్థిరంగా ఉన్నాయి. ప్రస్తుతం సగటును 8,134 టన్నులు ఉన్నట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి.ఇక గోల్డ్ నిల్వల్లో జర్మనీ, ఇటలీ, ఫ్రాన్స్ తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నాయి. అమెరికా తర్వాత జర్మనీ దగ్గర ఎక్కువ బంగారు నిల్వలు ఉన్నాయి. దాదాపు ఆ దేశం దగ్గర 3,350.25 టన్నుల నిల్వలు ఉన్నాయి. గత త్రైమాసికం కంటే ఈ సారి నిల్వలు కొంచెం తగ్గాయి. ఇక ఇటలీ దగ్గర కొన్ని దశాబ్దాలుగా నిల్వలు స్థిరంగా కొనసాగుతున్నాయి. ప్రస్తుతం 2,451.84 టన్నులుగా ఉంది. 2000, 2003, 2025 నుంచి ఇదే సంఖ్య నమోదవుతూ వస్తోంది.ఇక తర్వాతి స్థానంలో ఫ్రాన్స్ ఉంది. ఫ్రాన్స్ దగ్గర ప్రస్తుతం 2,437 టన్నుల నిల్వ ఉంది. ఇక రష్యా దగ్గర (2,329.63 టన్నులు), చైనా దగ్గర (2,279.6 టన్నులు), స్విట్జర్లాండ్ దగ్గర (1,040 టన్నులు) నిల్వల ఉన్నాయి.ఇక ఇండియా దగ్గర ప్రస్తుతం 800 టన్నుల గోల్డ్ నిల్వ ఉంది. గత త్రైమాసికం కంటే నిల్వలు కాసత్ పెరిగాయి. 2000-2025 వరకు నిల్వలు సగటున 531 టన్నులుగా ఉన్నాయి. 2001లో అత్యల్ప స్థాయిలో నమోదైంది.

# 11 వేల ఓట్లు...కోటి రూపాయలే

ముంబై, డిసెంబర్ 1, (న్యూస్ పల్స్) మహారాష్ట్రలో మున్సిపల్ కౌన్సిల్ ఎన్నికలకు కొన్ని గంటలు మాత్రమే మిగిలి ఉండగా, చంద్వాడ్‌లో ఒక ఆడియో క్లిప్ సంచలనం సృష్టించింది. 'మేము ఈవీఎం మెషీన్ ఆపరేటర్‌తో మాట్లాడాం. మీరు రూ.కోటి ఇస్తే, మీకు 11,250 ఓట్లు వేయిస్తాం' అని పేర్కొంటున్న ఆడియో క్లిప్ ఒకటి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ విషయంలో ఒక స్వతంత్ర అభ్యర్థి పోలీసులకు పిర్యాదు చేయడంతో చంద్వాడ్‌లో రాజకీయ వాతావరణం వేడెకింది.చంద్వాడ్ నగర్ పరిషత్ మేయర్ పదవికి పోటీ చేస్తున్న స్వతంత్ర అభ్యర్థి రాకేశ్ అహిరే ఈ క్లిప్‌ను బయటపెట్టారు. అహిరే ఆరోపణల ప్రకారం, శక్తి విలాస్ ధోమ్సే అనే వ్యక్తి అతనిని మొబైల్‌లో సంప్రదించాడు. డబ్బు ఇస్తే ఈవీఎంలను తారుమారు చేయడం ద్వారా ఓట్లు వేయిస్తామని ధోమ్సే అతడిని ప్రలోభపెట్టాడు. వైరల్‌గా మారిన ఈ సంభాషణలో, ధోమ్సే కొన్ని షాకింగ్ వాదనలు చేశారు. ఎన్నికల్లో బీజేపీ మేయర్ అభ్యర్థి వైభవ్ బాగుల్‌కు 13, 642 ఓట్లు వస్తాయని చెప్పారు. దీనిపై అహిరే సందేహాలు లేవనెత్తగా, 'మేము ఈవీఎం మెషీన్ ఆపరేటర్‌తో మాట్లాడాం, కాబట్టి ఈ లెకింపులో ఓట్లు కచ్చితంగా వస్తాయి' అని అతడు సమాధానమిచ్చాడు. ఈ క్లిప్‌పై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



## సర్పంచ్ పదవికి వేలంపాట.. రూ.73 లక్షలకు ఏకగ్రీవం....

నల్గొండ జిల్లా చండూరు మండలం బంగారిగడ్డ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా 11 మంది నామినేషన్ వేసారు. ఆ తర్వాత గ్రామంలోని కనకదుర్గ ఆలయ నిర్మాణం, గ్రామాభివృద్ధి కోసం ఏకగ్రీవం చేయాలని నిర్ణయించి సర్పంచ్ పదవిని వేలంపాట వేసారు. మహమ్మద్ సమీనా ఖాసీం అనే అభ్యర్థి రూ.73 లక్షలకు వేలంపాటలో దక్కించుకుంది. దీనికి అంగీకరిస్తూ నామినేషన్ విత్ డ్రా చేసుకుంటామని మిగతా అభ్యర్థులు ఒప్పంద పత్రంపై సంతకం చేసారు. దీంతో బంగారిగడ్డ గ్రామ పంచాయతీ ఏకగ్రీవం అయింది. అధికారిక ప్రకటన వెలువడాల్సి వుంది.

# నెంబర్ వన్ గా జియో




ముంబై, డిసెంబర్ 1, (న్యూస్ పల్స్) దేశీయ టెలికాం దిగ్గజం రిలయన్స్ జియో దూసుకుపోయింది. లక్షలాది మంది కొత్త కస్టమర్లను చేర్చుకుంది. అక్టోబర్ నెలలో జియోకు కొత్తగా 19.97 లక్షల మంది చేరినట్లు ట్రాయ్ వెల్లడించింది. దీంతో కంపెనీ మొబైల్ కస్టమర్లు 48.47 కోట్లకు చేరుకున్నారు. అలాగే ఎయిర్‌టెల్ వైర్‌లెస్ యూజర్లు 12.52 లక్షల మంది చేరడంతో మొత్తం సంఖ్య 39.36 కోట్లకు చేరుకున్నారు.ట్రాయ్ వివరాల ప్రకారం.. అంతకు ముందు నెలలో 39.24 లక్షల మంది ఉన్నారు. ఇక ప్రభుత్వరంగ టెలికాం సంస్థ అయిన బీఎస్ఎన్ఎల్ వినియోగదారులు 9.25 కోట్లకు చేరారు. కానీ, వొడాఫోన్ ఐడియాకు మరోసారి భారీ షాక్ తగిలింది. గత నెలలోనూ కంపెనీ నెట్‌వర్క్ నుంచి 20.83 లక్షల మంది వెళ్లిపోయారు. దీంతో కంపెనీ మొబైల్ యూజర్లు 20 కోట్లకు పడిపోయినట్టు ట్రాయ్ తన నెలవారి సమీక్షలో వెల్లడించింది. మొత్తంమీద దేశీయంగా 123 కోట్ల మంది టెలిఫోన్ సబ్‌స్క్రైబర్లు ఉన్నట్టు ట్రాయ్ తెలిపింది.మొత్తం బ్రాడ్‌బ్యాండ్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య సెప్టెంబర్ చివరి నాటికి 995.63 మిలియన్ల నుండి అక్టోబర్ చివరి నాటికి 999.81 మిలియన్లకు పెరిగింది. నెలవారీ వృద్ధి రేటు 0.42 శాతం. ఆర్జియో 50.84 శాతం మార్కెట్ వాటాను కలిగి ఉండగా, భారతీ ఎయిర్‌టెల్ 31.26 శాతం,విఐ 12.72 శాతం మార్కెట్ వాటాను కలిగి ఉన్నాయి.2025 సెప్టెంబర్ చివరి నాటికి 46.61 మిలియన్లుగా ఉన్న వైర్‌లైన్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య 2025 అక్టోబర్ చివరి నాటికి 46.75 మిలియన్లకు పెరిగింది. వైర్‌లైన్ సబ్‌స్క్రైబర్ బేస్‌లో నికర పెరుగుదల 0.14 మిలియన్లు, నెలవారీ వృద్ధి రేటు 0.30 శాతం. అక్టోబర్ 2025లో వైర్‌లైన్ మార్కెట్‌లో రిలయన్స్ జియో 30.75 శాతం, భారతీ ఎయిర్‌టెల్ 22.86 శాతం, వొడాఫోన్ ఐడియా 1.74 శాతం వాటాను కలిగి ఉన్నాయి. మూడు పిఎస్యూ యాక్సెస్ సర్వీస్ ప్రొవైడర్లు అయిన బీఎస్ఎన్ఎల్ , ఎంటీఎన్ఎల్, ఒఖూఈఒ వైర్‌లైన్ మార్కెట్ వాటాలో 20.22% శాతం వాటాను కలిగి ఉన్నాయి.2025 సెప్టెంబర్ 1,182.32 నాటికి వైర్‌లెస్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య 1182.32 మిలియన్ల నుండి 2025 అక్టోబర్ చివరి నాటికి 1184.62 మిలియన్లకు పెరిగింది. తద్వారా నెలవారీ వృద్ధి రేటు 0.19 శాతంగా నమోదైంది. 2025 అక్టోబర్‌లో వైర్‌లైన్ మార్కెట్‌లో రిలయన్స్ జియో 41.36 శాతం, భారతీ ఎయిర్‌టెల్ 33.59 శాతం, వొడాఫోన్ ఐడియా 17.13 శాతం వాటాను కలిగి ఉన్నాయి. రెండు పిఎస్యూ యాక్సెస్ సర్వీస్ ప్రొవైడర్లు అయిన బీఎస్ఎన్ఎల్,ఎంటీఎన్ఎల్ మార్కెట్ వాటా కేవలం 7.92 శాతం మాత్రమే.

## మల్టీ-లెవల్ స్మార్ట్ పార్కింగ్ ప్రత్యేకతలు..

హైదరాబాద్, డిసెంబర్ 1, హైదరాబాద్ నగరంలో పార్కింగ్ కష్టాలకు చెక్ పడనుంది. కేబీఆర్ పార్క్ వద్ద అత్యాధునిక ఆటోమేటెడ్ స్మార్ట్ మల్టీ-లెవల్ కార్ పార్కింగ్ అందుబాటులోకి వచ్చింది. దీనితో పాటు నగరంలోని రద్దీ ప్రాంతాల్లో మరిన్ని స్మార్ట్ పార్కింగ్ వ్యవస్థలు రానున్నాయి. ఈ కొత్త విధానం ట్రాఫిక్ సమస్యలను తగ్గించి, పాదచారులకు కూడా ఎంతో మేలు చేస్తుందని మేయర్ తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రాజెక్టులతో నగరాన్ని తీర్చిదిద్దేందుకు జీహెచ్ఎంసీ సిద్ధమైంది.హైదరాబాద్ నగర వాహనదారులకు గుడ్‌న్యూస్. ముఖ్యంగా రద్దీ ప్రాంతాల్లో పార్కింగ్ సమస్యతో ఇబ్బంది పడుతున్న వారికి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ శుభవార్త అందించింది. త్వరలోనే ట్రాఫిక్ కష్టాలు తీరిపోనున్నాయి. నగరంలో అత్యంత రద్దీగా ఉండే ప్రాంతాల్లో ఒకటైన కేబీఆర్ పార్క్ వద్ద జీహెచ్ఎంసీ అత్యాధునిక ఆటోమేటెడ్ స్మార్ట్ మల్టీ-లెవల్ కార్ పార్కింగ్ సదుపాయాన్ని ఏర్పాటు చేసింది. మేయర్ గద్వాల్ విజయలక్ష్మి శనివారం ఈ పార్కింగ్ కాంప్లెక్స్‌ను ప్రారంభించారు. అనంతరం మాట్లాడిన ఆమె.. ఇలాంటి ఆటోమేటెడ్ స్మార్ట్ రోటరీ కార్ పార్కింగ్ వ్యవస్థలను నగరంలోని ప్రధాన పర్యాటక ప్రాంతాలు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, ఇతర అధిక ట్రాఫిక్ జోన్‌లలో పీపీపీ (ప్రైవేట్ పబ్లిక్ పార్టనర్‌షిప్) నమూనా కింద త్వరలో అభివృద్ధి చేయనున్నట్లు ప్రకటించారు.ఈ కొత్త కాంపాక్ట్, వర్టికల్ పార్కింగ్ వ్యవస్థ ద్వారా ట్రాఫిక్ కష్టాలు తీరిపోతాయన్నారు. ఈ వ్యవస్థలు కనీస స్థలంలో గరిష్ఠంగా వాహనాలను నిలిపే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయన్నారు. ఇది వాహన యజమానులతో పాటు పాదచారులకు కూడా ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందని తెలిపారు. ఈ వ్యవస్థలు రద్దీగా ఉండే ప్రాంతాలలో పార్కింగ్ సవాళ్లను తగ్గించి.. ట్రాఫిక్ రద్దీని కూడా సులభతరం చేయడంలో సహాయపడతాయని మేయర్ విజయలక్ష్మి వెల్లడించారు. కేబీఆర్ పార్క్ చుట్టూ ఉన్న కమర్షియల్ జోన్లలో అక్రమ పార్కింగ్ సమస్యను ఇది గణనీయంగా తగ్గిస్తుందని తెలిపారు.

మల్టీ-లెవల్ స్మార్ట్ పార్కింగ్ ప్రత్యేకతలు..

కేబీఆర్ పార్క్ వద్ద ఏర్పాటు చేసిన ఈ మల్టీ-లెవల్ స్మార్ట్ పార్కింగ్ కాంప్లెక్స్‌లో 72 కార్లు, ద్విచక్ర వాహనాల కోసం ప్రత్యేక పార్కింగ్ స్థలం ఏర్పాటు చేశారు.

ఖీఈఎఆ (రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్) టెక్నాలజీతో కూడిన ఎంట్రీ, ఎగ్జిట్ వ్యవస్థ ఉంటుంది.

లోడ్-బ్యాలెన్స్ సెన్సార్లు, ఆటోమేటిక్ లాకింగ్ సిస్టమ్స్ ఏర్పాటు చేశారు.

నిరంతర సీసీటీవీ పర్యవేక్షణ, ఎమర్జెన్సీ రెస్పాన్స్ వ్యవస్థలు ఉన్నాయి.

ఈ పార్కింగ్ సదుపాయం ఉదయం 5 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు అందుబాటులో ఉంటుంది.జీహెచ్ఎంసీ అధికారులు మాట్లాడుతూ.. ఈ కాంప్లెక్స్ ద్వారా చట్టవిరుద్ధంగా రోడ్డు పక్కన వాహనాల పార్కింగ్‌ను తగ్గించి, పాదచారుల వినియోగం కోసం ఫుట్‌పాత్‌లను తిరిగి వినియోగంలోకి తీసుకురావొచ్చునని తెలిపారు. కేబీఆర్ పార్క్, దానిని ఆనుకుని ఉన్న వాణిజ్య ప్రాంతాల చుట్టూ ట్రాఫిక్ కదలిక మరింత సులభతరం అవుతుందని అధికారులు ధీమా వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఈ తరహా ప్రాజెక్టుల ద్వారా హైదరాబాద్ నగరంలో పార్కింగ్ స్థల వినియోగాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహించాలని జీహెచ్ఎంసీ లక్ష్యంగా పెట్టుకుంది.

## కరీంనగర్ లో లవర్ తో నామినేషన్...

కరీంనగర్, డిసెంబర్ 1, తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికల వేళ పల్లెల్లో సందడి వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో ఆసక్తికర సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. తాజాగా సంగారెడ్డి జిల్లాలోని తాళ్లపల్లి గ్రామానికి చెందిన ఓ యువకుడు.. ప్రియురాలితో సర్పంచ్ పదవికి నామినేషన్ వేయించాడు. దీంతో తమ కుమార్తె కనిపించడం లేదంటూ యువతి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇక తమకు రక్షణ కల్పించాలని సదరు యువతి, యువకుడు కూడా పోలీసులను ఆశ్రయించడం గమనార్హం. అంతకుముందు కరీంనగర్‌లో సర్పంచ్ అవ్వాలనే కోరికతో తొందరపడి పెళ్లి చేసుకున్న ఓ వ్యక్తి ప్లాన్ రివర్స్ అయిన సంగతి తెలిసిందే.గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది. నామినేషన్ల పర్వం జోరుగా సాగుతోంది. మొదటి విడతలో రాష్ట్రవ్యాప్తంగా సర్పంచ్ పదవి కోసం 25,654 నామినేషన్లు, వార్డు స్థానాలకు 82,276 నామినేషన్లు దాఖలయ్యాయి. నామినేషన్ల ప్రక్రియ వేళ ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. సంగారెడ్డి జిల్లా తాళ్లపల్లి గ్రామానికి చెందిన చంద్రశేఖర్ గౌడ్ అనే యువకుడు.. తన ప్రియురాలు శ్రీజతో సర్పంచ్ పదవికి నామినేషన్ వేయించాడు. ఈ గ్రామంలో ఎస్సీకి సర్పంచ్ స్థానం రిజర్వ్ అయింది. దీంతో పెళ్లి చేసుకోకుండానే ప్రేయసితో నామినేషన్ వేయించాడు. ఈ ఘటన సర్వత్రా చర్చనీయాంశమైంది.ప్రస్తుతం ఆ యువతి బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్నట్లు తెలుస్తోంది. తల్లిదండ్రులకు చెప్పకుండా సదరు యువతి.. ప్రియుడితో కలిసి నామినేషన్ వేసింది. ఈ విషయం తెలుసుకున్న ఆ యువతి తల్లిదండ్రులు.. తమ కూమార్తె కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. మరోవైపు తమకు రక్షణ కల్పించాలంటూ యువతి, యువకుడు కూడా పోలీసులను ఆశ్రయించారు. తన ఇష్టంతోనే చంద్రశేఖర్ వద్దకు వచ్చానని యువతి చెప్పింది. తనను ఎవరూ బలవతం చేయలేదని తెలిపింది. అనంతరం తనను గెలిపించాల్సిందా గ్రామంలో ప్రచారం చేసింది.ఇలాంటి ఘటనే కరీనంగర్ జిల్లాలో జరిగింది. గంగాధర మండలం నాగిరెడ్డిపూర్ గ్రామానికి చెందిన ముచ్చె శంకర్ అనే వ్యక్తికి సర్పంచ్ కావాలనే చిరకాల కోరిక ఉంది. ఎన్నికల కోసం ఎప్పటినుంచో సన్నద్ధమవుతున్నాడు. ఇంకా పెళ్లి కాలేదు. పెళ్లి చేసుకుని తన భార్యను సర్పంచ్ కుర్చీలో కూర్చోబెట్టి చక్రం తిప్పుదామనుకున్నాడు. అయితే తాను అనుకున్న సమయం కంటే ముందే ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో హడావిడిగా నల్గొండకు చెందిన ఓ యువతిని పెళ్లి చేసుకున్నాడు. అనంతరం భార్యను ఓటర్ జాబితాలో చేర్చడానికి దరఖాస్తు చేసుకున్నాడు

## వంతెన గోడను ఢీకొన్న ఆర్టీసీ బస్సు

## ప్రయాణికులు సురక్షితం



విజయవాడ ఆటోనగర్ బస్ డిపోకు చెందిన ఆర్టీసీ లగ్జరీ బస్సు కు తృటిలో ప్రమాదం తప్పింది. ఏపీ 16 జెడ్ 0 6 11 నెంబర్ గల ఆర్టీసీ లగ్జరీ బస్సు రాజమండ్రి వైపు నుండి ఏలూరు వస్తుంది. ఏలూరు జూట్ మిల్ వంతెన వద్ద అదుపుతప్పి వంతెన గోడను అర్ధరాత్రి రెండు గంటల సమయంలో ఢీ కొట్టింది. ఆ సమయంలో బస్సులో దాదాపు 15 మంది ప్రయాణికులున్నారు. ఎవరికి ఎటువంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు

# ఎవరికి ఎర్త్... ఎవరికి బెర్త్...

# కేబినెట్ లో మార్పులు

హైదరాబాద్, డిసెంబర్ 1,తెలంగాణలో కాంగ్రెస్ పగ్గాలు చేపట్టి రెండేళ్లు కావస్తోంది. కానీ పూర్తి స్థాయి క్యాబినెట్ మాత్రం కొలువు తీరలేదు. అయితే, మంత్రివర్గ పూర్తి స్థాయి విస్తరణ దిశగా కాంగ్రెస్ సర్కార్ అడుగులు వేస్తోంది. డిసెంబర్ తొలి వారంలోనే మరో రెండు మంత్రి పదవులను భర్తీ చేయడంతో పాటు, ప్రస్తుత మంత్రుల్లో కొందరికి ఉద్వాసన పలికి, మరికొందరికి అమాత్యుల పట్టం కట్టవచ్చని హస్తం ముఖ్య నేతలు చెబుతున్నారు. అయితే, అమాత్యులుగా ఎవరు 'ఇన్', ఎవరు 'ఔట్' అన్న ఉత్కంఠ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో నెలకొంది. మంత్రుల శాఖల్లోనూ మార్పు ఉంటుందన్న చర్చ కాంగ్రెస్ వర్గాల్లో విస్తృతంగా సాగుతోంది.జూబ్లీ హిల్స్ ఉపఎన్నిక సందర్భంలో కాంగ్రెస్ హైకమాండ్ మైనార్టీ కోటాలో మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌కు మంత్రి పదవి కట్టబెట్టింది. గత కొన్నాళ్లుగా మైనార్టీ వర్గానికి మంత్రి పదవి దక్కలేదన్న చర్చకు అజారుద్దీన్ ద్వారా ఫుల్ స్టాప్ పెట్టింది. దీంతో ప్రస్తుతం తెలంగాణ మంత్రుల సంఖ్య 16కు చేరింది. చట్ట ప్రకారం 18 మంది మంత్రులుగా పదవీ స్వీకారం చేయాల్సి ఉంది. మరో రెండు బెర్తులు ఖాళీగా ఉన్నాయి. మిగిలి ఉన్న ఈ రెండు స్థానాలను భర్తీ చేయడం ద్వారా అన్ని వర్గాలను, ప్రాంతాలను సంతృప్తి పరచాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. సామాజిక న్యాయ సూత్రాన్ని అనుసరించి ఈ రెండు బెర్తులను ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ లేదా బీసీ వర్గాలలోని కీలకమైన ఉపవర్గాలకు కేటాయించే అవకాశం ఉందని కాంగ్రెస్ ముఖ్య నేతలు చెబుతున్నారు. అయితే, ఈ బెర్తులు దక్కించుకోవడానికి సీనియర్ నేతలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు.పీసీసీ చీఫ్ బి. మహేష్ కుమార్ గౌడ్, ఆది శ్రీనివాస్, విజయశాంతి వంటి కీలక నేతల పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. వీరిలో ఒక మహిళకు అవకాశం ఇవ్వాలనే అంశాన్ని కూడా అధిష్ఠానం పరిశీలిస్తోందని గాంధీ భవన్ వర్గాలు చెబుతున్నాయి. ఈ విస్తరణ కేవలం రాజకీయంగానే కాకుండా, రాష్ట్ర పరిపాలనను మరింత చురుకుగా మార్చడానికి అనుభవం ఉన్నవారిని ఎంచుకోవడంపై కూడా దృష్టి సారించినట్లు తెలుస్తోంది.మంత్రివర్గంలో ఖాళీగా ఉన్న రెండు స్థానాల భర్తీయే కాకుండా, కొందరు మంత్రుల శాఖలను మార్చే అవకాశం ఉందన్న చర్చ ప్రస్తుతం హాట్ హాట్‌గా సాగుతోంది. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంత్రుల పని తీరుపై సీఎం రేవంత్ రెడ్డితో పాటు హైకమాండ్ సమీక్ష చేసినట్లు సమాచారం. ఆశించిన స్థాయిలో పని తీరు కనపర్చని మంత్రులకు ఉద్వాసన పలుకుతారన్న చర్చ సాగుతోంది. మరో మూడేళ్ల పాటు పాలనను పరుగులెత్తించాలన్న ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని, అందుకు అనుగుణంగా మంత్రులుగా సమర్థులైన వారికి అవకాశం ఇవ్వాలన్న యోచనలో ఉన్నట్లు చెబుతున్నారుశాఖల మార్పులు కూడా ఉంటాయన్నది హస్తం నేతల మాట. ఇప్పటికే విద్య, మున్సిపల్, హోం వంటి ముఖ్యమైన శాఖలు సీఎం చెంతనే ఉన్నాయి. ప్రస్తుత మంత్రివర్గంలో ఉన్న వారి శాఖలను మార్చే అవకాశం లేకపోలేదన్న చర్చ నడుస్తోంది. మంత్రి శ్రీధర్ బాబుకు హోం మంత్రిగా అవకాశం ఇవ్వవచ్చన్న ప్రచారం కాంగ్రెస్ వర్గాల్లో సాగుతోంది.

ఎవరిపై వేటు? ఎవరికి అవకాశం?

అయితే, ప్రస్తుతం ఎవరికి అవకాశం ఇస్తారు, ఎవరికి క్యాబినెట్ నుంచి ఉద్వాసన చెబుతారన్న దానిపై పూర్తి స్పష్టత లేకున్నా, పార్టీలో మాత్రం కొందరి పేర్లు చక్కర్లు కొడుతున్నాయి. సీఎం రేవంత్ రెడ్డిపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన కొండా సురేఖను తప్పించి, ఆమె స్థానంలో బీసీ మహిళ కోటాలో విజయశాంతికి అవకాశం కల్పిస్తారన్న ప్రచారం సాగుతోంది. ప్రస్తుత పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌ను మంత్రివర్గంలోకి తీసుకుంటారని తెలుస్తోంది. తద్వారా తన సన్నిహితుడికి అవకాశం కల్పించడమే కాకుండా, బీసీలకు ప్రాముఖ్యత ఇచ్చినట్లుంటుందన్న చర్చ సాగుతోంది. ఇక సీఎంతో నేరుగా తలపడిన మంత్రి జూపల్లి కృష్ణారావుకు ఉద్వాసన తప్పదన్న చర్చ కాంగ్రెస్ పార్టీలో సాగుతోంది. ఆయన స్థానంలో మరో బలమైన సామాజిక వర్గం నుంచి అవకాశం ఇస్తారని చెబుతున్నారు. మల్ రెడ్డి రంగారెడ్డికి అవకాశం ఉందన్న ప్రచారం ఉంది.ఇక కోమటి రెడ్డి వెంకటరెడ్డిని తొలగించి ఆయన స్థానంలో కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డికి అవకాశం ఇవ్వవచ్చన్న చర్చ నడుస్తోంది. గత కొంత కాలంగా రాజగోపాల్ రెడ్డి పార్టీపై అసంతృప్తి వెళ్లగక్కుతున్న విషయం తెలిసిందే. తనకు మంత్రి పదవి ఇస్తామని పార్టీ పెద్దలు హామీ ఇచ్చారని, మాట నిలబెట్టుకోలేదని విమర్శలు చేస్తున్నారు. ఈ టైంలో 'కుటుంబానికి ఒకే పదవి' అన్న పార్టీ లైన్ ప్రకారం కోమటి రెడ్డి వెంకటరెడ్డిని తొలగించి, ఆయన సోదరుడు రాజ్ గోపాల్ రెడ్డికి అవకాశం దక్కవచ్చని తెలుస్తోంది. తద్వారా ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామన్న పేరు వస్తుందన్న ఆలోచనలో హై కమాండ్ ఉన్నట్లు సమాచారం.మంత్రి విస్తరణ లేదా పునర్వ్యవస్థీకరణ ఈ డిసెంబర్ మొదటి వారం లేదా జనవరిలో పూర్తిస్థాయి కేబినెట్ కొలువుదీరే అవకాశం ఉంది. ఈ నిర్ణయాలు కాంగ్రెస్ ప్రభుత్వం భవిష్యత్తు రాజకీయ వ్యూహానికి, పరిపాలనా సామర్థ్యానికి ప్రతీకగా నిలవనున్నట్లు హస్తం నేతలు చెబుతున్నారు.

# భారం కానున్న విలీనం

హైదరాబాద్, డిసెంబర్ 1, తెలంగాణ ప్రభుత్వం ఇటీవల చాలా కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ అభివృద్ధిపై దృష్టి పెట్టిన రేవంత్ సర్కార్.. తాజాగా నవంబర్ 25న నిర్వహించిన కేబినెట్ సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ సమీపంలోని మున్సిపాలిటీలు, గ్రామాలను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని నిర్ణయించింది. అయితే దీనిపై ప్రజలలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మెజారిటీ సానుకూలంగా ఉన్నా, ఆస్తి పన్ను పెరుగుదల, నిధి ఉపయోగం గురించి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

మణికొండ, నార్సింగి వంటి ప్రాంతాలు ఆస్తి పన్నుల ద్వారా బలమైన ఆదాయం సంపాదిస్తున్నాయి, అయితే జవహర్‌నగర్, జల్పల్లి, తుక్కుగూడలో ఆర్థిక సమస్యలు ఉన్నాయి. విలీనం తర్వాత మొత్తం నిధులను ఎలా పంపిణీ చేస్తారో అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం స్థానిక అవసరాలకు ముందుతీసుకునేలా హామీ ఇవ్వాలని కోరుకుంటున్నారు.నగరానికి సమీపంలో ఉన్న వందల గ్రామాలను చేర్చినా, వాటి గ్రామీణ లక్షణాలను గుర్తించి అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలి. ప్రాంతాలవారీగా జనసాంద్రత భిన్నంగా ఉండడంతో మణికొండ, నార్సింగి వంటి దట్ట ప్రాంతాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. పెద్దఅంబర్‌పేట్, ఘట్కేసర్ ప్రాంతాల్లో తక్కువ జనాభాకు సరిపడా వనరులు కేటాయించాలని నిపుణులు సూచిస్తున్నారు.ఇక జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజన రాజకీయ, సామాజిక ఘర్షణలకు దారితీయవచ్చు. ఇవి సమర్థవంతంగా పరిష్కరించకపోతే విలీన ప్రక్రియ సమస్యలకు దారితీస్తుంది. సమతుల్య పరిపాలన కోసం అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలి.ప్రజలు ప్రయోజనాలను ఆశిస్తూ, స్థానిక అవసరాలకు ప్రాధాన్యత ఇచ్చేలా పారదర్శకత కావాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం ఈ అంశాలను పరిగణనలోకి తీసుకుని సమగ్ర ప్రణాళిక అమలు చేస్తే బృహత్తర అభివృద్ధి సాధ్యమవుతుంది.

మరి వాటి సంగతేంటీ

ఒకప్పుడు హైదరాబాద్ ఒక స్థాయి వరకు ఉండేది. ఎప్పుడైతే ఔటర్ రింగ్ రోడ్డు అనేది అందుబాటులోకి వచ్చిందో.. అప్పుడే హైదరాబాదు రూపు రేఖలు మారిపోయాయి. కొత్త హైదరాబాద్ పుట్టుకొచ్చింది. శివారు ప్రాంతాలు విపరీతంగా అభివృద్ధి చెందడంతో హైదరాబాద్ నగరం మహానగరంగా విస్తరించింది.

అప్పట్లో ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని పలు ప్రాంతాలను మునిసిపాలిటీలుగా రూపొందించారు. అయితే ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ను మరింతగా విస్తరించే కార్యక్రమానికి రూపకల్పన చేసిందిహైదరాబాద్ నగర పరిధిలో ఉన్న పురపాలకాలను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సంస్థలో కలిపేసింది.. ప్రభుత్వ నిర్ణయంతో ఇన్ని రోజులపాటు పురపాలకాల పరిధిలో ఉన్న ప్రజలలో ఇప్పుడు సరికొత్త చర్చ మొదలైంది. వారికి లభించే ప్రయోజనాలు, ఎదురయ్యే నష్టాల గురించి చర్చించుకుంటున్నారు.హైదరాబాద్ పరిధిలో పురపాలకాలను విలీనం చేసిన క్రమంలో ఆస్తి పన్ను పెరుగుతుందా? చెల్లించే పనులు ఇతర ప్రాంతాలలో ఖర్చు చేస్తారా? అభివృద్ధి అనేది స్థిరంగా సాగుతుందా? అనే ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తం అవుతున్నాయి. ఉదాహరణకు ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో ఉన్న మణికొండ, నార్సింగి నగరపాలక సంస్థలకు ఆస్తి పన్ను విపరీతంగా వస్తుంది. తుక్కుగూడ, జల్ పల్లి, జవహర్ నగర్ ప్రాంతాలు సరైన ఆదాయం లేకుండా ఇబ్బంది పడుతున్నాయి. వీటన్నిటిని హైదరాబాదులో కలిపితే నిధులు ఎలా ఖర్చు చేస్తారు? అనే ప్రశ్న ప్రజల్లో వ్యక్తం అవుతుంది.హైదరాబాద్ నగరానికి దగ్గరగా ఉన్న గ్రామాలు ఇకపై గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం అవుతాయి.. వాటిని నగర అభివృద్ధిలో భాగస్వామ్యం ఎలా చేస్తారు? ఒకవేళ చేస్తే ఏం పద్ధతి పాటిస్తారు? అనే విషయంపై స్పష్టత రావాల్సి ఉంది. గ్రామీణ వాతావరణం పట్టణ వాతావరణంతో పోల్చి చూస్తే భిన్నంగా ఉంటుంది. అలాంటప్పుడు విలీన గ్రామాలలో అభివృద్ధికి ప్రత్యేకమైన ప్రణాళిక ఉండాలి.హైదరాబాద్ నగరం అతి పెద్దది అయినప్పటికీ.. ప్రాంతాల ఆధారంగా జనసాంద్రత ఉంటుంది.

ఉదాహరణకు పెద్ద అంబర్పేట్, తుక్కుగూడ, ఘట్కేసర్ ప్రాంతంలో జనసాంద్రత తక్కువగా ఉంటుంది. నార్సింగి, మణికొండ ప్రాంతాలలో జనసాంద్రత ఎక్కువగా ఉంటుంది. ఇలాంటి అప్పుడు ఈ ప్రాంతాలలో అభివృద్ధి పనులు చేస్తున్నప్పుడు అధికారులు జనాభాను, ఇతర విషయాలను లెక్కలోకి తీసుకోవాల్సి ఉంటుంది.పునర్విభజన గతంలోనే అనేక అలజడులను సృష్టించింది. త్వరలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు జరగబోతున్న నేపథ్యంలో కచ్చితంగా డివిజన్ల పునర్విభజన చేయాల్సి ఉంటుంది. అలాంటప్పుడు అధికారులు ఎలాంటి విధానాన్ని పాటిస్తారు.. వివాదాలు లేకుండా ఎలా పరిష్కరిస్తారు.. అనేక ప్రశ్నలకు సమాధానం లభించాల్సి ఉంది. మహా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆలోచన గొప్పగానే ఉన్నప్పటికీ.. దాని ఆచరణ సాధ్యమైతేనే ఆ నిర్ణయానికి సార్థకత లభిస్తుందని ప్రజలు పేర్కొంటున్నారు.

## వైన్ షాపు కు వ్యతిరేకంగా స్థానికులు అందోళన

సికింద్రాబాద్ తిరుమలగిరి పరిధిలో నూతన వైన్ షాప్ ఏర్పాటు చెయ్యొద్దంటూ గ్రామస్తులు ఆందోళన కు దిగారు.రాస్తారోకో చేయడంతో కిలోమీటర్ మేర ట్రాఫిక్ అంతరాయం కలిగింది. స్థానిక మాజీ బీఆర్ఎస్ బ కార్పొరేటర్ స్తలం కావడం తో కార్పొరేటర్ దిగి రావాలంటూ గ్రామస్తులు డిమాండ్ చేసారు. వైన్ షాప్ పెట్టొద్దంటూ నినాదాలు చేస్తూ ధర్నా కైన సిద్ధం అంటూ ప్రభుత్వం తక్షణమైన చర్యలు తీసుకోవాలని ఆందోళన చేసారు.

## లాడ్జిలో యువకుడి ఆత్మహత్య

హైదరాబాద్ ఎస్సార్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో విషాదం చోటు చేసుకుంది. శ్రీకృష్ణ లాడ్జిలో ఫ్యాన్ కు ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఆత్మహత్య చేసుకున్న యువకుడు మహబూబ్నగర్ జిల్లా, ఆత్మకూర్ మండలం, మస్తీపూర్ కు చెందిన రాజశేఖర్ (26) పోలీసులు గుర్తించారు. ఘటనాస్థలికి చేరుకున్న క్లూస్ టీం సిబ్బంది వివరాలు సేకరిస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు.

# పవన్ కు దొరకని సపోర్ట్...



హైదరాబాద్, డిసెంబర్ 1, రాజకీయాలు అన్నాక విమర్శలు ఉంటాయి. ప్రతి విమర్శలు సైతం ఉంటాయి. అయితే ఆ విమర్శలు హుందాగా ఉండాలే కానీ? వ్యక్తిత్వ హననానికి దిగేలా ఉండకూడదు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పైఇప్పుడు తెలంగాణ నేతలు అలానే మాట్లాడుతున్నారు. బిఆర్ఎస్ కు చెందిన జగదీశ్వర్ రెడ్డి అయితే శృతిమించి విమర్శలు చేశారు. పవన్ కళ్యాణ్ కు బుర్ర లేదంటూ మాట్లాడారు. కోనసీమకు తెలంగాణ దిష్టి తగిలిందని పవన్ వ్యాఖ్యానించడం తప్పు అయ్యింది వారి దృష్టిలో. మొన్న మధ్యన పవన్ రాజోలు పర్యటనకు వెళ్లిన సంగతి తెలిసిందే. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఉప్పునీటితో కొబ్బరి పంట నాశనం అవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తూ పవన్ దృష్టికి రైతులకు తీసుకెళ్లారు. తెలుగు రాష్ట్రాల్లో కోనసీమ అందమైన ప్రాంతమని.. అటువంటిది తెలంగాణలో లేకపోవడం అక్కడి ప్రజలు బాధపడుతుంటారని.. వారి దిష్టి తగిలిందేమోనని పవన్ వ్యాఖ్యానించారు. కేవలం సానుకూల దృక్పథంతో చేసిన ఈ వ్యాఖ్య పై తెలంగాణ నేతలు విమర్శల పర్వానికి దిగుతున్నారు.అయితే ఇప్పుడు తెలంగాణనుంచి పవన్ కళ్యాణ్ పై ఒత్తిడి పెరుగుతోంది అక్కడి నేతల నుంచి. తెలంగాణ విషయంలో తప్పుడు వ్యాఖ్యలు చేసినందుకు పవన్ క్షమాపణలు చెప్పాలన్నది వారి డిమాండ్. అలా అయితే కెసిఆర్ వందలసార్లు క్షమాపణ చెప్పాలి ఏపీ ప్రజలకు. ఆయన ఏపీ నేతలను దూషించారు.. ఏపీ ప్రజలను చాలా చులకన చేసి మాట్లాడారు. కేటీఆర్ కూడా తక్కువ తినలేదు. చాలాసార్లు ఆయన ఏపీతోపాటు ఏపీ ప్రజలపై కూడా విమర్శలు చేశారు. చంద్రబాబు అరెస్ట్ సమయంలో హైదరాబాద్లో ఆందోళనలు అవసరం లేదని కూడా తేల్చి చెప్పారు. మరి హరీష్ రావు గురించి చెప్పనవసరం లేదు. ఆంధ్ర నేతలతో పాటు ప్రజలను తిడితేనే సెంటిమెంట్ పండుతుందని భావించిన ఆ ముగ్గురు నేతలతో పాటు ఆ పార్టీ నేతలు ఏపీని ఎంతలా తూలనాడారో తెలియనిది కాదు. ఈ లెక్కన వారు ఎన్నిసార్లు క్షమాపణ చెప్పాలి?తెలంగాణతో పోల్చుకుంటే ఏపీలో ఆ పరిస్థితి లేదు. ప్రత్యేక రాష్ట్ర సెంటిమెంట్ రగిలిస్తేనే తమకు మనుగడ అని అక్కడ రాజకీయ పార్టీల నేతలు గుర్తించారు. కానీ ఏపీ రాష్ట్రానికి చెందిన ఒక డిప్యూటీ సీఎం పైనే తెలంగాణ నేతలు విమర్శలు చేస్తుంటే.. ఏపీ నుంచి ఒక్కరంటే ఒక్క నే త కూడా ఖండించడం లేదు. పవన్ కళ్యాణ్ పై బిఆర్ఎస్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నేతలు కూడా విమర్శలు చేస్తున్నారు. ఆ రెండు పార్టీలు అక్కడ రాజకీయ ప్రత్యర్థులు. అయినా సరే పవన్ కళ్యాణ్ పై విమర్శలు చేసేందుకు పోటీ పడుతున్నాయి. కానీ ఏపీ నుంచి మాత్రం ఆ విమర్శలకు కౌంటర్ లేకుండా పోతోంది. ఇది అత్యంత బాధాకరం కూడా.

## దోషులను శిక్షించకుంటే రాష్ట్రవ్యాప్త ఆందోళనలు

పెద్దపల్లి నల్గొండ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల వేళ చోటుచేసుకున్న అమానవీయ సంఘటన యావత్ జిల్లాలో కలకలం సృష్టించింది. సర్పంచ్ పదవికి నామినేషన్ వేసేందుకు సిద్ధమైన బీసీ వర్గానికి చెందిన అభ్యర్థి భర్తను కిడ్నాప్ చేసి, అత్యంత దారుణంగా చిత్రహింసలకు గురిచేయడంపై బీసీ సంఘం నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దారుణాన్ని ఖండిస్తూ పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు కాసిపేట ఉదయ్,నాయకులు గుండవేన స్వామి,ప్రగతి మత్స్య కార్మిక సేవాసమతి వ్యవస్థాపక అధ్యక్షులు ఉస్తెం శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ నల్గొండ జిల్లా తిప్పర్తి మండలం, ఎల్లమ్మగూడెంకు చెందిన యాదవ సామాజిక వర్గానికి చెందిన యాదగిరి భార్య నాగలక్ష్మి సర్పంచ్ పదవికి నామినేషన్ దాఖలు చేయబోతుండగా,ఆమె భర్త యాదగిరిని కొందరు వ్యక్తులు అపహరించారని ఆవేదన వ్యక్తం చేశారు.కిడ్నాప్ చేసిన దుండగులు యాదగిరిని పలు చోట్లకు తరలించి, నామినేషన్ పత్రాన్ని ఉపసంహరించుకోవా లని బెదిరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ క్రమంలో యాదగిరికి మూత్రం తాగించే విధంగా అత్యంత అమానుషం గా, నమ్మశక్యం కాని రీతిలో చిత్రహింసలకు గురిచేశారని, ఈ ఘటన బీసీ వర్గంపై జరుగుతున్న ఉద్దేశపూర్వక దాడిగా వారు తీవ్రంగా ఖండించారు. ఈ దాడి వెనుక రాజకీయ శక్తులు ఉన్నాయని స్పష్టం చేశారు.అధికార పార్టీకి చెందిన మంత్రి కోమటి రెడ్డి అనుచరగణమే ఈ అఘాయి త్యానికి పాల్పడ్డారని వారు బహిరంగంగా ఆరోపించారు. బీసీలను రాజ్యాధికారం నుంచి దూరం చేయాలనే ఏకైక దురుద్దేశంతోనే,వారి గొంతు నొక్కేందుకు అగ్రవర్ణాలు ఉద్దేశపూర్వకంగా ఈ కిడ్నాప్, చిత్రహింసలకు పాల్పడ్డాయని వారి పేర్కొన్నారు.తమకు వ్యతిరేకంగా నామినేషన్ వేయకుండా బెదిరించడానికే ఈ దారుణానికి ఒడిగట్టారని ఆరోపించారు.బీసీ వర్గంపై జరుగుతున్న ఈ తరహా దాడులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. నింది తులను తక్షణమే అరెస్ట్ చేసి,చట్టపరంగా అత్యంత కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనతో బీసీ సమాజం భయపడకూడదు.రాజ్యాధికారం కోసం మనం కలిసి పోరాడాలని,యావత్ బీసీ సమాజం ఏకమై ఈ అన్యాయంపై గళం విప్పాలని వారు పిలుపునిచ్చారు.

ఈ ఘటనను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోకపోతే, రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని బీసీ నేతలు హెచ్చరించారు. ఈ సమావేశంలో,టీఆర్పీ సోషల్ మీడియా జిల్లా అధ్యక్షుడు అడ్లూరి గంగారం,బొప్పు జాషువా తదితరులు పాల్గొన్నారు

## కూటమి ప్రభుత్వం పింఛన్ల కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోంది: స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు



నర్సీపట్నం (అమలాపురం):అనకాపల్లి జిల్లా, నర్సీపట్నం మండలం, అమలాపురం గ్రామంలో సోమవారం నాడు ఏపీ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పర్యటించారు. నెలవారీ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆయన గ్రామంలోని లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటూ పింఛన్ సొమ్మును అందజేశారు.?ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తోందని అన్నారు. ముఖ్యంగా సామాజిక పింఛన్ల పంపిణీని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా, ప్రతి నెలా ఒకటవ తేదీనే సూర్యోదయానికి ముందే అవ్వాతాతలు, వితంతువులు, దివ్యాంగుల గడప వద్దకే వెళ్లి పింఛన్లు అందిస్తున్నామని గుర్తు చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.?స్పీకర్ స్వయంగా ఇంటింటికీ వచ్చి పింఛన్ అందించడం పట్ల గ్రామస్తులు, వృద్ధులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా 5వేల ప్రాంతాల్లో సామూహిక మన్ కీ బాత్ వీక్షణ...

### ఎపి బిజెపి చీఫ్ పివిఎన్ మాధవ్

విజయవాడ... రాష్ట్ర వ్యాప్తంగా అయిదువేల ప్రాంతాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రాంతాల్లో సామూహిక మన్ కీ బాత్ వీక్షణ కార్యక్రమాలు కొనసాగాయి.పోలింగ్ బూత్ స్థాయి,మండల స్థాయి లో క్షేత్ర స్థాయి బిజేపి శ్రేణులు మన్ కీ బాత్ వీక్షణ చేశారు డా" బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా తాప్పేశ్వరంలో వేదిక ఫంక్షన్ హల్ లో "మాన్ కీ భాత్" కార్యక్రమనీలో ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి ప్రసంగాన్ని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ గారితో కలసి విక్షిస్తున్న అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.ఈసందర్భంగా ఎపి బిజెపి చీఫ్ పివిఎన్ మాధవ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన్ కీ బాత్ ద్వారా దేశ వ్యాప్తంగా గ్రామీణుల ప్రతిభను దేశవ్యాప్తం చేసిన విషయాన్ని వివరించారు.తాజా మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధాని మోడీ యువతపై ప్రశంసలు కురిపించారు. యువత పట్టుదల దేశానికి అతిపెద్ద శక్తి అని అన్నారు. నవంబర్ నెలలో జరిగిన పలు స్ఫూర్తిమంతమైన ఘటనల గురించి కూడా ప్రధాని పంచుకున్న విషయాన్ని మాధవ్ ఈ సందర్భంగా ఉటంకించారుఅంగారక గ్రహంలో ఎదురయ్యే పరిస్థితుల్లో పనిచేయగలిగే డ్రోన్స్ కోసం ఇస్రో ఈ కాంపిటీషన్‌ను నిర్వహించింది. ఈ సందర్భంగా ఒక టీమ్‌కు పలుమార్లు ఎదురుదెబ్బలు తగిలినా లెక్కచేయక పట్టుదలగా ప్రయత్నించిందని ప్రధాని మోదీ ఈ మన్ కీ బాత్ లో ప్రస్తావనకు తీసుకుని రావడం యువత లో శాస్త్రసాంకేతిక పరిజ్ఞానం పై మక్కువ పెంచుతుంది అని మాధవ వివరించారు . క్రీడా రంగం, వ్యవసాయ, రంగం గురించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రస్తావించి న విషయాన్ని గుర్తు చేశారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన్ కీ బాత్ కార్యక్రమం ప్రతి పౌరుడు వీక్షించాల్సిన భాధ్యత ఉందన్నారు

## హైదరాబాద్ లో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఏర్పాటయింది ఈ రోజే

**-2025లో సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంగా పేరు మార్చిన తెలంగాణ ప్రభుత్వం**

**-2025లో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం రాజమహేంద్రవరంలో ఏర్పాటు చేసిన ఏపీ ప్రభుత్వం**

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయము భారతదేశంలోని భాష ప్రాతిపదిక మీద స్థాపించబడిన విశ్వవిద్యాలయం. ఇది డిసెంబరు 2 1985 సంవత్సరంలో ప్రత్యేక శాసనసభ చట్టం సంఖ్య 27 ద్వారా హైదరాబాదులో స్థాపించబడింది. తరువాత 1989 సంవత్సరంలో కూచిపూడిలోని సిద్ధేంద్ర కళాక్షేత్రం ఇందులో విలీనం చేయబడింది. ఈ విశ్వవిద్యాలయం తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాలు, దేశాలలో తెలుగు భాష అభివృద్ధి ధ్యేయంగా ప్రారంభించబడింది. ఈ ధ్యేయం కోసం, రాష్ట్ర ప్రభుత్వం అదివరకున్న సాహిత్య, సంగీత, నాటక, నృత్య, లలిత కళా అకాడమీలను, అంతర్జాతీయ తెలుగు సంస్థ, తెలుగు భాషా సమితులను యూనివర్సిటీలో విలీనం చేసింది. ఈ విధంగా తెలుగు విశ్వవిద్యాలయం తెలుగు భాష, సాహిత్యం, చరిత్ర, సంస్కృతి, కళలు మరితర అన్నింటికి సంబంధించిన కేంద్ర సంస్థగా రూపొందింది. దీనిని "పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం"గా 1998 సంవత్సరంలో పేరు మార్చారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ దీనిని 1990 సంవత్సరంలో గుర్తించింది. 2010 లో పరిపాలన పరంగా, సాంస్కృతిక శాఖలో భాగమైంది. దశాబ్దాల ఉద్యమాలు, పోరాటాల తరువాత, 2014లో ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణను ప్రత్యేక రాష్ట్రంగా 2014, జూన్ 2న ఏర్పాటు చేశారు. రాష్ట్ర విభజన తరువాత కూడా తెలుగు రాష్ట్రాల్లో ఆ విశ్వవిద్యాలయం సేవలందించింది. దానికి అనుబంధంగా శ్రీశైలం, రాజమహేంద్రవరం, కూచిపూడిలలో పీఠాలూ కొనసాగాయి. 2025 మార్చి 18న తెలంగాణ ప్రభుత్వం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంగా పేరు మార్చింది.దాని పీఠాల పరిధిలోని కోర్సులకు విద్యార్థుల ప్రవేశాలను నిలిపివేసింది. ఈ నేపథ్యంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం రాజమహేంద్రవరంలో ఏర్పాటు చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2025 మే 23న ఉత్తర్వులు జారీ చేసింది.

## విద్యార్థిని చితకబాదిన అపరిచిత వ్యక్తి

**మోపిదేవి జడ్పీ పాఠశాలలో ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వైనం**

**మోపిదేవి ఆవ్యక్తికి పాఠశాలలో ఏ విధమైన ఉద్యోగం లేదు,**

పాఠశాలకు సంబంధం లేనీ ఆ వ్యక్తి తొమ్మిదవ తరగతి చదువుతున్న ఓ విద్యార్థిని వెదురు కర్రతో చితక బడిన ఘటన మోపిదేవి జడ్పీ పాఠశాలలో శనివారం సాయంత్రం జరగగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.అవనిగడ్డకు చెందిన ఓ వ్యక్తిని మోపిదేవి జెడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యారాలు తన పనుల నిమిత్తం సొంత ఖర్చులతో పాఠశాలలో సహాయకుడిగా ఏర్పాటు చేసుకోవడం జరిగిందనీ సమాచారం. ఆ వ్యక్తి శనివారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఓ విద్యార్థిని వెదురు కరలతో ఒళ్లంతా చితకబాది, రక్తం వచ్చేలా గాయపరచుతం జరిగింది .పాఠశాలకు సంబంధం లేని వ్యక్తి పాఠశాల మొత్తం మీద అజమాయిషి చలాయించడంతోపాటు ఓ విద్యార్థినిచితక బాదుతున్న సహచర బాధ్యతగల ఉపాధ్యాయులు ఎవరు నిలువరించకపోవడం మరింత విచారకరమని విద్యార్థి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు .ప్రభుత్వ పాఠశాలలో సంబంధం లేని వ్యక్తులు విద్యార్థులను చి, గాయపరుస్తున్నా అందుకు బాధ్యులయిన వ్యక్తులపై పూర్తిస్థాయిలో విచారణ నిర్వహించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## బసవేశ్వర, సంగమేశ్వర ప్రాజెక్టులను పక్కనబెడితే ఊరుకోం..

**పనులు వెంటనే మొదలుపెట్టకపోతే రైతుల పక్షాన పాదయాత్ర చేపడుతాం.**

**- మాజీ మంత్రి హరీష్ రావు**

**నారాయణఖేడ్ నియోజకవర్గంలో పర్యటన సందర్భంగా మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి హరీష్ రావు**



నారాయణ్ ఖేడ్ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నది. ఈరోజు నారాయణఖేడ్ నియోజకవర్గం వెళ్తే రెండు లారీల సోయాబిన్ కొంటే అందులో 60 క్వింటాళ్లను వాపస్ పంపించారు. నారాయణఖేడ్లో అయినా రాష్ట్రంలో అయినా మక్కలు, సోయాబిన్ పంట కొని నెల రోజులు అయిపోయింది. మక్క, సోయాబిన్ కు ఇప్పటిదాకా ప్రభుత్వం ఒక రూపాయి విడుదల చేయలేదు. పంట కొనుగోలు చేసిన 48 గంటల్లో చెల్లింపులు చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్తున్నాడు. 48 రోజులు అయిపోయినా ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఒక రూపాయి కూడా రైతులకు చెల్లించలేదు. ముల్లకర్ర పట్టి పొడిచినా ఈ ప్రభుత్వానికి చలనం లేదు. రాష్ట్రంలో సోయాబీన్ రైతులను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నారు. కొనుగోలు చేయడం లేదు. కొన్న పంటను కూడా వాపస్ పంపిస్తున్నారు.వెంటనే మక్క, సోయాబిన్ పంట కొనుగోలు చేసి రైతులకు చెల్లింపులు జరపాలని డిమాండ్ చేస్తున్నాన్నారు.

రెండుసార్లు రైతుబంధు ఇచ్చి రెండుసార్లు ఎగ కొట్టారు. పోయిన యాసంగి బోనస్ ఇంకా రాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే 1150 కోట్లను యాసంగి బోనస్ కింద సన్న వడ్లకు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నా. సాగు చేసిన భూమికే రైతుబంధు ఇస్తామని చావు కబురు చల్లగా చెప్పిండు వ్యవసాయ మంత్రి. మూడు పంటలకు రైతుబంధు ఇయ్యాలని చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పుడు సాగుచేసిన భూమికే రైతు బంధు ఇస్తా అంటున్నాడు. 55 లక్షల ఎకరాల్లో పత్తి పంట పండుతుంది. 8 నెలలకు ఒకసారి పంట వస్తుంది. అంటే పత్తి రైతుకు సంవత్సరానికి ఒకసారి రైతుబంధు ఇస్తావా అని అడిగారు.

చెరుకు అనేది 11 నెలల పంట. చెరుకుకి ఒక్కసారే రైతుబంధు ఇస్తా అని ప్రభుత్వం అంటున్నది. పంట తోటలకు ఒక పంటకే ఇస్తావా? 7 లక్షల ఎకరాల్లో కందుల సాగు జరుగుతుంది. పసుపు, పత్తి, ఆయిల్ పామ్, పండ్ల తోటలకు ఒక సారి మాత్రమే రైతుబంధు ఇస్తానని ప్రభుత్వం చెబుతున్నది. రైతుబంధు ఎగ్గొట్టే కార్యక్రమంలో రేవంత్ రెడ్డి ఉన్నాడు. ఇప్పటికే బోనస్ ఎగ్గొట్టిండు. పంటల బీమా ఎగగొట్టిండు. ఈ యాసంగిలో సాగు చేసిన వారికే రైతు బంధు అని ప్రభుత్వం చెపుతుంది. సర్పంచ్ ఎలక్షన్లలో కాంగ్రెస్ ని ఓడగొడితేనే రెండు పంటలకు రైతుబంధు వస్తుంది. 11 సార్లు రైతు బంధు ఇచ్చింది కేసీఆర్. కరోనా కష్టకాలంలో కూడా రైతులకు రైతుబంధు ఇచ్చింది కేసీఆర్ ప్రభుత్వం. 70 లక్షల ఎకరాలకు రైతుబంధు ఒకటే సారి ఇస్తామని ప్రభుత్వం అంటున్నది. కేవలం వరికి మాత్రమే రైతుబంధు ఇస్తారా? యాసంగిలో కోటి 46 లక్షల మందికి ఇస్తావా? లేదా సగం మందికి ఎగ్గొడతావా? రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఒక విధానం లేదా? కేసీఆర్ దేశంలో మొట్టమొదటిసారి రైతుబంధు పథకాన్ని తెచ్చాడు. రైతులందరికీ రైతుబంధు సంవత్సరానికి రెండుసార్లు ఇచ్చాడు. కాంగ్రెస్ పార్టీని సర్పంచ్ ఎన్నికల్లో ఓడ కొట్టాలి లేకపోతే రైతుబంధు పోతుంది. దేశంలో పత్తి దిగుబడి చాలా తగ్గిపోయింది పత్తి రైతులను ఆదుకోవాలి. యాసంగికి పత్తి రైతులకు రైతుబంధు ఎగ్గొట్టాలని రేవంత్ రెడ్డి చూస్తున్నాడు. చేతల ప్రభుత్వం బీఆర్ఎస్ చెత్త ప్రభుత్వం కాంగ్రెస్. బీఆర్ఎస్ అందరికి భరోసా ఇచ్చింది. కాంగ్రెస్ అవినీతికి భరోసా ఇచ్చింది. రేవంత్ రెడ్డి చీరలు కేవలం డ్వాక్రా మహిళలకు మాత్రమే ఇస్తున్నాడు.. కేవలం ఓట్లు ఉన్నాయని ఊర్లలో చీరలు పంచుతున్నారు. నారాయణఖేడ్ మున్సిపాలిటీలో ఓట్లు లేవని చీరలు పంచడం లేదు. కేసీఆర్ పండుగకు చీరలు ఇస్తే రేవంత్ రెడ్డి ఓట్లకు చీరలు ఇస్తున్నాడు. మహిళలకు ఇచ్చిన చీరలు యూనిఫామ్ చీరల్లాగ ఉన్నాయి.. కేసీఆర్ రంగుల చీరలు ఇచ్చాడు. కోటి 30 లక్షల చీరలను ప్రతి బతుకమ్మకు కేసీఆర్ ఇచ్చాడు. ఈ ప్రభుత్వం ఇస్తుంది 50 లక్షల చీరలే. మహిళలకు నెలలకు 2500 ఇస్తానని చెప్పావు అది ఇస్తే మహిళలకు సారె పెట్టినట్టు. రెండేళ్లకు 60 వేల రూపాయలు ప్రతి మహిళకు బాకీపడ్డ రేవంత్ రెడ్డి ముందు అది చెల్లించి సారె పెట్టిన అని చెప్పు. నారాయణఖేడ్ కి బీఆర్ఎస్ హయాంలో రోజూ మంచినీళ్లు వచ్చేది. ఇప్పుడు ఎందుకు రావడం లేదు. 100 కోట్ల రూపాయలను నారాయణఖేడ్ తండాలకు కేసీఆర్ ప్రభుత్వం విడుదల చేసింది. ఆ డబ్బును రేవంత్ రెడ్డి ఇవ్వడంలేదని అన్నారు. సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టుల కోసం బీఆర్ఎస్ పెద్ద ఎత్తున ఆందోళన చేస్తుంది అవసరమైతే పాదయాత్ర కూడా చేస్తాం.

## ప్రజా సమస్యలపై కేంద్రాన్ని నిలదీస్తాం

## చామల కిరణ్ కుమార్ రెడ్డి,భువనగిరి లోక్ సభ సభ్యుడు .

న్యూఢిల్లీ పార్లమెంట్ శీతాకాల సమావేశాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. కేవలం 15 రోజులు మాత్రమే పార్లమెంట్ శీతాకాల సమావేశాలను నిర్వహించాలని ఎన్డీయే,బీజేపీ ప్రభుత్వం నిర్ణయించింది. పార్లమెంట్ లో సమస్యలపై చర్చ జరగకూడదని బీజేపీ ఎజెండాగా కనిపిస్తోందని భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు.

చామల మాట్లాడుతూ దేశంలో అనేక సమస్యలపై చర్చలు జరగాలి. దేశ భద్రతపై పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో చర్చ జరగాలి. ఢిల్లీ ఎర్రకోట దగ్గర బాంబు దాడి జరిగితే కేంద్ర హోంశాఖ ఏం చేస్తోంది. ఎస్.ఐ.ఆర్ పేరిట ప్రజల ఓటు హక్కును కాలారాసే ప్రయత్నం చేస్తున్నారు. అధికారంలో పర్మినెంట్ గా ఉండాలని మోదీ,అమిత్ షా భావిస్తున్నారు. సెక్యూరిటీ ఆఫ్ పీపుల్, సెక్యూరిటీ ఆఫ్ డెమోక్రసీపై పార్లమెంట్ లో చర్చ జరగాలి. దేశ రాజధాని ఢిల్లీలో సెక్యూరిటీ ఆఫ్ హెల్త్ పైన పార్లమెంట్ లో చర్చ చేయాలని అన్నారు.

నేను ఢిల్లీలో అడుగుపెట్టిన సమయంలో ఏ.క్యూ.ఐ లెవెల్ 272 ఉంది.వారం రోజుల క్రితం ఢిల్లీలో ఏ.క్యూ.ఐ లెవెల్ 390 దాటింది. ఢిల్లీతో పాటు దేశంలో ఉన్న ప్రముఖ నగరాలు కాలుష్య బారిన పడుతున్నాయి. తమకు ఇష్టం వచ్చినట్లు పార్లమెంటును నడుపుకుందామని చూస్తున్నారు. రాష్ట్రాల సెక్యూరిటీ ఆఫ్ ఎకానమీపై కేంద్రం పార్లమెంట్ లో చర్చ చేయాలి. తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులు,పెండింగ్ ప్రాజెక్టులపై చర్చించాలి. కేంద్ర ప్రభుత్వం తమకు ఇష్టం ఉన్న రాష్ట్రాలకు నిధులు ఇచ్చుకుంటూ ముందుకు వెళ్తున్నారు. 18 వ లోక్ సభలో నితీష్ కుమార్ కు అవసరం అయితే బీహార్ రాష్ట్రానికి,చంద్రబాబు నాయుడుకు అవసరం అయితే ఏపీకి నిధులు,ప్రాజెక్టులు కేంద్రం ఇస్తుంది. 18 వ లోక్ సభలో తమ పట్టు కోల్పోకుండా ఉండేందుకు అలయన్స్ పార్టీలకు నిధులు ఇస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం అలయన్స్ పార్టీల ఎకానమీ నడుపుతోంది.దేశం మొత్తాన్ని ఒకే ఎకానమీ కింద చూడడం లేదని అన్నారు.

దేశంలో నేచర్ ఎకానమీని కాపాడటంలో కేంద్ర ప్రభుత్వం, బీజేపీ విఫలం అయింది. హిమాచల్ ప్రదేశ్,తమిళనాడు, అస్సాం,ఏపీ,తెలంగాణ లాంటి రాష్ట్రాల్లో ప్రకృతి విపత్తుల వలన ఆస్తి నష్టం,పంట నష్టం జరిగింది. కేంద్ర ఆయా రాష్ట్రాలకు ఆర్థిక సహాయం చేయాలని కోరుతున్నాము.ఇప్పటి వరకు కేంద్రం ఒక్క రూపాయి ఇవ్వలేదు. పంటలు నష్టపోయిన రైతులకు కేంద్రం ఆర్థిక సహాయం చేయలేదు. పార్లమెంట్ శీతాకాల సమావేశాలను మమా అనిపించాలని ఎన్డీయే,బీజేపీ ప్రభుత్వం చూస్తోంది. ప్రజా సమస్యలపై విపక్ష పార్టీల ఎంపీలతో కలిసి కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీస్తామని అన్నారు.

## స్థానిక ఎన్నికలవేళ బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి డిసెంబర్ 1(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి/కాంగ్రెస్ పార్టీలో చేరిన టిఆర్ఎస్ పార్టీమాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహమ్మద్ గౌస్ , బి ఆర్ ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రా చన్న, ను ప్రేమతో స్వాగతం పలికిన ప్రియతమ నాయకులు తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, సంక్షేమ పథకాలే కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తాయి

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మల సురేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు గూడెం రాములు యాదవ్

కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలే పంచాయతీ ఎన్నికల్లో అభ్యర్థులను గెలిపిస్తాయని,



అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీలో చేరికలు జరుగుతున్నాయని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మల సురేష్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు గూడెం రాములు యాదవ్ అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు సురేష్ యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, సహకార సంఘం వైస్ చైర్మన్ పసియోధిన్, సీనియర్ నాయకులు రాములు యాదవ్, మాజీ మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ కలిమోదిన్ ,రామేశ్వర్ , సమక్షంలో టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొగలిగారి రాచన్న, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహమ్మద్ గౌస్ కాంగ్రెస్ పార్టీలో కి చేరారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు అధిక మెజారిటీతో గెలవబోతున్నారని ప్రభుత్వం సంక్షేమ పథకాలే శ్రీ రామ రక్షా అని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోటిగారి జగదీష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు బిసి సెల్ ప్రెసిడెంట్ సర్వేశ్,ఉప్పరి నగేష్, రతన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మన్నే సురేష్ యాదవ్, శేఖర్ అగమయ్య,సలీం ఖాన్, యూసఫ్, షేరాల్లి, ,తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యలు త్వరగా పరిష్కరించాలి



**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 1:** జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను డిఆర్ఓ హరిప్రియ లతో కలిసి మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్ట ర్ విజయేందర్ రెడ్డి స్వీకరించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (129) ఫిర్యాదులు అందాయన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టరు సూచించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ఆన్ లైన్ లొ పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు వెంటనే క్లియర్ చేయాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా సిఎంఓ ప్రజావాణి పెండింగ్ కేసులను కూడా త్వరితగతిన పరిష్కరించాలని వివిధ శాఖల అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నైరుతి బంగాళాఖాతంలో తీవ్రవాయుగుండంగా కొనసాగుతున్న దిత్వా

విశాఖపట్నం దిత్వా తుఫాను నైరుతి బంగాళాఖాతంలో తీవ్రవాయుగుండంగా కొనసాగుతుంది. ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి తీరాలకు సమాంతరంగా తీవ్రవాయుగుండం కదులుతుంది. ఈ నేపథో?యంలో నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో కొన్నిచోట్ల భారీ నుంచి అతిభారీ వర్షాలకు అవకాశం వుంది. కోస్తాంధ్రలో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం వుంది. దక్షిణకోస్తా తీరం వెంబడి 40-60కిమీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయి. మంగళవారం వరకు మత్స్యకారులు వేటకు వెళ్లరాదు . ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది.

## స్థానిక ఎన్నికలలో ఎన్నో చిత్ర విచిత్రాలు.

## వేములవాడ అర్బన్ మండలంలో జైలు నుండే నామినేషన్ దాఖలు.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** తెలంగాణ రాష్ట్రంలో జరగబోతున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ఎన్నో చిత్ర విచిత్రాలు చోటు చేసుకుంటున్నాయి. అందులో భాగంగానే వేములవాడ అర్బన్ మండలం మారుపాక గ్రామం లో బూర బాబు అనే వ్యక్తి జైలు నుండే నామినేషన్ వేయడం జరిగింది.

వేములవాడ అర్బన్ మండలం మారుపాక గ్రామం స్థానిక సంస్థల ఎన్నికలలో ఎస్సీ జనరల్ గా రిజర్వ్ చేయడం జరిగింది. కాగా మారుపాక గ్రామానికి చెందిన బూర బాబు సర్పంచ్ గా పోటీ చేయాలని నిశ్చయించుకున్నాడు. అయితే ఒక కేసు విషయంలో అతనిపై జగిత్యాల జిల్లా మల్యాల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు కావడం జరిగింది. అట్టి కేసులో బూర బాబు కొన్ని రోజులుగా జగిత్యాల జైలులో ఉన్నాడు. వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గంలో మొదటి విడతలో జరిగే స్థానిక సంస్థ ఎన్నికలలో చివరి రోజున అతను తన భార్య ద్వారా నామినేషన్ పత్రాలను జగిత్యాల జైలుకు తెప్పించుకుని నామినేషన్ పత్రాలు పూర్తి చేసి, సంతకాలు చేసి ఇవ్వగా బూర బాబు భార్య బూర వజ్రవ్వ నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. జైలులో ఉండే స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్ స్థానానికి నామినేషన్ పత్రాలు దాఖలు చేయడంతో ఈ విషయమై వేములవాడ నియోజకవర్గం లో హాట్ టాపిక్ గా మారింది. ఇది ఇలా ఉండగా బూర బాబు భార్య బూర వజ్రవ్వ తాజా మాజీ వేములవాడ అర్బన్ మండలం ఎంపీపీగా పనిచేసింది. ఏది ఏమైనా బూర బాబు జగిత్యాల జైలు నుండి బెయిల్ పై బయటికి వస్తాడా, ఎన్నికల ప్రచారంలో ప్రత్యక్షంగా పాల్గొంటాడా లేక తన అనుచరులతో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తాడా అన్నది వేములవాడ మండలంలో చర్చనీయాంశమైంది. జైలు నుండే నామినేషన్ దాఖలు చేసిన బూర బాబును మారుపాక గ్రామస్తులు ఆదరిస్తారా, లేదా తిరస్కరిస్తారా అన్నది డిసెంబర్ 11వ తేదీ సాయంత్రం లోపు అతని రాజకీయ భవిష్యత్తు తేలనున్నది.

## రెండో విడత దళిత బంధు వెంటనే విడుదల చేయాలి




**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి డిసెంబర్ 1** జమ్మికుంట పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో కోడెపాక రక్షిత్ మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత బంధు రెండో విడత నిధులు జమ్మికుంట మండల లబ్ధిదారులకు అందనందున, మండలంలోని దళితబంధు రాని బాధితులు ఎవరు కూడా కాంగ్రెస్ పార్టీకి ఓటేయొద్దని మనవి చేశారు. రానున్న రోజుల్లో మా సమితి సభ్యులు జమ్మికుంట మండలంలోని ఊరురా దళితవాడలో తిరిగి ప్రచారం కూడా చేస్తాం. ఇదంతా చూస్తుంటే ఎవరో నాయకుడి మీద కోపం మా దళితుల మీద చూపిస్తున్నట్టు అనిపిస్తుంది. దళిత బంధు యూనిట్లు నష్టపోయి ఉన్న మా దళిత కుటుంబాల మీద ఈ విచక్షణరహితమైన వెరిఫికేషన్ అనే గుదిబండ మా దళితులపై ఎందుకు??రెండో విడత దళిత బంధు నిధులను హవాలా నిధులని పుణ్యానికి వచ్చిన పైసలు అని కుసంస్కారంతోని కులంకారంతోని మాట్లాడే కొందరికి ఒకటే చెబుతున్నాం వేల సంవత్సరాల తరబడి వెలివేయబడ్డ జాతులం, 79 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో మొట్టమొదటిసారి 100% సబ్సిడీ స్కీమ్ రావడం ఈ హుజురాబాద్ నియోజకవర్గం దళితుల అదృష్టం. మీ ఇంట్లో నుంచి మీ బీరువాలో నుంచి డబ్బు తీసి ఈ నిధుల రూపకంగా మాకు ఇవ్వట్లేదు ఇకపైన ఎవరైనా తప్పుడు కూతలు కూస్తే తగు రీతిలో సమాధానం చెప్తాం. దళిత బందు వచ్చిందని అనే సాకుతో ఇందిరమ్మ ఇల్లు రాజీవ్ వికాసం లాంటి స్కీములు కూడా మా దళితులకు ఈ గవర్నమెంట్ ఇవ్వట్లేదు దీన్ని కూడా మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. పునరాలో చన చేసి అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ స్కీములు కూడా ఇవ్వాలని మనవి చేస్తున్నాం. దళారులు చెలరేగి దళితుల సొమ్ము కమీషన్ల రూపకంగా దోచుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు కావున ఇకనైనా ప్రభుత్వం మేల్కొని దళిత బంధు నిధులు చెక్కుల రూపకంలో ఇచ్చి దళారుల భారీ నుండి దళిత కుటుంబాలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. డైరీ ఫార్మాంటి యూనిట్లు కూడా ఆడిట్ ఆబ్జెక్షన్ అనే సాకుతో అనేక ఇబ్బందులు కలగజేస్తున్నారు వాటిని కూడా ఉన్నఫలంగా ఎత్తేసి యూనిట్లు మంజూరు చేయాలని కోడెపాక రక్షిత్ అన్నారు.

## మేడ్చల్ మల్కాజగిరి జిల్లాలో నూతన విత్తన చట్టం ముసాయిదా పై లబ్ధిదారులతో సమీక్షా సమావేశం

## మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ విజేందర్ రెడ్డి



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం డిసెంబర్ 1:**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా లో నూతన విత్తన చట్టం ముసాయిదా బిల్ పైన ఈ రోజు వివిధ లబ్ధిదారులు మరియు ప్రయోజనకారులతో చర్చలు చెప్పడము జరిగింది. ఇట్టి కార్యక్రమము లో మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీ విజేందర్ రెడ్డి, మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ నర్సిములు యాదవ్ గారు మరియు జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ వెంకట్రామ్ రెడ్డి గారు మరియు వ్యవసాయ అధిఅక్రూలు, రైతులు, విత్తన కంపెనీ ప్రతినిధులు మరియు డీలర్లు పాల్గొనడము జరిగింది .

ఇట్టి కార్యక్రమము లో నూతన విత్తన చటం ముసాయిదా పైన చర్చించడము జరిగింది. తదుపరి అందరి సూచనలు అభిప్రాయాలూ సేకరించడము జరిగింది . జిల్లా అదనపు కలెక్టర్ శ్రీ విజేందర్ రెడ్డి ఇట్టి సమావేశానికి అధ్యక్షతన వహించి నూతన చట్టము లో రైతుల హక్కులు కాపాడవాల్సింది గ కోరినారు.

## సర్పంచు, వార్డు మెంబర్లు అంతా ఏకగ్రీవం

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (యం) మండలంలోని ఉప్పలపహాడ్ గ్రామ సర్పంచ్ తో పాటు వార్డు సభ్యులు కూడా ఏకగ్రీవంగా ఎన్నిక కానున్నారు. గ్రామంలో మొత్తం 585 ఓటర్లు కలిగి ఉండగా,ఇందులో పురుషులు 280, మహిళలు 305మంది ఓటర్లు ఉన్నారు.నామినేషన్ల స్వీకరణ చివరి రోజైన శనివారం వరకు కూడా సర్పంచ్ అభ్యర్థిగా చిన్నం బీరప్ప,అతని భార్య భార్గవి మాత్రమే నామినేషన్లు వేయగా, గ్రామంలోని 8 వార్డులకు గాను, 8మంది అభ్యర్థులు మాత్రమే నామినేషన్లు వేశారు. దీంతో గ్రామ సర్పంచ్ తో పాటు వార్డు సభ్యులు కూడా ఏకగ్రీవంగా ఎన్నిక కానున్నారు. జనరల్ రిజర్వేషన్ అయిన గ్రామంలో, సర్పంచ్ తో పాటు వార్డు సభ్యులు కూడా ఏకగ్రీవం కానుండడంతో గ్రామంలో చర్చనీయాంశంగా మారింది.

# ఎన్నికల ప్రక్రియలో అప్రమత్తంగా వ్యవహరించాలి

## జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 01** : రాష్ట్రంలో 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో అదనపు ఎన్నికల అధికారి,జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, నోడల్ అధికారి శంకర్ లతో కలిసి 1వ విడత, 3వ విడత స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారులకు పంచాయతీ ఎన్నికల నిర్వహణ,బ్యాలెట్ నిర్వహణ,పోలింగ్, కౌంటింగ్ అంశాలపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ... ఎన్నికల నిర్వహణలో అధికారులకు అవసరమైన శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు.నామినేషన్ ప్రక్రియ అనంతరం పోలింగ్ కేంద్రాలలో సదుపాయాలు,ఏర్పాట్ల పరిశీలన,బ్యాలెట్ పేపర్ల నిర్వహణ, పోలింగ్ రోజున అవసరమైన ఏర్పాట్లు, కౌంటింగ్ కేంద్రాలలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ, అధికారులు,సిబ్బందికి ఏర్పాట్లను పర్యవేక్షించాలని తెలిపారు.నామినేషన్ల పరిశీలన అనంతరం అర్హులైన అభ్యర్థుల ఎంపిక,పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ,పోలింగ్, కౌంటింగ్ సమయంలో పాటించవలసిన నియమాలపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నామినేషన్ ప్రక్రియ అనంతరం స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారుల బాధ్యత ఉంటుందని, ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు,సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.కౌంటింగ్ సమయంలో ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని,కౌంటింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు.పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా,పోస్టల్ బ్యాలెట్ పంపిణీ, ఫోటో ఓటర్ స్లిప్పుల పంపిణీ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటింగ్ నిర్వహణ ప్రక్రియ,ఫలితాలు వంటి ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు.మాస్టర్ ట్రైనర్లతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, ఎన్నికల ప్రక్రియ నిర్వహణలో ఎలాంటి అనుమానాలు, అపోహలు ఉన్నా శిక్షణ సమయంలో నివృత్తి చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు హరి ప్రసాద్, మధు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పట్లూర్ సర్పంచ్ గా నామినేషన్ వేసిన బి ఆర్ ఎస్పార్టీ అభ్యర్థి సునీల్



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 1 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం, టిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా పట్లూర్ నుండి సునీల్ నామినేషన్ వేసినట్లు తెలిపారు సర్పంచ్ నామినేషన్ అభ్యర్థి సునీల్ అభ్యర్థిని బలపరిచిన మాజీ సర్పంచ్ దేవరదశి ఇందిర అశోక్ టీం వారధి బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు బి ఆర్ ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపిస్తార ని తెలిపారు నామినేషన్ కార్యక్రమంలో యువకులు సీనియర్ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని నామినేషన్ కార్యక్రమం విజయవంతం చేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేవరదశి ఇందిరా అశోక్, గ్రామ పార్టీ ప్రెసిడెంట్ జి అశోక్, మైనార్టీ సెల్ అధ్యక్షులు షఫీ,సీనియర్ నాయకులు నర్సింలు ,సుభాష్ ,రాజు,విజయ్ రాజు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు

# రావులపల్లిగ్రామంలో బి ఆర్ ఎస్, అభ్యర్థి శ్రీకాంత్ రెడ్డినామినేషన్

**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి డిసెంబర్ 1(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం, రావులపల్లి గ్రామంలో బి ఆర్ ఎస్, సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన నాద్రీగశ్రీకాంత్ రెడ్డి,పార్టీ సీనియర్ నాయకులుబలపరిచిన అభ్యర్థిగా పోటీ చేయనున్న శ్రీకాంత్ రెడ్డి నామినేషన్ వేసినట్టు తెలిపారు ఈ కార్యక్రమంలోవికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్,పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్
మరియు బి ఆర్ ఎస్,పార్టీ నాయకులు నామినేషన్ వేసే కార్యక్రమంలోపాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలవేళ బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్

**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి డిసెంబర్ 1(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి/కాంగ్రెస్ పార్టీలో చేరిన టిఆర్ఎస్ పార్టీమాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహమ్మద్ గౌస్ , బి ఆర్ ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రా చన్న, ను ప్రేమతో స్వాగతం పలికిన ప్రియతమ నాయకులు తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, సంక్షేమ పథకాలే కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తాయి
కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మల సురేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు గూడెం రాములు యాదవ్
కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలే పంచాయతీ ఎన్నికల్లో అభ్యర్థులను గెలిపిస్తాయని, అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీలో చేరికలు జరుగుతున్నాయని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మల సురేష్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు గూడెం రాములు యాదవ్ అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు సురేష్ యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, సహకార సంఘం వైస్ చైర్మన్ పసియోధిన్, సీనియర్ నాయకులు రాములు యాదవ్, మాజీ మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ కలిమొదిన్ ,రామేశ్వర్ , సమక్షంలో టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొగలిగారి రాచన్న, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహమ్మద్ గౌస్ కాంగ్రెస్ పార్టీలో కి చేరారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు అధిక మెజారిటీతో గెలవబోతున్నారని ప్రభుత్వం సంక్షేమ పథకాలే శ్రీ రామ రక్షా అని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోటిగారి జగదీష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు బిసీ సెల్ ప్రెసిడెంట్ సర్వేశ్,ఉప్పరి నగేష్, రతన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మన్నే సురేష్ యాదవ్, శేఖర్ అగమయ్య,సలీం ఖాన్, యూసఫ్, షేరాల్లి, ,తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు.

**ప్రతిరోజు వాహనాల తనిఖీలు తప్పనిసరి.**

**స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమలు నేపథ్యంలో పోలీసుల పటిష్ట నిఘా.**

**పాత వాహన యజమానులు అలర్ట్, వాహన పత్రాల రెన్యువల్ తప్పనిసరి, లేదంటే భారీ జరిమానాలు.**

**వేములవాడ ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు.**





**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో, ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా ట్రాఫిక్ పోలీసులు వేములవాడ పట్టణంలో ముమ్మర తనిఖీలు చేపడుతున్నారు. వేములవాడ పట్టణంలోని ప్రధాన కూడళ్ళు, అంతర్ జిల్లా మార్గాలపై చెక్ పోస్టులు ఏర్పాటుచేసి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. ఎన్నికల సందర్భంగా డబ్బు, మద్యం, అక్రమ రవాణాను అడ్డుకునేందుకు పోలీసులు కఠిన నిబంధనలను అమలు చేస్తున్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ రాజు మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున వాహనదారులు 50వేల రూపాయలకు పై మించి నగదును ఎటువంటి పత్రాలు లేకుండా తీసుకుపోవడం నిషేధమని స్పష్టం చేశారు. అంతకుమించి నగదు తీసుకు వెళ్లాల్సివస్తే దానికి సంబంధించిన సరియైన ఆధారాలు (రసీదులు, బ్యాంకు పత్రాలు) తప్పనిసరిగా చూపించాలని పేర్కొన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరు ఎన్నికల నిబంధనలు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ తప్పక పాటించాలని ఎస్ఐ రాజు విజ్ఞప్తి చేశారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఎన్నికల సామాగ్రి, మద్యం, నగదు అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి సారించినట్లు పోలీసులు తెలిపారు.

పాత వాహన యజమానులు అలర్ట్, వాహన పత్రాల రెన్యువల్ తప్పనిసరి, లేదంటే భారీ జరిమానాలు.

మోటార్ వాహన చట్టం కింద వాహనాల కాలపరిమితి పై ట్రాఫిక్ పోలీసుల కీలక సూచన. ఎన్నికల తనిఖీలతో పాటు, మోటార్ వాహన చట్టం నిబంధనల అమలుపై కూడా ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ముఖ్యంగా కాలపరిమితి (వ్యాలిడిటీ) ముగిసిన వాహన పత్రాలు కలిగి ఉన్న వాహనదారులు తక్షణమే వాటిని రెన్యువల్ చేసుకోవాలని ట్రాఫిక్ ఎస్ఐ రాజు సూచించారు. మోటార్ వాహన చట్టం 1988 సెక్షన్లు 39, మరియు 41 ప్రకారం ప్రతి వాహనం రిజిస్ట్రేషన్ తప్పనిసరి. అలాగే ఫిట్ నెస్ సర్టిఫికెట్, ఇన్సూరెన్స్ వంటి పత్రాలను ఎప్పటికప్పుడు రెన్యువల్ చేసుకోవాలి. వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ (ఆర్ సి) పొల్యూషన్ అండర్ కంట్రోల్ (పి యు సి), ఫిట్ నెస్ సర్టిఫికెట్,(వాణిజ్య వాహనాలకు), మరియు ఇన్సూరెన్స్ వంటి వాటి కాలపరిమితి ముగిసినట్లయితే వాటిని వెంటనే రెన్యువల్ చేయించుకోవాలని తెలిపారు. గడువు ముగిసిన పత్రాలతో వాహనం నడపడం నేరం. ఇటువంటి వాహనాలను రోడ్లపై నడిపితే మొదటిసారి పట్టుబడితే భారీ జరిమానా, రెండవసారి అంతకంటే ఎక్కువ జరిమానా తో పాటు వాహనాన్ని సీజ్ చేసే అధికారం పోలీసులకు ఉంటుంది. రోడ్డు భద్రత, చట్టాన్ని గౌరవించడం కోసం ప్రతి వాహనదారుడు ధ్రువ పత్రాలను సరిచూసుకోవాలని ఎస్ఐ రాజు స్పష్టం చేశారు. లేనిపక్షంలో మోటారు వాహన చట్ట ప్రకారం చాలానాలు విధించబడతాయి. వాహనదారులు రవాణా శాఖ వెబ్సైట్ ద్వారా సులభంగా తమ పత్రాలను ఆన్లైన్లో రెన్యువల్ చేసుకోవచ్చని ట్రాఫిక్ పోలీసులు తెలియజేశారు.

# శ్రీ భీమేశ్వర ఆలయ లో ఈవో ప్రత్యేక పూజలు.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో సోమవారం రోజున లోక కళ్యాణం, విశ్వశాంతి కోరి రాజన్న ఆలయ ఈవో రమాదేవి స్వామి వారికి కోడె ముక్కులు చెల్లించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదమంత్రోచ్ఛారణల మధ్య పూజా కార్యక్రమాలు నిర్వహించగా, భక్తుల శ్రేయస్సు కోసం ప్రత్యేక శాంతి హోమం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, మరియు అర్చక బృందం పాల్గొన్నారు.

# బాలికల రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల ముందు వైన్ షాప్ ప్రారంభ ఏర్పాట్లు.

**చోద్యం చూస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు.**

**నిబంధనలు అతిక్రమించే షాపులపై చర్యలు తీసుకోండి. బి ఆర్ ఎస్ వి డిమాండ్.**



వేములవాడ పట్టణంలో కోరుట్ల బస్టాండ్ సమీపాన ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రెసిపియన్షియల్ బాలికల పాఠశాల, జూనియర్ కళాశాల సమీపంలో వైన్ షాపులు వెలుస్తున్నాయని బిఆర్ఎస్వి నియోజకవర్గ నాయకులు పోతు అనిల్ కుమార్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేస్తున్న ఈ షాప్ లపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, వాటి ఎన్ ఓ సి లను రద్దు చేయాలని ఆయన
ఎక్సైజ్ శాఖ అధికారులను డిమాండ్ చేశారు.
వేములవాడ పట్టణంలోని కోరుట్ల బస్టాండ్ సమీపంలో ఒక వైన్ షాప్ బాలికల రెసిడెన్షియల్ కళాశాలకు అతి చేరువలో వెలుస్తున్న విషయాన్ని ఆయన ఎక్సైజ్ శాఖ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి, నిబంధనల ప్రకారం ఆ షాప్ యొక్క దూరాన్ని పెంచి మరోచోట పెట్టుకునేలా ఎక్సైజ్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన ఎక్సైజ్ శాఖ ఎస్పైకి వినతి పత్రం సమర్పించారు.
నిత్యం రాత్రి సమయంలో విద్యార్థునిలకు ఇబ్బందులు ఎదురయ్యే విధంగా బ్రాందీ షాపులు ఉంటే, వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని అనిల్ కుమార్ స్పష్టం చేశారు. విద్యార్థినిల భవిష్యత్తు, సురక్షిత వాతావరణం కోసం బ్రాండ్ షాపుల నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని బిఆర్ఎస్వీ కోరింది. ఎక్సైజ్ శాఖ తమ వినతిపై తక్షణమే చర్యలు తీసుకొని పక్షంలో ఈ సమస్యను జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకువెళ్తామని బి.ఆర్.ఎస్.వి నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తుమ్మల దిలీప్, రాకేష్, గోపు మధు, శివ తదితరులు పాల్గొన్నారు.

# వద్దురా నాయనా వైన్ షాపుల జాతర






**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 1 డిసెంబర్ 2025**మణికొండ మునిసిపాలిటీ పరిధిలోని పైపు లైన్ రోడ్డు లాలమ్మ గార్డెన్ మరియు ఫ్రెండ్స్ కాలనీ కూడలిలో గల రేణుక ఎల్లమ్మ ఆలయమునకు కూతవేటు దూరములో 100 మీటర్ల సమీపములోనే రోడ్డుకు ఆవలివపు వైన్ షాపు, బార్ షాపు మరియు సిటీ ఫ్రైడ్ హొటల్ లు వెలసి ఉన్నవి. తత్ పరిణామముగా ప్రతి నిత్యం ఉదయం సాయంత్రం ట్రాఫిక్ సమస్య ఎదురు కావడం చుట్టు పక్కల గల స్థానికులకు తీవ్ర ఇబ్బందులు కలగ జేయడం జరుగుతున్నది. ఈ ప్రాంతంలో వైన్ షాపు, బార్ షాపు లకు లైసెన్స్ ఇచ్చే విధానంపై స్థానిక కాలనీ వాసులు పలు మార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లి నప్పటికీ వారు వారి చేతకాని తనాన్ని మరియు డొల్లతనాన్ని బయట పెట్టుకున్నారు. ఈ కూడలిలో నిత్యం ట్రాఫిక్ సమస్య ఉందన్న సంగతి మున్సిపాలిటీకి, ట్రాఫిక్ పోలీస్ డిపార్ట్మెంట్ కి మరియు ఎక్సైజ్ డిపార్ట్మెంట్ వారికి తెలిసిన విషయమే, కానీ అధికారులు బాధ్యతా రహితంగా ఈ ప్రాంతంలో వైన్ షాపు, బార్ లకు లైసెన్సులు మంజూరు చేయడం అన్నది పూర్తిగా బాధ్యతా రాహిత్యం. స్థానిక ప్రజలు ట్రాఫిక్ సమస్యతో ఇబ్బంది పడుతున్నారని తెలిసినను వైన్ షాపు, బార్ లకు లైసెన్స్ మంజూరు చేసి స్థానిక ప్రజలను, వాహన దారులను ఇబ్బంది గురి చేసే విధంగా వాళ్ళ ఆలోచన ధోరణిని పూర్తిగా ఎండ గట్టవలసిన అవసరం ఎంతైనా ఉన్నది, పై పెచ్చు తెలిసిన సమాచారం మేరకు అక్కడనే మరియొక వైన్స్ ఏర్పాటు చేస్తున్నారని స్థానికులు తెలియ జేసినారు, అందుకు ప్రతి చర్యగా స్థానికులతో కలిసి మణికొండ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సోమవారం రోజున వైన్ షాపు లను ముస్తేద్దాం ట్రాఫిక్ సమస్యను పరిష్కరిద్దాము, వద్దురా నాయనా వైన్ షాపుల జాతర, ఎక్సైజ్ కమిషనర్ డౌన్ డౌన్, వైన్ షాపులు వద్దు మనసుల ప్రాణాలు ముద్దు అనే నినాదాలతో అనునిత్యం ట్రాఫిక్ సమస్య ఉండే ఎల్లమ్మ ఆలయ కూడలిలో ప్లకార్డులు ప్రదర్శించి, వైన్ షాపుల లైసెన్సులు రద్దు చేయాలని, ట్రాఫిక్ సమస్య పరిష్కరించాలని నినాదాలు ఇవ్వడం జరిగింది. కానీ రాబోవు కాలంలో వైన్ షాపులకు లైసెన్స్ రద్దు చేయకుంటే పెద్ద ఎత్తున స్థానికులతో కలిసి బి.ఆర్.ఎస్ పార్టీ ఈ కూడలిలో రాస్తారోకో నిర్వహించడం జరుగుతుందనీ హెచ్చరిస్తూ, తలపెట్టిన రాస్తారోకో వల్ల జరిగే పరిణామాలకు పూర్తిగా అధికారులదే బాధ్యత, ఎందుకంటే కేవలం అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిదర్శనగా చేయబోయే రాస్తా రోకో కాబట్టి అధికారులు స్పందించి ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా వైన్ షాపులకు లైసెన్సులు రద్దు చేయాలని బి.ఆర్.ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం లేదా జరగ బోయే పరిణామాలకు పూర్తి బాధ్యత అధికారులదే అని హెచ్చరించడమైనిది. ఇట్టి కార్యక్రమంలో స్థానికులు జే.రామ స్వామి, యాదయ్య, సత్యనారాయణ, నర్సింహ రావు, యాదయ్య గౌడ్, మహేష్ కుమార్ లతో పాటు స్థానిక బి.ఆర్.ఎస్ పార్టీ మణికొండ నాయకులు సీతారాం ధూళిపాళ, కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, అందే లక్ష్మణ్ రావు, బుదోలు బాబు, సంగం శ్రీకాంత్, మల్యాద్రి నాయుడు, బిట్లుగా రాజు, యాలాల కిరణ్, భాను చందర్, సుమనళిని, నరేష్, శ్రీనివాస్ చారి, షాంలెట్ రేఖ, సముద్రాల రమేష్, అక్రం తది తరులు పాల్గొన్నారు.

# కొంశట్ పల్లి. బి ఆర్ఎస్ పార్టీలోఏకగ్రీవంగా నామినేషన్ వేసిన మన్నె సుధాకర్.



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి డిసెంబర్ 1(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి/మండల పరిధిలోని కొంసేటి పల్లి గ్రామంలో మాజీ బీ ఆర్ఎస్ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నయాబ్ గౌడ్ బలపరిచిన అభ్యర్థి మన్నె సుధాకర్ నామినేషన్ వేయడం జరిగింది. నామినేషన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వికారాబాద్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఆనంద్ ఆధ్వర్యంలో నామినేషన్ వేయడం జరిగిందని బిఆర్ఎస్ పార్టీ బలపరిచినఅభ్యర్థి మన్నె సుధాకర్ తెలిపారు. గ్రామంలో అనేక సేవా కార్యక్రమంలో పాల్గొనేవారు అని తెలిపారు.



గ్రామంలో ఎస్సీ మైనార్టీ బిసి వర్గాల అభ్యర్థులు మీ నాన్న చేసిన పనులు ప్రశంసనీయం అదేవిధంగా మీరు కూడా గ్రామానికి మంచి సేవ చేస్తారని మన గ్రామాన్ని అభివృద్ధి చేస్తారని మా వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ నుంచి నామినేషన్ వేసిన మన్నేసుధాకర్ మాజీ శాసనసభ్యులు మెతుకు ఆనంద్ గ్రామ పార్టీ ప్రెసిడెంట్ వీరేశం గౌడ్ కంచె ఆనందం అమర్ , నర్సింలు గౌడ్ ,గౌస్దీన్ ,షాబుద్దీన్, కుత్బుద్దిన్ ,మోయిన్ ,హాజీ ,సలీం వహీద్ ,సర్దార్ ,తదితరులు పాల్గొన్నారు.

## వినతిపత్రాల కాగితాలు చెత్తబుట్టలకే పరిమితమా
## సంగారెడ్డి ఆర్టీసీ డిఎం సార్
## చలనం లేని స్థానిక నాయకత్వం



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 01 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:** అందోల్ నియోజకవర్గంలో, అందోల్ గ్రామంలో ఆర్టీసీ బస్సు ఆపడం లేదు, అని ఆర్టీసీ డిఎం,కు వినతిపత్రం ఇచ్చిన, నిమ్మకు నిరెక్కినట్లు వ్యవహరించారు, పేరుకు పెద్ద నియోజకవర్గం ఆందోల్ కానీ, ఒక్క ఆర్టీసీ బస్సు కూడా అందోల్ బస్ స్టాప్ వద్ద ఆపడం లేదు, అంటే ఆందోల్ ఎంత వెనుకబడి పోతుందో, దీన్ని బట్టి అర్థమవుతుంది, అందోల్ బడా నాయకుల నిర్లక్ష్యమే అని, ఓట్లు అడగడానికి తప్ప, అభివృద్ధికి నోచుకోలేదని గ్రామ ప్రజలు అంటున్నారు, బస్సులు ఆపకపోవడం వల్ల విద్యార్థులు, స్కూలుకు వెళ్లడానికి ఆటోలో వెళ్తున్నారు, ఉద్యోగులు యువకులు పర్మినెంట్గా బస్సులు ఆపకపోవడం వలన, ఆటోలు క్యాబులు మాట్లాడుకొని దూరంగా ప్రయాణిస్తున్నారు, ఎలాగైనా మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఆర్టీసీ డిపో సిబ్బందిపై తగిన చర్యలు తీసుకోవాలని అందోల్ గ్రామానికి చెందిన నీరుడు కిషోర్, రొయ్యల రమేష్, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, ఒకవేళ వార్తకు స్పందించనిచో, గ్రామ యువకులతో భారీ ఎత్తున రోడ్డుపై, రాస్తారో చేస్తామని వారు అన్నారు

# మధుకాన్ షుగర్ ఫ్యాక్టరీలో చెరకు గానుగ ప్రారంభించిన మాజీ ఎంపీ నామ

**దేశంలో తొలి సారిగా టన్ను చెరుకు సరఫరా చేసిన రైతుకు**
**అరకిలో పంచదార ఉచితం మాజీ ఎంపీ నామ**
**రైతు బిడ్డగా రైతుల కష్టాలు తెలుసు మాజీ ఎంపీ నామ**
**రైతన్నలకు అండగా ఉంటా మాజీ ఎంపీ నామ**









**పాలేరు ప్రతినిధి డిసెంబర్ 1 (ప్రజాబలం) ఖమ్మం జిల్లా** నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురం గ్రామం లోని మధుకాన్ షుగర్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ 2025%-%26 సీజన్ చెరకు గానుగ సోమవారం ఉదయం ఘనంగా ప్రారంభమైంది బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు కర్మాగార వ్యవస్థాపకులు నామ నాగేశ్వరరావు చిన్నమ్మ దంపతులు ఫ్యాక్టరీ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని చెరకు గానుగ ప్రారంభించారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన రైతులను నామ ఆప్యాయంగా పలకరించి, వారి బాగోగులు గురించి తీసుకున్నారు. ఈ సందర్భంగా నామ మాట్లాడుతూ కర్మాగారం కొన్నప్పటి నుండి ఆర్థికంగా భారీ నష్టాలు వస్తున్నప్పటికీ ఒక రైతు బిడ్డగా రైతుల కష్టాలు తెలిసిన వాడిగా రైతన్నలకు అండగా ఉంటూ రైతు శ్రేయస్సు దృష్ట్యా కర్మాగారాన్ని నడిపిస్తున్నాము అని తెలిపారు. దేశంలోనే తొలి సారిగా రైతు సోదరుల కోరిక మేరకు టన్ను చెరుకు సరఫరా చేసిన రైతులకు అరకిలో పంచదార 2026-27 గానుగ సీజన్లో ఉచితంగా ఇస్తామని నామ ప్రకటించారు. ఈ కర్మాగారం అభివృద్ధికి మేనేజింగ్ డైరెక్టర్ నామ కృష్ణయ్య అహర్నిశలు కృషి చేస్తూన్నారని, భవిష్యత్తులో కూడా సిబ్బంది అంకిత భావంతో పని చేస్తూ ముందుకు సాగాలన్నారు. కర్మాగారాన్ని నమ్ముకొని దాని వెనుక వేలాది మంది రైతులు, వందలాది కుటుంబాల జీవనం ఉందని, అందుకే ఎన్ని కష్టాలు, నష్టాలూ వచ్చినప్పటికీ నిబద్ధతతోనూ ఈ కర్మాగారాన్ని ముందుకు తీసుకుపోతున్నామని నామ స్పష్టం చేశారు రైతు సోదరులందరూ చెరకు విరివిగా సాగు చేసి కర్మాగారం అభివృద్ధికి తోడ్పడటంతో పాటు రైతు సోదరులు అభివృద్ధి చెందాలని ఆశిస్తున్నామన్నారు. రైతులు అభివృద్ధి తనకు ముఖ్యమని, రైతులతోనే కర్మాగారం ముందుకు సాగుతుందని నామ అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో ఏ చెక్కర కర్మాగారం ఇవ్వని విధంగా టన్నుకు అత్యధిక మద్దతు ధర ఇవ్వడంతో పాటు, రైతులకు ప్రభుత్వం ప్రకటించిన సబ్సిడీకి కంటే మధుకాన్ చెక్కర కర్మాగారం అధిక సబ్సిడీ ఇవ్వడం విశేషంగా చెప్పుకోవచ్చు. దేశీయంగా అనేక రాష్ట్రాల్లో చెక్కర పరిశ్రమలు మూతబడుతున్నప్పటికీ తెలంగాణ బిడ్డగా చెరకు రైతుల సంక్షేమం కొరకు కర్మాగారాన్ని నడిపిస్తూ కృషి చేస్తున్న నామను రైతన్నలు పెద్ద ఎత్తున అభినందించారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల చెరకు రైతులు పెద్ద ఎత్తున పాల్గొని చెరకు గానుగ ప్రారంభ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కెన్ అసిస్టెంట్ కమిషనర్ రవీందర్ రావు, ఏవిపి వై. కోటయ్య, డీజీఎం కేన్ అప్పారావు, ఏజీఎం హెచ్ఆర్ నరేష్, విభాగాధిపతులు, ఫ్యాక్టరీ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులుతో పాల్గొని కార్యక్రమాన్ని శోభాయమానం చేశారు

# నూతన మద్యం దుకాణాన్ని ప్రారంభించిన రాం రెడ్డి గోపాల రెడ్డి





**ఇల్లందు ప్రతినిధి డిసెంబర్ 1 (ప్రజాబలం)** ఇల్లందు నియోజకవర్గంలో ఇటీవల ఎక్సైజ్ వారు డ్రా ద్వారా మద్యం దుకాణాలను కేటాయించడం తెలిసిందే. కామేపల్లి క్రాస్ రోడ్ లో గల మద్యం దుకాణానికి కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన బాధావత్ నాగరాజు ఎంపికయ్యారు డిసెంబర్ ఒకటో తారీకు నుండి కొత్తగా మద్యం దుకాణాలను ప్రారంభించే నేపథ్యంలో సోమవారం నాడు తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రా%శీ%రెడ్డి గోపాల్ రెడ్డి మాజీ జెడ్పిటిసి మేకల మల్లి బాబు యాదవ్, టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం లు ప్రారంభించారు. ఈ సందర్భంగా రిబ్బన్ కత్తిరించి మద్యం దుకాణాన్ని ప్రారంభించిన అనంతరం రా%శీ%రెడ్డి మాట్లాడుతూ మద్యం దుకాణాలను ప్రశాంతంగా నడుపుకోవాలని, మద్యం సేవించిన వారు కొద్దిగా ఇబ్బంది పెట్టినప్పటికీ దుకాణ యజమాని సహనంతో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ పతే మహమ్మద్, తోటకూరి శివయ్య, పుచ్చకాయల వెంకటేశ్వర్లు, చిత్తారు సింహాద్రి యాదవ్ లోడిగ వెంకన్న యాదవ్ అంతోటి అచ్చయ్య,
రాం రెడ్డి జగన్నాథరెడ్డి, గబ్రు నాయక్, బొడ్డు లక్ష్మీనారాయణ, బానోతు నరసింహ నాయక్ మేకపోతుల మహేష్, జక్కంపూడి వెంకటేశ్వర్లు, మేకల మల్లికార్జునరావు ఎస్.కె రబ్బానీ పాషా%ఎ% ధరావత్ లాలు, చింటూ, ఆలోత్ శివ, మోహన్, ముత్త బోయిన రామ్మూర్తి చల్ల మల్లయ్య, అరిపిన్ని అశోక్,బట్టు శంకర్ మరియు తదితరులు పాల్గొన్నారు

## సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్యని కలిసిన బీఆర్ఎస్ నేతలు

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను బీఆర్ఎస్ నేతలు కలిసారు. సిగాచి పరిశ్రమ మృతుల కుటుంబాలకు రావాల్సిన నష్టపరిహారం ఇవ్వాలని కలెక్టర్ కి వినతిపత్రం ఇచ్చారు. ఘటన జరిగి 4 నెలలవుతున్న ఇప్పటివరకు 54 మంది మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి 25 లక్షల రూపాయలే ఇచ్చారని బీఆర్ఎస్ నేతలు అన్నారు. మిగతా 75 లక్షల రూపాయల పరిహారం కోసం బాధిత కుటుంబాలు ఎదురుచూస్తున్నాయని అన్నారు.

# గంగా కావేరి సిడ్స్ వారి సూపర్ బోల్ ప్లస్,బల్ దేవ్ పై క్షేత్రం స్థాయిలో పరిశీలన







**ప్రజాబలం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 01** : ఆసిఫాబాద్ జిల్లాలోని మండలంలోని లైన్ గూడ గ్రామంలోని షేక్ వహాబ్ రైతు పంట సేన్ లో గంగా కావేరి సీడ్స్ వారి జీ కె సూపర్ బోల్ ప్లస్,జీ కె బల్ దేవ్ సీడ్స్ పై క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చూట్టు పక్కా గ్రామంలోని రైతులు 265 మంది రైతులు రావటం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆదిలాబాద్ టెరిటారీ ఏ ఎస్ ఎమ్ గాలి రవింధర్ సార్ వచ్చి రైతులతో గంగా కావేరి సీడ్స్ వారి జీ కె సూపర్ బోల్ ప్లస్,జీ కె బల్ దేవ్ విత్తనం పై రైతులకు వ్యవసాయ క్షేత్రం సీడ్స్ పై వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...చెట్టు ఏపుగా పెరిగిన పక్కాన సైడ్ కోమ్మలు కల్గిగి వుండి పెద్ద పెద్ద కాయలతో దగ్గరి దగ్గరగా కాయలతో అధిక సంఖ్యలో నిండిన వుండి ఒక కాయలో ఐదు పచ్చులతో వుండి ఒక పచ్చులలో 8 నుండి 9 గింజలు కల్గి వుండటం వల్ల అధిక బరువు రావటం,ఇంకా పత్తి తియడం సులువుగా వుంటుంది అన్నారు.

సేల్స్ ఎక్స్ క్యూటివ్ ఎస్ వేణుగోపాల్ మాట్లాడుతూ...గంగా కావేరి సీడ్స్ వారి జీ కె బల్ దేవ్,జీకే సూపర్ బోల్ ప్లస్ సీడ్స్ పై రైతులకు వ్యవసాయ క్షేత్రం ఈ సీడ్స్ డబ్బా పత్తి పెట్టుకుంటే మంచి దిగుబడి వస్తుంది,

చెట్టుకు గాలి తాగడం వల్ల చీడ పీడల నుండి తట్టుకొని శక్తి కల్గి వుండటం వల్ల చెట్లు ఆరకంగా ఉంటాయని,

అధిక దిగుబడి వస్తుందని తెలిపారు.

గంగా కావేరి సీడ్స్ జీకే సూపర్ బోల్ ప్లస్ జీకే బల్ దేవ్ సీడ్స్ ఎలాంటి వాతావరణం నైనా తట్టుకునే శక్తి కలిగి ఉండి మరల మరల కాపు వచ్చే రకమని,ఇలా రావటం వల్ల మంచి దిగుబడి వచ్చే అవకాశం ఉందని తెలిపారు.

మా కంపెనీలో జోన్న జీకె4009,మొక్కజొన్న 3122 ఈ రకం మనకు అందుబాటులో ఉంటుందని తెలిపారు.

ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ...గత మూడు సంవత్సరాలు గా గంగా కావేరి సీడ్స్ వెయటం,జరుగుతుందని రైతు తెలుపారు.ఈ సంవత్సరం 55 ఎకరాలలో 125 ప్యాకెట్లు ఇందులో జీ కే సూపర్ బోల్ ప్లస్ 50 బల్ దేవ్ 75 పాకెట్స్ విత్తనాలను వేయడం జరిగిందని తెలుపారు.

గత మూడు సంవత్సరం నుండి నాకు మంచి దిగుబడి వస్తుంది అందుకే ఈ రకం పెట్టను,ఎలాంటి వాతావరణం తట్టు కోనె శక్తి కల్గి వుండి మంచి దిగుబడి వస్తుంది తెలుపారు.

ఈ కార్యక్రమం సెల్స్ ఎక్స్ క్యూటివ్ లు ఎస్ వేణుగోపాల్,మారిశెట్టి స్వామి,ఎమ్ డి ఓ లు,సింగతి సురేష్,గడ్డం విజెయ్,డిస్ట్రిబ్యూటర్స్,డీలర్స్ షేక్ అల్లావుద్దీన్,షేక్ ఇమ్రాన్,చూట్టు గ్రామంలో అధిక సంఖ్యలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 3న జరిగే శ్రీకాంత చారి ఉద్యమ స్పూర్తి పాదయాత్ర

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ చైర్మన్ డా చీమ శ్రీనివాస్




**హైదరాబాద్ డిసెంబర్ 1 ప్రజాబలం ప్రతినిధి:** డిసెంబర్ 3న శ్రీకాంత చారి వర్ధంతి సందర్భంగా తెలంగాణ ఉద్యమ కారుల కి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అలకాపురి అష్టలక్ష్మి కమాన్ నుండి శ్రీకాంతాచారి విగ్రహం వరకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ ఆధ్వర్యంలో శ్రీకాంత చారి ఉద్యమ స్పూర్తి పాదయాత్ర ను నిర్వహిస్తున్నాం. ఈ యాత్రలో ప్రతి ఉద్యమ కారుడు కారుని పాల్గొని విజయ వంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ చైర్మన్ డా చీమ శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.సోమవారం ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు 2 సంవత్సరాలు గడుస్తున్న నేటి వరకు అమలు ప్రారంభం కాలేదు.కెసిఆర్ తెలంగాణ ఉద్యమ కారుల ను నిర్లక్ష్యం చేసినట్లే నేడు రేవంత్ రెడ్డి కూడా నిర్లక్ష్యం చేస్తున్నారు.ఇప్పటికైనా రేవంత్ రెడ్డి గారు ఉద్యమ కారుల కి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాము.ఉద్యమ కారుల ను నిర్లక్ష్యం చేస్తే %ఎితీ% గారికి పట్టిన గతే రేవంత్ రెడ్డి గారికి పడుతుంది అని హెచ్చరిస్తున్నాము . ఉద్యమ కారుల త్యాగాలు తో వచ్చిన తెలంగాణ లో ఉద్యమ కారులను అన్ని రాజకీయ పార్టీలు నిర్లక్ష్యం చేస్తున్నారు. ఉద్యమ కారు లందరు ఐక్యం కావలసిన సమయం వచ్చింది.డిసెంబర్ 9 లోపు ఉద్యమ కారుల కి ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే మరో ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపు ఇచ్చారు.1.వెంటనే ఒక కమిటీ ఏర్పాటు చేసి తెలంగాణ ఉద్యమ కారుల ను గుర్తించి గుర్తింపు కార్డులు జారీ చేయాలి.2.250 గజాల ఇంటి స్థలం పెన్షన్ సౌకర్యం హామీల ను వెంటనే అమలు చేయాలి.3. స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమ కారుల కి ప్రాధాన్యత ను ఇవ్వాలి.4. సంక్షేమ పథకాలు లో 20 శాతం వాటా ఉద్యమ కారుల కి కేటాయించాలని డిమాండ్ చేసారు.పాల్గొన్నవాళ్లు. డా చీమ శ్రీనివాస్ చైర్మన్. సురేందర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి.నాయకులు.కొండా స్వామి.కొంతము యాదిరెడ్డి జి. దయానంద్ . విష్ణు వర్ధన్. జగన్ యాదవ్. జానకి రెడ్డి. శివ కుమార్ నేత .పుట్నాల కృష్ణ. భాను ప్రకాశ్ రెడ్డి.నవీన్ చారి.

# అందోల్ తాలూకాస్థాయి కబడ్డీ టోర్నమెంట్



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబరు 01 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** గత రెండు రోజులుగా జోగిపేట పట్టణంలో ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన అనిల్ స్మారక అందోలు తాలుకలుస్తాయి,కబడ్డీ టోర్నమెంట్ లో మొత్తం 32 జట్లు పాల్గొనగా అందులో మొదటి స్థానంలో అనిల్ ఫ్రెండ్స్,, (జోగిపేట), రెండవ స్థానంలో న్యూయో రాక్ స్టార్, (అందోలు) టీమ్ లు నిలిచాయి. గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధానోత్సవాకి మాజీ కౌన్సిలర్ చిట్టబాబు,ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, గెలుపు ఓటములు సహజమేనని ఓడిపోయామని బాధ పెట్టుకోకుండా ముందుకు నడవాలన్నారు. ముఖ్యంగా క్రీడలు శరీర దారుద్యానికి ఉపయోగపడతాయని, ఆటలు ఆడడం వలన ఆరోగ్యం కూడా బాగుంటుందన్నారు. గత కొన్ని ఏళ్లుగా కబడ్డీ కోచ్ గా వ్యవహరిస్తూ ప్రోత్సహిస్తున్న జుట్టు వరప్రసాద్,ను ఆయన అభినందించారు. ఈ మైదానంలో నేర్చుకున్న వారు జిల్లాతో పాటు జాతీయ స్థాయికి వెళ్లడం గర్వకారణం అన్నారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులకు క్రీడా కిట్లను అందజేశారు.

# నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఏకగ్రీవంగా నామినేషన్ వేసిన, మో ల్ల కాశీం



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి డిసెంబర్ 1 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండల పరిధిలోని నర్సాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుండి ఏకగ్రీవంగా మో ళ్ళ కాసిం. నామినేషన్ వేసినట్టు తెలిపారు కాంగ్రెస్ అభ్యర్థిమో ల్ల కాసిం గ్రామంలో ప్రజలందరితో కలిసిమెలిసి కష్టసుఖాల్లో కూడా వారి వంతు కృషి చేసేవారు వారు నామినేషన్ వేయడం పట్ల అన్ని వర్గాల వారు కూడా మేము మీకు మద్దతుగా ఉంటాం అమూల్యమైనా ఓటు మీకే వేస్తాం మీరు ఈ రకంగా ప్రజలకు సేవ చేసే అవకాశం గ్రామ తరపున మేమందరం కల్పిస్తామని మన గ్రామానికి కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలు మరియు నిధుల ద్వారా మన గ్రామాన్ని మంచి అభివృద్ధిలో కీ తీసుకురావాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తెలిపారు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మంచి వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి కాబట్టి ఆయనకు అన్ని వర్గాల వారు మద్దతు తెలుపుతున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మగ్గుబు లు తెలిపారు నర్సాపూర్ నుంచి నామినేషన్ కార్యక్రమంలో హనుమాన్ మందిర్ నుండి చర్చి వరకు భారీ ఎత్తున ర్యాలీతో నినాదాలు చేస్తూ నామినేషన్ కార్యక్రమానికి బయలుదేరినట్లు



తెలిపారు నామినేషన్ గ్రామమైనటువంటి పిలి గుండ్ల గ్రామానికి కూడా అందరు కలిసి ఐక్యమత్యంతో వెళ్లి భారీ జనాలతో నామినేషన్ దాఖలు చేసినట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో మగు బుల్ ,రాజరత్నం ,సాంసంగ్, బ సంతంనాగేష్ లాలు నబి మార్ పల్లి సులేమాన్ ,తదితరులు భారీ సంఖ్యలో నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నట్టు తెలిపారు

# సభలో కూర్చున్నవాళ్లు కరుస్తారు.. శునకాలు కాదు: ఎంపీ రేణుకా చౌదరీ



**న్యూఢిల్లీ డిసెంబర్ 1ప్రజాబలం ప్రతినిధి:** కాంగ్రెస్ ఎంపీ రేణుకా చౌదరీ ఇవాళ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. శీతాకాల సమావేశాల సందర్భంగా పార్లమెంట్‌కు వచ్చే క్రమంలో ఓ వీధి కుక్కను తనవెంట తీసుకొచ్చారు. తన కారులో ఆ వీధు శునకాన్ని తెచ్చారు. అయితే కాంగ్రెస్ ఎంపీ డ్రామా ఆడుతున్నట్లు అధికార ఎంపీలు ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఎంపీ రేణుకా చౌదరీ స్పందించారు. సభలో కూర్చున్నవాళ్లు కరుస్తారని, శునకాలు కాదు అని ఆమె అన్నారు. ఓ వీధి కుక్కనువెటర్నరీ క్లినిక్‌కు తీసుకెళ్తున్నట్లు ఆమె చెప్పారు. ప్రభుత్వానికి జంతువులు అంటే ఇష్టం లేదని, వీధి కుక్కలను రక్షించే చట్టాలు లేవని ఆమె అన్నారు.జంతువులకు స్వరం ఉండదని, ఆ శునకం తన కారులో ఉందని, వాళ్లకు దీనితో సమస్య ఏంటని అన్నారు. అదో చిన్న జంతువు అని, అదేమైనా కరుస్తుందా, పార్లమెంట్ లోపల కూర్చునేవాళ్లు కరుస్తారని, కానీ కుక్కలు కాదన్నారు. కారులో ఉన్న శునకం గురించి ప్రశ్న వేయగా ఆమె స్పందిస్తూ.. ఏ చట్టం ప్రకారం కుక్కలను రక్షించవద్దు అని నిలదీశారు.ఎంపీ రేణుకా చౌదరి ఓ డాగ్ లవర్. ఆమె ఇంట్లో చాలా పెంపుడు జంతువులు ఉన్నాయి. పార్లమెంట్‌లో తనను విడిచిపెట్టిన తర్వాత ఆ శునకాన్ని వెటర్నరీ క్లినిక్‌కు తన డ్రైవర్ తీసుకెళ్లనున్నట్లు ఎంపీ రేణుక తెలిపారు. రేణుక వ్యాఖ్యలను బీజేపీ ఖండించింది. కాంగ్రెస్ ఎంపీ తమాషా చేస్తున్నట్లు బీజేపీ ఎంపీ జగదంబికా పాల్ ఆరోపించారు.పార్లమెంట్‌కు శునకాన్ని తీసుకొచ్చి ఆమె ప్రోటోకాల్‌ను ఉల్లంఘించినట్లు ఆరోపించారు. ఎటువంటి డాక్యుమెంట్లు లేకుండా ఎవర్నీ పార్లమెంట్ లోపలికి తీసుకురావద్దు అని అన్నారు. సభలో చర్చలు నిర్వహించేందుకు ఆసక్తి లేదు కానీ పార్లమెంట్‌లో తమాషా చేస్తున్నారన్నారు.

## ఒంగోలు లో ప్రపంచ ఎయిడ్స్ డే

ఒంగోలు ఎయిడ్స్ వ్యాధి నియంత్రణకు ప్రజల్లో అవగాహన అవసరం అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఒంగోలులో వైద్య,ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో భారీ అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఒంగోలు కలెక్టర్ కార్యాలయం వద్ద మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి, ఒంగోలు పార్లమెంటు సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి, జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. కలెక్టర్ కార్యాలయం వద్ద ప్రారంభమైన ర్యాలీ ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి వరకు సాగింది. ఈ ర్యాలీలో నర్సింగ్, వైద్య విద్యార్థులు, వైద్య,ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి విలేకరులతో మాట్లాడుతూ, ఎయిడ్స్ నియంత్రణ కోసం ప్రభుత్వం పెద్ద ఎత్తున అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వల్ల ఎయిడ్స్ వ్యాధి తీవ్రత గణనీయంగా తగ్గిందన్నారు. జిల్లా వైద్య,ఆరోగ్యశాఖాధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ప్రజల్లో ఎయిడ్స్ వ్యాధి గురించి అవగాహన కల్పించే లక్ష్యంతో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. ఎయిడ్స్ బారిన పడిన వారిని వివక్షతో చూడటం తగదన్నారు. ఎయిడ్స్ సోకిన వారికి మందులు అందించడం జరుగుతోందన్నారు.

## శ్యామ్ ప్రసాద్ నగర్ బస్తీవాసుల వినతిపత్రం: డబుల్ బెడ్‌రూం ఇళ్ల కోసం డిప్యూటీ మేయర్‌కు విజ్ఞప్తి...




హైదరాబాద్, డిసెంబర్ 1 : బాగ్‌లింగంపల్లి శ్యామ్ ప్రసాద్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు సోమవారం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ప్రధాన కార్యాలయంలో డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. శ్యామ్ ప్రసాద్ నగర్‌లో సుమారు 30 ఏళ్లుగా ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకుని వందలాది కుటుంబాలు నివసిస్తున్నాయని వారు వివరించారు. గత దశాబ్దాలుగా పలువురు ప్రజాప్రతినిధులు పక్కా ఇళ్లు అందజేస్తామని హామీలు ఇచ్చినా ఇప్పటివరకు ఎటువంటి చర్యలు లేవని



బస్తీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ కుటుంబాల భవిష్యత్తు కోసం ఎన్నో కష్టాలు పడుతున్నప్పటికీ ప్రభుత్వ సహాయం అందకపోవడం తీవ్ర నిరాశ కలిగిస్తున్నదని వారు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, శ్యామ్ ప్రసాద్ నగర్‌లోనే డబుల్ బెడ్‌రూం ఇండ్లు కేటాయించాలేని పక్షంలో ప్రభుత్వం తరఫున ఇతర అనుకూల ప్రదేశంలో డబుల్ బెడ్‌రూం గృహాలు కట్టించి కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ, బస్తీవాసుల సమస్యలను ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, వారికి తగిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ప్రజావాణి ఆర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి: డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి

### జీహెచ్ఎంసీ వ్యాప్తంగా ప్రజావాణికి 219 ఆర్జీలు



హైదరాబాద్, డిసెంబర్ 01, 2025: ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, విన్నపాలను సత్వరమే పరిష్కరించాలని జిహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత అధికారులను ఆదేశించారు.

సోమవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం కు డిప్యూటీ మేయర్ హాజరై ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులు స్వీకరించారు.

ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులకు డిప్యూటీ మేయర్

ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ...




ప్రజల విన్నపాలు,ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు .

కాగా జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 69 విన్నపాలు ,ఫిర్యాదులు అందాయి.

జిహెచ్ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 150 అర్జీలు వచ్చాయి. అందులో కూకట్ పల్లి జోన్ లో 60, ఎల్బీనగర్ జోన్ లో 32, సికింద్రాబాద్ జోన్ లో 26, శేరిలింగంపల్లి జోన్ లో 22, చార్మినార్ జోన్ లో 8, ఖైరతాబాద్ జోన్ లో 2 ఫిర్యాదులు వచ్చాయి.

కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ లు వేణుగోపాల్, రఘు ప్రసాద్, సుభద్రాదేవి, సత్యనారాయణ, మంగతాయారు, సి ఈ రత్నాకర్, హౌసింగ్ సి ఈ నిత్యానంద, అడిషనల్ సి సి పి లు గంగాధర్, వెంకన్న, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వానికి ఏపీ హైకోర్టు నోటీసులు జారీ

### పలువురు ఐపీఎస్ ఆఫీసర్లను ఐఏఎస్ కేడర్‌లోకి తీసుకోవడంపై ఆగ్రహం




**హైదరాబాద్ డిసెంబర్ 1 ప్రజాబలం ప్రతినిధి:** తెలంగాణ ప్రభుత్వానికి ఏపీ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. పలువురు ఐపీఎస్ ఆఫీసర్లను ఐఏఎస్ కేడర్‌లోకి తీ సుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. శిఖా గోయెల్, సీవీ ఆనంద్, స్టీఫెన్ రవీంద్ర వంటి ఐపీఎస్ ఆఫీసర్లను ఐఏఎస్ కేడర్‌లో ఎందుకు కొనసాగిస్తున్నారో వివరణ ఇవ్వాలని నోటీసులు ఇచ్చింది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 26వ తేదీన విడుదల చేసిన జీవో 1342 ప్రకారం పలువురు ఐపీఎస్ అధికారులకు ఐఏఎస్ హోదా కల్పించిందని వల్ల శ్రీకాంత్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ జీవో చట్టవిరుద్ధమని దీనిపై చర్యలు తీసుకోవాలని ఇటీవల పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై ఇవాళ న్యాయమూర్తి సూరేపల్లి నంద ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ పిటిషన్ విచారిస్తూ శిఖా గోయెల్, సీవీ ఆనంద్, స్టీఫెన్ రవీంద్ర వంటి ఐపీఎస్ అధికారులకు ఐఏఎస్ హోదా ఎందుకు కల్పించారో చెప్పాలని ప్రశ్నించింది. దీనిపై డిసెంబర్ 10వ తేదీలోపు వివరణ ఇవ్వాలని చీఫ్ సెక్రటరీకి నోటీసులు జారీ చేసింది.

## నవీన్ యాదవ్ ని అభిందించిన ఆదిలీల ఫౌండేషన్ తెలంగాణా చర్మేన్ వీరబొమ్మ రమేష్





**హైదరాబాద్ డిసెంబర్ 1ప్రజాబలం ప్రతినిధి:** జూబ్లి హిల్స్ ఎంఎల్ఏ గా విజయం సాధించిన నవీన్ యాదవ్ ని సోమవారం ఆయన నివాసానికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ శేర్లింగం పల్లి అబ్జర్వర్ ,ఆదిలీల ఫౌండేషన్ తెలంగాణా చర్మేన్ వీరబొమ్మ రమేష్ అభిందించారు. అలాగే ఆయన తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్ ని కూడా కలిసి అభినందనలు తెలిపారు.

## ఇంజనీరింగ్ విద్యార్థికి వెస్సో సహాయం




**హైదరాబాద్ డిసెంబర్ 1ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్, బోరబండ కు చెందిన విద్యార్థి భరత్ ఇంజనీరింగ్ రెండవ సంవత్సరం చదువుతున్నాడు. కాలేజ్ తన ఇంటికి చాలా దూరంగా ఉన్న కారణంగా కాలేజ్ కు వెళ్లి రావడానికి కాలేజ్ బస్సు మినహా వేరే ప్రత్యామ్నాయం లేకపోయింది. తండ్రి శివరామకృష్ణ రైటర్ గా పని చేస్తారు. స్థిరమైన ఆదాయం లేని కారణంగా, బస్సు ఫీజు చెల్లించడం కష్టమైన పరిస్థితిలో, ఆయన ఆర్థిక సహాయానికై వెస్సో ట్రస్ట్ ను సంప్రదించారు. స్పందించిన వెస్సో ట్రస్టీలు గౌరవ దాతలు నందిగామ రాధ కృష్ణమాచారి దంపతుల సహకారంతో లకిడికపూల్ వాసవి కేంద్రంలో నిన్న జరిగిన ఒక సమావేశంలో విశ్రాంత హైకోర్టు జడ్జి బి. చంద్రకుమార్ చేతుల మీదుగా 15 వేల రూపాయల చెక్కును విద్యార్థి తండ్రి ధరణికోట శివరామకృష్ణ కు అందజేశారు. ఈ సందర్భంగా వెస్సో ట్రస్ట్ అధ్యక్షులు బంగారు తాతారావు మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఇతోధికంగా సహాయ పడుతున్న నందిగామ రాధ, కృష్ణమాచారి దంపతులను అభినందించారు.

## నామినేషన్‌తో పాటు కుల ధ్రువీకరణ పత్రం బదులుగా గెజిటెడ్ డిక్లరేషన్ సమర్పించవచ్చు



**నల్లగొండ, డిసెంబర్ 01ప్రజాబలం ప్రతినిధి:** స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్ పత్రాల సమర్పణ సమయంలో ఎవరైనా అభ్యర్థి నామినేషన్‌తో పాటు, కుల ధ్రువీకరణ పత్రం బదులుగా గెజిటెడ్ డిక్లరేషన్ సమర్పించినా అంగీకరించాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు. అలాంటి వారు నామినేషన్ల పరిశీలన సమయం వరకు కుల ధ్రువీకరణ పత్రం సమర్పించే విధంగా తెలియజేయాలన్నారు. రెండవ విడత నామినేషన్లలో భాగంగా సోమవారం ఆమె పెద్దవూర గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. నామినేషన్ కేంద్రంలో సౌకర్యాలను పరిశీలించారు. సాయంత్రం 5 గంటల లోపు నామినేషన్ కేంద్రంలోకి వచ్చిన వారిని మాత్రమే నామినేషన్ వేసేందుకు అనుమతించాలని, 5 తర్వాత వచ్చిన వారిని ఎట్టి పరిస్థితుల్లో నామినేషన్ వేసేందుకు అనుమతించవద్దని ఆదేశించారు.బ్యాంకు ఖాతాలు, ఇతర ధ్రువీకరణ పత్రాలతో పాటు, నామినేషన్ పత్రంలో అన్ని ఖాళీలు సంపూర్ణంగా పూరించేలా అవగాహన కల్పించాలన్నారు. హెల్ప్ డెస్క్ లో ఉన్న వారు, ఆర్వో వీటన్నిటిని తెలియజేసేలా ఉండాలని సూచించారు. నామినేషన్ల వివరాలను జాప్యం లేకుండా పంపించాలని, టీ పోల్ లో అప్‌లోడ్ చేయడం, జిల్లా కేంద్రానికి పంపించడంలో జాప్యం చేయవద్దు అన్నారు. ఆమె వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, ఎంపీడీఓ ఉమాదేవి, తాసీల్దార్ శ్రీదేవి, ఎంఈఓ రాము, ఆర్ఐలు శ్రీనివాస రెడ్డి, రామకృష్ణ ఉన్నారు.

## రావులపల్లిగ్రామంలో బి ఆర్ ఎస్, అభ్యర్థి శ్రీకాంత్ రెడ్డినామినేషన్



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి డిసెంబర్ 1(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం, రావులపల్లి గ్రామంలో బి ఆర్ ఎస్, సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన నాద్రీగశ్రీకాంత్ రెడ్డి,పార్టీ సీనియర్ నాయకులుబలపరిచిన అభ్యర్థిగా పోటీ చేయనున్న శ్రీకాంత్ రెడ్డి నామినేషన్ వేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలోవికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్,పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

మరియు బి ఆర్ ఎస్,పార్టీ నాయకులు నామినేషన్ వేసే కార్యక్రమంలోపాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com